
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
అమరావతి కృష్ణా
శనివారం 19 ఆగస్టు 2017



20



విజయోత్సవ సభలో మాట్లాడుతున్న దర్శకుడు బోయపాటి శ్రీను, పక్కన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, సినీ నటులు ప్రజ్ఞజైశ్వాల్, బెల్లంకొండ సాయిశ్రీనివాస్, జగపతిబాబు తదితరులు

సుందర దృశ్యంగా సంగమ క్షేత్రం

8

ఘనంగా జయజానకి నాయక విజయోత్సవం



పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల వద్ద వరదనీటిలో మునిగిన మాగాణి పొలాలు

గూడూరు మండలం ముక్కొల్లులో దమ్ము చేస్తున్న ట్రాక్టర్

సాగుకు సానుకూలం

అల్పపీడన ప్రభావంతో జిల్లాలో రెండు రోజుల నుంచి చెదురు, మదురు వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలు సాగుకు ఎంతో సానుకూలంగా ఉన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో మరో 24 గంటల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సూచించింది. ప్రస్తుతం జిల్లాలో లోటు వర్షపాతాలు నమోదు కాగా, ఆయకట్టు చివరి భూములు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఆ భూములకు ఈ వర్షాలు ఉపశమనం ఇస్తున్నాయి.

- మరో 24గంటలపాటు వర్షాలు
- చివరి భూములకు ఉపశమనం

12

దర్శనీయ ప్రదేశం చల్లపల్లి

స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృందం సందర్శన



చల్లపల్లిలో పర్యటిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృంద సభ్యులు

9 లో



ఆక్వాకు కళ్లెం

జిల్లాలో అడ్డగోలు ఆక్వా సాగుకు కళ్లెం పడనుంది. వ్యవసాయ భూముల మధ్య ఈ సాగును ఇక అనుమతించరు. నీటి నిల్వ ప్రాంతాలు, నిబంధనల ప్రకారం 60 నుంచి 70 శాతం మేరకు ఆక్వాసాగు ఉన్న ప్రాంతాన్నే జోన్‌గా గుర్తిస్తారు. ఈ నెలాఖరుకు జోన్లను గుర్తించి, సెప్టెంబర్ ఒకటి నుంచి ఆ ప్రాంతంలోని రైతులకు సబ్సిడీలు, రుణాలు, బీమా సదుపాయాలను కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను అధికారులు ప్రకటించారు.

- గుర్తించిన జోన్ల పరిధిలోనే అనుమతి
- సెప్టెంబర్ 1 నుంచి అవగాహన కార్యక్రమాలు

9 లో




మినుము రైతుకు ఊరట

- తలమాడు వైరస్ బాధిత రైతులకు రాయితీ
- జిల్లాలో 25వేల మంది రైతులకు లబ్ధి
- అందనున్న రూ.16.10 కోట్ల పరిహారం

19 లో

మన హార్డ్‌డిస్క్ భద్రమేనా?

- శరీరంలో అతి ముఖ్యమైన అవయవం మెదడు
- మనల్ని నడిపించే ఇంజన్ అదే
- మనలో జరిగే ప్రతి క్రియ, ప్రతిక్రియ దాని ఆదేశాల మేరకే జరుగుతుంది
- మెదడు ఆరోగ్యమే మన ఆరోగ్యం
- శరీరంలో అత్యంత శక్తి వినియోగదాయని
- పోషకాహారంతోనే సంపూర్ణ శక్తి
- అనునిత్యం మైండ్ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి



శరీరంలో అతి ముఖ్యమైన భాగం మెదడు. కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాంటిదో శరీరానికి మెదడు అలాంటిది. కోటాను కోట్ల జ్ఞాపకాలను భద్రపర్చుకునే శక్తి దీని సొంతం. శరీరంలోని అన్ని అవయవాలతో అనుసంధానమై ఉండే ఏకైక అవయవం మెదడు. శరీరానికి ఏ సమస్య వచ్చినా తొలుత స్పందించేది మెదడే. ఇంతటి ప్రయోజనవంతమైన మెదడు మనం చేసే కొన్ని పనుల వల్ల అనారోగ్యం బారిన పడుతోంది. జరుగుతున్న నష్టం తెలిసినా చాలామంది ఆ పనుల గురించి ఆలోచించరు. చిన్న పనులుగా కనిపించే వాటి వల్ల మెదడు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.

ఏ యంత్రమైనా పనిచేయాలంటే శక్తి తప్పనిసరి. శరీరం కూడా యంత్రం వంటిదే. అందువల్ల ఆహారం ద్వారా దీనికి శక్తిని అందించాలి. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే అది వివిధ ప్రక్రియల ద్వారా రక్తంలో కలిసి ఆయా రంగాలకు శక్తి అందుతుంది. క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని వైద్యులు చెప్పేది అందుకే. ఇక మెదడు చురుగ్గా పనిచేయాలంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరిగా చేయాలి. ఎందుకంటే రాత్రి భోజనం చేశాక ఎన్నోగంటల విరామం లభిస్తుంది. లాంగ్ గ్యాప్ వల్ల శరీరం శక్తి కోసం ఆతృతగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో మెదడు చురుగ్గా పనిచేయాలంటే ఉదయాన్నే పోషకాహారం అందించడం తప్పనిసరి. తీసుకునే ఆహారంలో మంచి పోషకాలుంటే మెదడు చక్కగా పనిచేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరానికి శక్తి సరిగ్గా అందదు. గ్లూకోజ్ లెవల్స్ పడిపోతాయి. దీనివల్ల రోజంతా చురుగ్గా ఉండలేరు. ఏ పనీ సరిగ్గా చేయడం కుదరదు. చక్కెర అధికంగా ఉండే తీపి పదార్థాలు, గ్లూకోజ్ ఎక్కువగా ఉండే కార్బొహైడ్రేట్లు ఎక్కువగా తినకూడదు. అవి తింటే మెదడుకు పోషణ సరిగ్గా అందదు. దీని వల్ల మెదడు సరిగ్గా అభివృద్ధి చెందదు. మానసికంగా ఎదుగుదల తగ్గుతుంది.





ఓవర్ రియాక్ట్ అవడం

కొందరు చిన్న విషయాలకు ఓవర్‌గా రియాక్ట్ అవుతారు. ఇది మంచిది కాదు. ఓవర్‌గా రియాక్ట్ అవడం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అది మెదడులోని రక్త నాళాలను బ్లాక్ చేస్తుంది. దీని వల్ల మానసిక శక్తి సన్నగిల్లుతుంది. అంతే కాకుండా గాలిలో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉండకూడదు. ఉంటే మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందదు. ఫలితంగా మెదడు కణాలు నాశనమవుతాయి. దీనివల్ల మెదడు పనితనంపై ప్రభావం పడుతుంది.



ఎటువంటి ఆహారం తీసుకోవాలి

వాల్‌నట్స్: వాల్‌నట్స్‌లోని ఫోలిఫినాల్స్ న్యూరాన్స్ మెదడు కమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తుంది. గుప్పెడు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల 19 శాతం జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చు.

కాఫీ: కాఫీలోని కెఫిన్ మెదడు చురుగ్గా ఉండడానికి పనిచేస్తుంది. కెఫిన్ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఒకటి, రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తీసుకోకూడదు.

చేపలు : చేపల్లో ఒమేగా 3 ఫ్యాటి యాసిడ్స్ ఎక్కువగా వుంటాయి. ఇవి మెదడు చురుగ్గా ఉండడానికి సహాయపడతాయి. చేపలను రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల మెదడు శక్తి పెరుగుతుంది.

ఆకుకూరలు : శరీరం మొత్తం, మెదడుకు విస్తరించిన రక్త నాళాలకు అవసరమయ్యే మెగ్నీషియం ఆకుకూరల్లో ఎక్కువగా ఉంటుంది. అందుకే మెదడు పవర్‌కు ఆకుకూరలు చాలా అవసరం.

ఫ్లాక్ సీడ్స్ : ఇవి చూడడానికి చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ చిన్న వాటిలో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ విత్తనాలు బ్రెయిన్ పవర్‌ను పెంచుతాయి. వీటిని పెరుగు, ఇతర వాటిలో కలుపుకుని తినవచ్చు.

ముస్సేల్స్: ముస్సేల్స్‌లో మెదడు కణాలను నిరోధించడానికి సహాయపడే విటమిన్ బి 12 అత్యధికంగా ఉంటుంది.

చాక్లెట్స్ : మెదడుకు రక్త ప్రవాహం మెరుగు పరచడంలో చాక్లెట్‌లు బాగా పనిచేస్తాయి. వీటిలో డార్క్ చాక్లెట్స్ మెదడును చురుగ్గా ఉంచేందుకు దోహదపడతాయి.

పెరుగు : చిక్కటి పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. మెదడుకు సంబంధించిన అన్ని పనులు, మెదడు ఆరోగ్యాన్ని పెంచడంలో పెరుగు చక్కని ఆహారం.

ఆస్పరాగస్: ఫోల్లెట్ లెవల్స్ తక్కువ ఉన్నవారు డిప్రెషన్‌తో బాధపడుతుంటారు. ఆస్పరాగస్‌లో ఫోల్లెట్ ఎక్కువగా ఉంటుంది. ఇది తీసుకోడంలో డిప్రెషన్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

పుదీనా : తాజా పుదీనా వాసన మెదడు పనితీరు పెంచడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మెదడును చురుగ్గా ఉంచేలా చేస్తుంది.

బ్లూ బెర్రీస్ : ఇవి శరీర ఆరోగ్యంతోపాటు బ్రెయిన్ ఫుడ్‌గా తీసుకుంటారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది.

పసుపు: అల్జీమర్స్ వ్యాధిని నివారించడంలో పసుపు మంచి ఆహారం. అందుకే వంటకాల్లో పసుపు వేస్తుంటారు. వంటల్లో పసుపు వినియోగించడం వల్ల మెదడుకు సంబంధించిన ప్రమాదకర వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు.

టమాటా : మెదడు కణాలను నాశనం చేసే ఫ్రీరాడికల్స్ నుంచి రక్షించే లైకోపిన్ అనే పవర్‌ఫుల్ యాంటి ఆక్సిడెంట్‌లు టమాటాలో పుష్కలంగా ఉంటాయి. టమాటాలను రోజు తీసుకోవడం మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది.

అరటిపండ్లు: అరటిపండ్లలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. మెదడు పెరుగుదలలో మాంగనీస్ చాలా ఉపయోగపడుతుంది.


గుడ్లు : గుడ్డులోని పచ్చసొన మెదడుకు ఉపయోగపడుతుంది. ఇందులోని పోషకాలు బ్రెయిన్ సెల్స్‌కు హెచ్చరికలను అందజేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

నీరు : బ్రెయిన్ యాక్టివ్‌గా వుండాలంటే నీరు చాలా అవసరం. మానసిక స్థితి మెరుగుపరచడంలో నీళ్లు చాలా కీలకం. శరీరంలో హైడ్రేషన్‌లో ఉంచడానికి నీరు అవసరం ఉంది.

ప్రతిరోజూ ఆరు నుంచి ఎనిమిది గ్లాస్‌లు నీరు తప్పనిసరిగా తాగాలి. ఇవేకాకుండా ఆపిల్స్, చెర్రీస్, ద్రాక్ష, బ్రకోలీ, ఎండు ద్రాక్ష, గుమ్మడి గింజలు, ఓట్స్, బీట్‌రూట్, ధాన్యపు ఆహారం మెదడు ఆరోగ్యానికి ఎక్కువగా ఉపయోగపడతాయి.

మెదడుకు మేత

నిత్యం రొటీన్ జీవితం గడిపేవారు అప్పడప్పుడు మెదడుకు పని కల్పించాలి. సుడోకు ఆడడం, పజిల్స్ నింపడం, క్రియేటివ్‌గా ఆలోచించి వస్తువులు తయారుచేయడం వంటి పనులు చేస్తే మెదడు నిత్యం చురుకుగా పనిచేస్తుంది. ఎక్కువగా మాట్లాడకుండా వుండడం కూడా మంచిది కాదు. మితభాషిగా ఉండడం మంచిదే కానీ అవసరం వచ్చినప్పుడు మాత్రం అనర్గళంగా మాట్లాడాలి. దీనివల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీర బరువులో మెదడు బరువు కేవలం రెండు శాతమే. కానీ గుండె నుంచి పంప్ అయిన రక్తంలో 15 శాతం మెదడే తీసుకుంటుంది. మనం పీల్చే ఆక్సిజన్‌లో 20 శాతం మెదడే స్వీకరిస్తుంది. శరీరానికి అందిన శక్తిలో ఐదో వంతు మెదడు వినియోగించుకుంటుంది. మనకోసం, మన శరీరం కోసం అనుక్షణం ఆలోచించేది మెదడే. ప్రతి ఆలోచన, ప్రతి కదలిక మెదడు ఆదేశాల మేరకే జరుగుతుంది. ఒక్క క్షణం కూడా విశ్రాంతి లేకుండా పనిచేసేది మెదడు. అందువల్లే దానికి శక్తి కూడా ఎక్కువ అవసరం అవుతుంది. మెదడు చురుగ్గా పనిచేయాలన్నా, ఆరోగ్యంగా వుండాలన్నా మంచి ఆహారం తీసుకోవడం తప్పనిసరి.



అనారోగ్య స్థితిలో విశ్రాంతి తప్పనిసరి

శరీరానికి ఆయా సందర్భాల్లో విశ్రాంతి తప్పనిసరి. అనారోగ్యం చేసినా కొంతమంది విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తారు. ఇలా చేయడం మంచిది కాదు. ఎందుకంటే అనారోగ్యంగా ఉన్నప్పుడు మెదడు విశ్రాంతి స్థితిలో వుంటుంది. అలాంటి స్థితిలో పనిచేస్తే మెదడుపై అధిక భారం పడుతుంది. ఫలితంగా మెదడుపై ఒత్తిడి పెరిగి అనారోగ్యం ఇంకా ఎక్కువవుతుంది. నిద్ర కూడా తగినంత ఉండాలి. నిద్ర తక్కువైతే మెదడుకు విశ్రాంతి వుండదు. దీనివల్ల మెదడు కణాలు నశిస్తాయి. ఇది మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుంది.



పొగ ప్రభావం

ధూమపానం వల్ల మెదడుకు తీవ్ర హాని జరుగుతుంది. పొగ తాగడం వల్ల మెదడు కుంచించుకుపోతుంది. దీనివల్ల అల్జీమర్స్ అనే మతిమరుపు వ్యాధి వస్తుంది. మెదడు పనితనం తగ్గుతుంది. నిద్రించేటప్పుడు కొందరు తలకు దిండులు, లేదా దుప్పట్లు చుట్టుకుని పడుకుంటారు. ఇలా చేయడం వల్ల మెదడు నుంచి వచ్చే కార్బన్ డయాక్సైడ్ సరిగ్గా బయటకు వెళ్లదు. ఈ చర్యలు కూడా మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి.



కేఈబీ కెనాల్‌కు అదనంగా సాగునీరు

● రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు ● నీటి సమస్య ఉంటే సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు, రెయిన్‌గన్స్ : కలెక్టర్ లక్ష్మీకాంతం

అవనిగడ్డ రూరల్ : కేఈబీ కెనాల్‌కు అదనంగా సాగునీటిని విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. సాగర సంగమ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించే జయ జానకి నాయక చలన చిత్ర విజయోత్సవ సభలో పాల్గొనడానికి వచ్చిన కలెక్టర్ పులిగడ్డ ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీలో 10.8 అడుగుల నీటిమట్టం ఉండేలా చూస్తూ మిగిలిన నీరు కాల్వలకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు కేఈబీ కెనాల్‌కు ఎనిమిది వేల క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తుండగా, దీనిని 9200 క్యూసెక్కులకు పెంచినట్లు చెప్పారు. సాగునీటి ఎద్దడి దృష్ట్యా ఆయిల్ ఇంజన్లపై ఎక్కడా ఆంక్షలు విధించలేదన్నారు. రైతులు ముందుకొచ్చి నట్లైతే సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు, రెయిన్ గన్స్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వాతావరణశాఖ విడుదల చేసిన ప్రకటనల నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో వర్షాలు కురుస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో 2.75 లక్షల హెక్టార్లలో వరిసాగు లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటికీ 85 శాతం వరినాట్లు పూర్తయ్యాయన్నారు. సాగునీటిని పంటకాలువల్లో ఎక్కడా నిల్వ చేయరాదని, సరఫరాను పర్యవేక్షించేందుకు ఈఈతో కూడిన ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. ప్రతిరోజూ సాగునీటి సరఫరా పరిస్థితిని డీఈలు తమకు సమాచారమందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

జిల్లాకు మరిన్ని గృహాలు

జిల్లాలో ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద లక్ష గృహనిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తొలివిడతగా 16 వేలు మంజూరు కాగా, వాటిల్లో 14,500 వివిధ స్థాయిల్లో నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. రెండో విడతగా 10 వేలు మంజూరు కాగా, నాలుగు వే లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. మూడో విడతగా మంజూరు కావాల్సిన గృహాలు 35 వేలు కాగా, తొమ్మిది వేల గృహాలను అధునాతనంగా నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. గృహనిర్మాణానికి ఆర్థిక స్థోమత లేనివారికి, జిల్లాలో 2250 గ్రామైఖ్య సంఘాలకు సమావేశాలు నిర్వహించి ఆయా సభ్యులకు రుణ సౌకర్యం కల్పించటానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గపు అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఆత్మీయ సన్మానం

పులిగడ్డ విచ్చేసిన జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పలువురు అధికారులు శుక్రవారం సన్మానించారు. ఈసందర్భంగా వివిధ శాఖల్లో అమలవుతున్న కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. బందరు ఆర్డీవో పి. సాయిబాబు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు కలెక్టర్‌ను సన్మానించారు. అవనిగడ్డ మండల ప్రత్యేకాధికారి పి.మోహనరావు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీడీపీవో భానుమతి

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

నూజివీడు రూరల్ : మెనూ సక్రమంగా అమలు చేయకపోతే అంగన్‌వాడీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీడీపీవో భానుమతి హెచ్చరించారు. 'అన్న అమృతహస్తం అపహాస్యం' శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి ఏసీడీపీవో భానుమతి స్పందించారు. మీర్జాపురంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందజేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందికి మెమొ జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రీ-స్కూల్ పిల్లల్లో హాజరు తేడాను గమనించారు. తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలహాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం ఆహారపదార్థాలను అందించాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణుల, బాలింతలను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. క్లస్టర్ సూపర్‌వైజర్ కుమారి, అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు షార్ట్‌ఫిలిం ఫెస్టివల్ సెప్టెంబర్ 22 నుంచి

గుడివాడ టౌన్ : జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో తెలుగు షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఐదు రోజుల పాటు విజయవాడలో నిర్వహించనున్నట్టు వేదిక రాష్ట్ర కన్వీనర్ కవీశ్వరుడు, కమిటీ సభ్యుడు జి.వి.రంగారెడ్డి తెలిపారు. గుడివాడలోని సుందరయ్య భవన్‌లో శుక్రవారం తెలుగు షార్ట్ ఫిలిం ఫెస్టివల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 28న జాషువా జయంతి సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు బెజవాడలోని చుక్కపల్లి ఆడిటోరియంలో తెలుగు షార్ట్‌ఫిలిం ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. రోజుకు పది ప్రదర్శనల చొప్పున ఐదు రోజుల పాటు 50 ప్రదర్శ నలు ఇవ్వడం జరుగుతుందన్నారు. షార్ట్‌ఫిలిం రూపకర్తలు ఈనెల 31 తేదీలోపు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, గవర్నర్‌పేట చిరునామాకు లేదా **jashuvasaskruthika@gmail.com** కు పంపాలని కోరారు. ప్రాథమిక పరిశీలన చేసి ఎంపిక చేసిన షార్ట్‌ఫిలింస్ ప్రద ర్శించడం జరుగుతుందన్నారు. షార్ట్‌ఫిలిం ప్రదర్శనకు సినీ నటుడు తనికెళ్ళ భరణి, ఎల్.బి.శ్రీరామ్, జయప్రకాష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, డాక్టర్ డి ఉదయభాస్కర్, ఏపీ కల్చరల్ డైరెక్టర్లు పాల్గొంటారన్నారు. వివరాలకు 9912615747, 7799221921ను సంప్రదించాలన్నారు.

పులిగడ్డలో సినీ యూనిట్ సందడి



కలెక్టర్, బుద్ధప్రసాద్‌లతో కలిసి మొక్క నాటుతున్న దర్శకుడు బోయపాటి, రచయిత జొన్నవిత్తుల

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్) : ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కోరిక మేర సాగర సంగమంలో విజయోత్సవ సభ నిర్వహించటానికి విచ్చేసిన జయ జానకి నాయక చిత్ర యూనిట్ సభ్యులు పులిగడ్డ ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో శుక్రవారం సందడి చేశారు. ఇదే సమయంలో పులిగడ్డకు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం విచ్చేయడంతో సినీ యూనిట్‌తో కలసి ఆయన భోజనాలు చేశారు. అనంతరం దర్శకుడు బోయపాటి శ్రీను ఇరిగేషన్ అతిథి గృహ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించగా, మరో చోట హీరో బెల్లంకొండ శ్రీనివాస్, సీనియర్ నటి వాణి విశ్వనాథ్ మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో బందరు ఆర్డీవో పి.సాయిబాబు, సినీ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, పలువురు చలన చిత్ర సిబ్బంది పాల్గొన్నారు.



వర్షంలోను ప్రత్యేక వైద్యశిబిరానికి వస్తున్న రోగులు



చికిత్స అందిస్తున్న సిబ్బంది

పాములలంకలో ప్రత్యేక వైద్యశిబిరం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పాములలంక (తోట్లవల్లూరు) : సరైన రవాణా సౌకర్యం లేక కృష్ణానదీ పాయల మధ్య జ్వరాలతో అవస్థలు పడుతున్న పాములలంక ప్రజలకు శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. జ్వరాల బాధితులకు పూర్తి స్థాయిలో అన్ని రకాల మందులను అందుబాటులోకి తీసుకువచ్చారు. జోరున వర్షం కురుస్తున్నా జ్వర పీడితులు గొడుగులతో వచ్చి చికిత్స పొందుతున్నారు. 'పాములలంకకు జ్వరం' శీర్షికన ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్, డీఎం అండ్ హెచ్‌వో వెంటనే స్పందించారు. పాములలంకలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎన్.గోపాలనాయక్, మరో ఐదు మంది ఏఎన్‌ఎంలను, హెచ్‌ఎస్ సోమ రాజు, ల్యాబ్ టెక్నీషియన్‌తో పాములలంక వచ్చి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ పాముల శ్రీనివాసరావు కూడా జ్వరం బారిన పడటంతో ఆయన కూడా ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొం దారు. వృద్ధులకు ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఎంతో ఉపయోగంగా మారింది. బాగా నీరసించిన వారికి సెలైన్ పెడుతున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ (ఎన్ఎస్-1), కామెర్ల పరీక్షలకు రోగుల నుంచి రక్త నమూనాలను ల్యాబ్ టెక్నీషియన్ శివ సేకరించారు. ఆంధ్రజ్యోతి కథనంతో వైద్య సదుపా యం కలిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సర్పంచ్ పాముల శ్రీనివాసరావుకు రక్త పరీక్ష



జిల్లా మలేరియా అధికారితో మాట్లాడుతున్న డాక్టర్ గోపాలనాయక్

వైరల్ జ్వరాలు : డీఎంవో

జిల్లా మలేరియా అధికారి(డీఎంవో) ఆదినారాయణ శుక్రవారం పాములలంక వచ్చి డాక్టర్ గోపాలనాయక్‌తో సమావేశమయ్యారు. చాలా మందికి జ్వరాలు ఉన్నాయని, అయితే అవి వైరల్ జ్వరాలేనని ఆదినారాయణ చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

కామన్ సర్వీస్ రూల్స్‌పై 31లోగా నివేదిక : పీఆర్‌టీయూ

మచిలీపట్నం-టౌన్ : టీచర్ల కామన్ సర్వీసు రూల్స్‌పై ఈనెల 31వ తేదీలోగా విద్యాశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించనున్నట్టు పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మత్తి కమలాకరరావు చెప్పారు. మచిలీపట్నంలోని పీఆర్టీయూ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఎమ్మెల్సీలు, గుర్తింపు పొందిన సంఘాలతో కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. కమిటీలోని ప్రతినిధులు వివిధ జిల్లాల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారన్నారు. న్యాయపరంగా ఇబ్బందులు లేకుండా టీచర్ల కామన్ సర్వీసు రూల్స్ తయారు చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పీఆర్టీయూ కడప జిల్లా నాయకులు ఎం.వెంకటశివారెడ్డి, బండి విశ్వనాథరెడ్డి, జి తిరుపాల్, శివప్రసాద్ పాల్గొన్నారు.



యువజనోత్సవాన్ని ప్రారంభిస్తున్న వీసీ రామచంద్రరాజు, విద్యార్థుల నృత్యం

ట్రిపుల్ ఐటీలో యువత కేరింత

నూజివీడు టౌన్ : డివిజన్ స్థాయి యువజనోత్సవాలను నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఘనంగా జరిగాయి. ట్రిపుల్ ఐటీ విద్యార్థుల నృత్యరూపకాలు, జానపద నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ ఉపకులపతి వి.రామచం ద్రరాజు జ్యోతి ప్రజ్వలన చేసి యువజ నోత్సవాలను ప్రారంభించారు. విజయవాడ డివిజనల్ యువజనుల సర్వీసుల శాఖ అసిస్టెంట్ మేనేజరు కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కూచిపూడి నృత్యం, గిటార్, హార్మోనియం, మృదంగం తదితర పోటీల్లో విజేతలు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనడానికి అర్హులని కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా వి.ఎస్.ఆర్ మోహన్‌రావు, ఆర్.శ్రీనివాసరావు, ఎన్. బుచ్చయ్యా చార్యులు వ్యవహరించారు. నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ వి.వి.దాసు, మంగళగిరి శ్రీధర్, అక్కినేని శ్రీధర్, జె.చంద్రమౌళి, విద్యాసాగర్, రమణి పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నందివాడ : బుడమేరు ఆధునికీకరణ వలన భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. పుట్టగుంట గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్ళ క్రితం రైతుల భూములు సేకరించి బుడమేరు ఆధునీకరణ పనులు చేశారన్నారు. నిర్వాసిత రైతులకు పరిహారం ఇప్పటి వరకు ఇప్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, మురాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: ఆనందో బ్రహ్మ, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 22 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 20న

(ఆగస్టు 19వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

నాగాయలంకలో స్వచ్ఛ భారత్ మిషన్ బృందం

● సేవా కార్యక్రమాలను చూసి అబ్బురపడ్డ ప్రతినిధులు

● **నాగాయలంక :** స్వచ్ఛ భారత్ మిషన్ బృందం సభ్యులు శుక్రవారం నాగాయలంకలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలను పరిశీలించారు. నాగాయలంక గ్రామంలో సుందరీకరణ, పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చూసి ప్రతినిధులు అబ్బురపడ్డారు. 682 రోజులుగా స్వచ్ఛ కార్యకర్తలు చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ప్రధాన రహదారిలోని మర్రిపాలెం నుంచి సాయిబాబా గుడి వరకు బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతాన్ని ప్రతినిధుల బృందానికి కార్యకర్తలు చూపించారు. గ్రామం నడిబొడ్డున ఉన్న రక్షిత మంచినీటి పథకం చెరువు చుట్టూ నేతాజీ పూలవనంగా సుందరీకరణ చేసిన వైనాన్ని బృందానికి కార్యకర్తలు విపులీకరించారు. బస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న వాల్ ఆఫ్ కైండ్‌నెస్ వినూత్న కార్యక్రమాన్ని సభ్యులు పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది ఒడ్డున పుష్కరవనం ఏర్పాటు, శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్రీడాస్థలం ఏర్పాటు, ఉప్పులూరి రాధాకృష్ణమూర్తి పార్కులో సుందరీకరణ, గ్రామంలోని 14 వార్డుల్లో సుందరీకరణ, పుష్కరఘాట్ వద్ద ఆనంద ఆదివారం వేదిక ఏర్పాటు, ఇతర అంశాలలో కార్యకర్తలు చేపట్టిన సుందరీకరణ గురించి వారికి వివరించారు. ఈ బృందానికి స్వచ్ఛ భారత్ మిషన్ (ఇన్‌ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) రాష్ట్ర ప్రతినిధి ఎల్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి ఐఈసీ కన్సల్టెంట్లు, హెచ్‌ఆర్‌డీ కన్సల్టెంట్లు, శానిటేషన్ కన్సల్టెంట్లు 27 మంది నాగాయలంకలో స్వచ్ఛ కార్యకర్తలు చేస్తున్న అభివృద్ధి పనులను అధ్యయనం చేసి ఆయా జిల్లాల్లో స్వచ్ఛ కార్యక్రమాల నిర్వహించే కార్యకర్తలకు ఉద్బోధించనున్నట్లు ఆయన చెప్పారు. ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్, సర్పంచ్ శీలి రాము, మండవ బాలవర్ధిరావు, మాదివాడ నిరంజనరావు, మండవ బాబూరావు, తలశిల స్వర్ణలత, సింహాద్రి కృష్ణప్రసాద్, గడ్డిపాటి సుధీర్‌బాబు, బొర్రా వెంకటేశ్వరరావు, లంకే శ్రీనివాసప్రసాద్, చిట్టా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



ఉప్పులూరి రాధాకృష్ణమూర్తి పార్కులో సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న బృందం సభ్యులు


గ్రామస్థుల సమస్యలకు సమాధానమిస్తున్న తహసీల్దార్ ఆసియానాయక్

పాత ఎడ్లంకలో పల్లెనిద్ర

పాత ఎడ్లంక (అవనిగడ్డ రూరల్): మండల పరిధిలోని పాత ఎడ్లంకలోని యూపీ పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి పలువురు అధికారులు పల్లె నిద్ర చేశారు. అధికారులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఈసందర్భంగా గ్రామస్థులు అధికారులకు పలు సమస్యలను విన్నవించారు. గ్రామంలో 60 మందికి నివేశనా స్థలాలు లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, నివేశనా స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ ఆసియానాయక్‌ను కోరారు. గ్రామంలో వనం - మనం కింద 470 మొక్కలు కేటాయించగా, ఇప్పటికే 230 మొక్కలు నాటారని ఎమ్మీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎన్.శివశంకరరావు, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, సర్పంచ్ సైకం బాబూరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు దోవ పిచ్చియ్య, పాల్గొన్నారు.

మండలానికి 220 ఎన్టీఆర్ గృహాల మంజూరు

మోపిదేవి : ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకంలో భాగంగా 2017-18 సంవత్సరానికి గాను మోపిదేవి మండలంలోని 13 గ్రామపంచాయతీలకు 220 గృహాలు మంజూరైనట్లు గృహ నిర్మాణశాఖ ఏఈ వేముల భాస్కరరావు తెలిపారు. మండలంలోని బొబ్బర్లంక రెండు, ఉత్తర చిరువోలులంక 20, కె.కొత్తపాలెం 8, కొక్కిలిగడ్డ 12, కోసూరువారిపాలెం 16 గృహాలు మంజూరయ్యాయన్నారు. మేళ్లమర్తిలంక మూడు, మెరకనపల్లి 35, మోపిదేవి 36, మోపిదేవిలంక ఆరు, నాగాయితిప్ప 18, పెదకళ్లేపల్లి 28, పెదప్రోలు 26, వెంకటాపురం 15 గృహాలు మంజూరయ్యాయని ఏఈ తెలిపారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులు పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకుని వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని ఏఈ చెప్పారు.

పార్వతీ అమ్మవారికి పూజలు

వేకనూరు (అవనిగడ్డ రూరల్): మండల పరిధిలోని వేకనూరు శ్రీ ఉభయ ముక్తీశ్వరస్వామి క్షేత్రంలో ఉన్న శ్రీ పార్వతీ అమ్మవారి శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలువురు భక్తులు పార్వతీ అమ్మవారిని దర్శించుకున్నారు.


రహదారుల దుస్థితిని చూపుతున్న రాయపూడి

లంకమ్మమాన్యం రహదారి అధ్వానం

అవనిగడ్డ : అవనిగడ్డ శివారు లంకమ్మమాన్యం, రాజశేఖరపురంలో నిర్మించిన రహదారులు అధ్వానంగా ఉండటంతో జనసేన కార్యకర్త, న్యాయవాది రాయపూడి వేణుగోపాల్ ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ప్రాంతంలోని రహదారులను శుక్రవారం ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ శివారులో నిర్మించిన లంకమ్మమాన్యం, రాజశేఖరపురంలో కనీస వసతులు లేకపోవటంతో ఆయా ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా వీధి దీపాలు లేక ఈ ప్రాంతవాసులు పడుతున్న ఇబ్బందులు చెప్పనలవి కావన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అధ్వాన స్థితిలో ఉన్న రహదారులకు మోక్షం ప్రసాదించాలని ఆయన కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్, పూర్ణశక్తి నిర్వాహకులు

పూర్ణశక్తి కేంద్రాలు ఏర్పాటు

పాత ఎడ్లంక (అవనిగడ్డ రూరల్): పాత ఎడ్లంకలో పూర్ణశక్తి కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని సర్పంచ్ సైకం బాబూరావు ప్రారంభించారు. జిల్లా కన్వీనర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉందని, ఈకారణంగా గ్రామస్తుల్లో చైతన్యం కలిగించటానికి పూర్ణశక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వరలక్ష్మి, పూర్ణశక్తికేంద్రం అధికారులు పాల్గొన్నారు.

'మీ ఇంటికి - మీభూమి'ని సద్వినియోగం చేసుకోండి

పెదకళ్లేపల్లి (మోపిదేవి): భూములకు సంబంధించిన సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మీ ఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సులను సద్వినియోగపర్చుకోవాల్సిందిగా తహసీల్దార్ జె.విమలకుమారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని పెదకళ్లేపల్లిలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సు జరిగింది. సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కాలం నుంచి రైతులు ఎదుర్కొంటున్న పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, పుస్తకాల్లో భూముల నమోదు, అడంగళ్‌లో పేర్ల మార్పులు, వంటి సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగి రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. ఎమ్మార్ఐ పి.శ్రీనివాస్, సర్వేయర్ అప్పారావు, వీఆర్వోలు కృపారావు, నీలికాంత్, మల్లిక్ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం


అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

అవనిగడ్డ : మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచేలా వ్యాఖ్యానించటాన్ని నిరసిస్తూ వైసీపీ దక్షిణ కృష్ణా అధ్యక్షుడు నలుకుర్తి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సీతాయిలంకలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దళితు లను ఆదినారాయణరెడ్డి కించపరిచేలా మాట్లాడటం దారుణమన్నారు. మంత్రికి త్వరలోనే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డా యన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజనాల మాణిక్యారావు, రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, గరికపాటి పెరుమాళ్ళ, గరికపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

డిపాజిట్ లేకుండానే రుణాలు మంజూరు చేయండి


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ సీఈవో సత్యనారాయణ

మోపిదేవి : వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు లబ్ధిదారుల నుంచి ముందస్తుగా ఏ విధమైన డిపాజిట్లు తీసుకోకుండానే రుణాలు మంజూరు చేయాల్సిందిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఇన్‌చార్జ్ జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన సీఈవో ఇంటర్వ్యూలు జరుగుతున్న తీరును పరిశీలించి రుణాల పంపిణీపై పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు రుణాలు తీసుకున్న యూనిట్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జియోట్యాగింగ్ చేయటం జరుగుతుందన్నారు. సబ్సిడీతో సంబంధం లేకుండా వెంటనే లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. చల్లపల్లి, పెదకళ్లేపల్లి ఇండియన్ బ్యాంక్ పరిధిలోని పెదకళ్లేపల్లి, వెంకటాపురం, పెదప్రోలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో జె.స్వర్ణభారతి, ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు, ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అరజా సుబ్రహ్మణ్య ప్రసాద్, కమిటీ సభ్యులు యర్రంశెట్టి సుబ్బారావు, ఆయా బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



అవనిగడ్డ : లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు, లక్ష తులసీ పూజ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ పాలక మండలి ఛైర్మన్ యాసం శ్రీరాములు, ఆలయ ఈవో కె.వి.గోపాలరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించగా, పలువురు మహిళలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

శిథిలావస్థలో పెదకళ్లేపల్లి ప్రాథమిక పాఠశాల

- భయం గుప్పిట్లో చిన్నారులు
- పెచ్చులూడిపడుతున్న శ్లాబు - జీర్ణావస్థలో పిల్లర్లు

పెదకళ్లేపల్లి (మోపిదేవి): మండలంలోని పెదకళ్లేపల్లిలోని చిన్నమాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరి ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం గుప్పిట్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కాలం గడుపుతున్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు 26 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్నారు. పాఠశాలకు రెండు తరగతి గదులు ఉండగా, రెండు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. శ్లాబ్ పెచ్చులూడి పడటం, వర్షం వస్తే శ్లాబు నాని వర్షపు నీరు పాఠశాలల్లోకి నేరుగా పడి విద్యార్థులు తడుస్తున్నారు. తరగతి గదులోని ఫ్లోరింగ్ ధ్వంసమై ఇసుక బయటకు కనిపిస్తోంది. కిటికీలు, దర్వాజాలు, పోర్టుకో భాగాల్లో కాంక్రీటు ఊడిపోయి ఇనుపచువ్వలు దర్శనమిస్తున్నాయి. సర్వశిక్షా అభియాన్, రాజీవ్ విద్యామిషన్ వంటి ఎన్నో పథకాలు ఉన్నప్పటికీ తరగతి గదులు అవసరమైన పాఠశాలలకు నిధులు మంజూరు చేయటం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి వంటి కార్యక్రమాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పటివరకు ఏ విధమైన భవనాలు మంజూరు కాలేదని చెబుతున్నారు. ఇటీవల కాలంలో పాఠశాల సమయం ముగిసి విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటికి వచ్చిన మరుక్షణమే శ్లాబు పెచ్చులూడి పడ్డాయని, క్షణాల్లో పెనుప్రమాదం నుంచి చిన్నారులు బయటపడ్డారంటూ కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఏ విధమైన ప్రమాదం జరుగకముందే తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అదనపు తరగతి గదులకు నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





పోర్టుకో పై భాగంలో పెచ్చులూడి కనిపిస్తున్న చువ్వలు (కింద) అడుగుభాగంలో దెబ్బతిన్న పిల్లర్లు

వర్షం వస్తే తడిసిపోవాల్సిందే



కలపాల వీరకుమారి, విద్యార్థి తల్లి

వర్షం వచ్చిన సమయంలో వర్షపు నీటిలోనే తడుస్తూ పాఠశాల నిర్వహిస్తున్నారు. ఉపా .ధ్యాయులు ఇంటింటికి తిరిగి బడిలో చేర్పించాలని మా పిల్లలను నమోదు చేసుకున్నారు. పాఠశాల తరగతి గదులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారటంతో పాఠశాలకు పంపించాలంటేనే భయమేస్తోంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను

కె.రాజ్‌కుమార్, ఎంఈవో

పెదకళ్లేపల్లి చిన్నమాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా. నిధులు మంజూరు కావాల్సి ఉంది.

అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ వెంకటమణి

ఈ-పోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

నాగాయలంక : ఆధార్ ఆధారంగా, ఈ-పోస్ ద్వారానే రైతులకు ఎరువులను విక్రయించాలని అవనిగడ్డ వ్యవసాయశాఖ ఏడీఏ జి.వెంకటమణి అన్నారు. శుక్రవారం మార్కెట్ యార్డులో నాగాయలంక, కోడూరు, మోపిదేవి, అవనిగడ్డ మండలాల్లోని ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. నాలుగు మండలాల నుంచి 20 మంది డీలర్లు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకట మణి మాట్లాడుతూ నిర్ణీత ధరలకే ఎరువులను రైతులకు విక్రయించాలని ఆదేశించారు. ఆధార్ నెంబర్, ఈ-పోస్ విధానం ద్వారా ఎరువులను విక్రయించని డీలర్లను గుర్తించి వారి డీలరుషిప్‌ను రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి నాగాయలంక ఏవో ఎ.రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, ఏవోలు శివనాగమణి, శుభహారిక, పలువురు ఎంపీఈవోలు పాల్గొన్నారు.

నాగాయలంకలో వర్షం

నాగాయలంక : నైరుతఇ రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనం ప్రభావంగా మండలంలో గురువారం రావ్రర్షం కురిసింది. గత రెండు రోజులుగా తీవ్ర ఎండ తాపానికి అల్లాడిపోతున్న ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ వర్షం పడటంతో ఉక్కపోత నుంచి బయటపడ్డారు. దీంతో నాట్లు వేసిన రైతులు, నారుమళ్లు పోసిన అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.

రక్తదాన శిబిరం రేపు

నాగాయలంక : ఈ నెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక కె.పాలెం పాఠశాలలో మండల ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ కార్యదర్శి డాక్టర్ ఎ.బి.కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన యువతీ, యువకులు పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

యండకుదురు (ఘంటసాల): మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శివరామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం యండ కుదురు గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు సంబంధించి భూయాజమాన్య హక్కు పత్రాల్లో ఉన్న లోపాలను సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. సర్వేనెంబర్, పేర్లు మార్పులు, చేర్పులు ఉన్నచో రైతులు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి 36 అర్జీలను రైతులు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో యండకుదురు సర్పంచ్ లక్ష్మణరావు, ఎండోమెంట్ శాఖాధికారి కృష్ణారావు, హౌసింగ్ ఏఈ శంకరరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ శివరామకృష్ణ

● **నాగాయలంక :** మీ ఇంటికి మీభూమి కార్యక్రమాల్లో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎస్.నరసింహారావు రైతులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని భావదేవరపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ అండగళ్‌లో పేర్లు నమోదు సమస్య, పట్టాదారు పాస్‌పుస్తకాలు రానివారు, ఇతర భూసమస్యలను గ్రామసభలలో అర్జీలుగా అందజేసి శాశ్వతంగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండలి బేబిసరోజిని, ఎంపీటీసీ సభ్యుడు బొండాడ గణపతిరావు, మండలి ఉదయభాస్కర్, గ్రామపెద్దలు, రైతులు, ఎమ్మార్ఐ బి.మంజూష, దేవాదాయ, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు. వీఆర్వో కె.వి.సుబ్బారావు భూ సమస్యలపై రైతుల నుంచి 45 అర్జీలను స్వీకరించారు.

మక్కా యాత్రకు మసీదు కమిటీ అధ్యక్షుడు

చల్లపల్లి : ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్‌యాత్ర(మక్కా)కు చల్లపల్లి మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీం ఘోరి - షేక్ నజీరా దంపతులు శుక్రవారం సాయంత్రం బయల్దేరి వెళ్లారు. స్థానిక ముస్లిం పెద్దలు, ముస్లింలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు నసీం ఘోరిని పూలమాలలతో సత్కరించి మక్కా యాత్ర విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, షేక్ రసూల్ ఘోరి, గోవాడ చంటి, షేక్ నబీఘోరి, అన్వర్‌భాషు నసీంఘోరిని సత్కరించినవారిలో ఉన్నారు.



నసీం ఘోరిని సత్కరిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు

సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠ నేడు

పాపవినాశనం (ఘంటసాల) : పాపవినాశనంలోని దళితవాడలో ఉన్న శ్రీరామ మందిరం నందు ఏర్పాటు చేయనున్న సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం శనివారం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11.34 నిముషాలకు స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పాప వినాశనం, శ్రీకాకుళం గ్రామాల్లో శుక్రవారం ప్రతిష్ఠామూర్తుల ప్రత్యేక వాహనంలో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు.



డీఆర్కే దంపతులకు విరాళం అందిస్తున్న వెంకట్రామయ్య కుమార్తెలు

'మన కోసం మనం ట్రస్ట్'కు విరాళం

చల్లపల్లి : తండ్రి జ్ఞాపకార్థం స్వచ్ఛ చల్లపల్లి అభివృద్ధికి కృషిచేస్తున్న మన కోసం మనం ట్రస్టుకు విరాళాన్ని అందించారు కుమార్తెలు. ట్రస్ట్ సూపర్‌వైజర్ కస్తూరి శ్రీనివాసరావు మామ రేమాల వెంకట్రామయ్య ఇటీవల మరణించగా, పెదకర్మ సందర్భంగా భోజనాలు పూర్తయిన తర్వాత బంధువులకు ఇచ్చే జ్ఞాపికలకు బదులుగా ట్రస్టుకు రూ.10,116ను కుమార్తెలు సుభాషిణి, శ్రీదేవి, శివాజీ కుమార్‌లు విరాళంగా అందజేశారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ పద్మావతిలకు నగదును అందించారు. ట్రస్ట్‌తోపాటు మెరకనపల్లిలో రామాలయ నిర్మాణానికి మరో రూ.10,116లను విరాళంగా అందజేశారు.

ఎయిమ్స్‌కు.. ముందడుగు


ఎయిమ్స్ నిర్మాణ ఊహాచిత్రం

- నిర్మాణ పనులకు టెండర్లు ఖరారు
- మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్న పనులు
- రెండు ప్యాకేజీలుగా రూ.600 కోట్ల వ్యయం
- వెల్లడించిన మంత్రి కామినేని శ్రీనివాస్

మంగళగిరి: ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రూ.600 కోట్లకు పైగా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా ఎయిమ్స్ నిర్మాణ పనులకు టెండర్లను కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఖరారు చేసింది. రూ.300 కోట్ల వ్యయంతో ఓపీ విభాగంతోపాటు సిబ్బంది క్వార్టర్లు, మరో రూ.300 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవనాలు, వైద్య కళాశాల భవనాలను నిర్మించనున్నారు. ఈ రెండు కాంట్రాక్టులను రాష్ట్రానికే చెందిన సంస్థలే దక్కించుకున్నట్టు తెలిసింది. ఇప్పటికే రూ.8.5 కోట్ల వ్యయంతో ప్రతిపాదిత ఎయిమ్స్ స్థలం 192 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు చివరి దశలో వున్నాయి. ఎయిమ్స్ స్థాపన కోసం 2015 డిసెంబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఇరవై మాసాల అనంతరం టెండర్ల ప్రక్రియను పూర్తిచేసుకుని నిర్మాణ పనులకు కేంద్ర మంత్రిత్వ శాఖ సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శుక్రవారం తన మంగళగిరి పర్యటనలో ఎయిమ్స్ నిర్మాణ పనుల ప్రారంభాన్ని గురించి ప్రకటన చేశారు. ఒకేసారి అన్నీ కలిసొచ్చినట్టు అటవీ శాఖ భూములను సైతం డీరిజర్వు చేస్తూ కేంద్రం తాజాగా ఉత్తర్వులను వెలువరించడం విశేషం. ఇదే సందర్భంలో ఎయిమ్స్ టెండరు ప్రక్రియ కూడా యాదృచ్ఛికంగా పూర్తయింది.

67 సంవత్సరాల క్రితం ఆరోగ్య సేవల నిమిత్తం ఎంపిక చేయబడిన స్థలం నేడు అత్యున్నత వైద్య సేవా కేంద్రంగా పరిఢవిల్లనుంది. అప్పట్లో పాలకులు యాదృచ్ఛికంగానో... లేక దూరాలోచనతోనే ఆహ్లాదకరమైన సువిశాల వాతావరణంతో కూడిన బ్రహ్మాండమైన స్థలాన్ని ఎంపిక చేసి టీబీ శానిటోరియంను ఏర్పాటు చేశారు. 1985లో శానిటోరియం స్థానే దేశంలోనే తొలిసారిగా వైద్య కళాశాలలకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కానీ, చివరి క్షణంలో అది విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా తప్పిపోయింది. ఆ తరువాత ఈ స్థలంలో యూనివర్సిటీ జనరల్ ఆసుపత్రిని కొన్నాళ్లపాటు నిర్వహించినా... ఆనక 2005లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వం సీరియస్‌గా నిర్ణయించింది. అప్పట్లో అది కాస్తా... జిల్లాల ప్రాతిపదిక ప్రాంతీయ భేదం పొడసూపడంతో కార్యరూపం దాల్చలేదు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బెటాలియన్, ఎన్‌ఐడీ వంటి సంస్థలను ఇదే స్థలంలో ఏర్పాటు చేసేందుకు భూకేటాయింపులు చేసి నిర్మాణాలు ప్రారంభించారు. అయినప్పటికీ ఈ స్థలానికి ఎయిమ్స్ రాసిపెట్టి ఉండటంతో ఆ కేటాయింపులు సైతం రద్దు చేయడం గమనార్హం. కానీ, చిట్టచివరకు ఏకంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థకు నెలవుగా మారింది. అంటే... 67 ఏళ్ల నాటి స్థల ఎంపిక పరిణామం మంగళగిరిలో సుప్రసిద్ధ ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటుకు దారితీసింది.

రాష్ట్ర విభజన వరాలలో ఒకటిగా ప్రాప్తించిన ఎయిమ్స్‌కు 13 జిల్లాలలో ఇంతకంటే అనువైన పరిస్థితులతో కూడిన ప్రదేశం మరోటి లేదని... ఆ మాటకొస్తే యావత్ దేశంలో వున్న ఎయిమ్స్ ఆసుపత్రులలోకెల్లా మంగళగిరి ఎయిమ్సే అత్యుత్తమ ఎయిమ్స్‌గా అవతరిస్తుందని నాటి స్థల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఏది ఏమైనా రూ.1680 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ ఆసుపత్రితో మంగళగిరి రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. మంగళగిరికి ఓ వైపు రాజధాని నగరం ఆవిర్భవిస్తుండగా... మరోవైపు ఎయిమ్స్ ఆసుపత్రి... ఇంకోవైపు అయిదు వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కాబోతున్నాయి. దీంతో మంగళగిరికి మహావైభవం రానుంది.

ప్రభుత్వాసుపత్రులను సంస్కరించాం

- మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్

మంగళగిరి: రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఈ మూడేళ్లలో పూర్తిగా సంస్కరించామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఐటీ పార్కులోని ఏపీ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆ సంస్థ డైరెక్టర్లుగా డాక్టర్ కేవీవీపీ నారాయణరావు (అనకాపల్లి), డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం (తిరుపతి) తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆసుపత్రుల అభివృద్ధిలో ఏపీఎంఎస్ఐడీసీ సైతం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆసుపత్రుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నట్లు తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు 250 ఆసుపత్రుల దశను మార్చగలిగామన్నారు. ముఖ్యంగా కడప, నెల్లూరు, తిరుపతి ఆసుపత్రులను తీర్చిదిద్దామన్నారు. మందుల కొనుగోలులో కాంట్రాక్టర్లు ఎక్కడైనా కక్కుర్తి పడితే వారిని బ్లాక్‌లిస్టులో పెడతామన్నారు. ప్రస్తుతం ఏపీఎంఎస్ఐడీసీ రూ.400 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, రూ.300 కోట్ల వ్యయంతో మందులను కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఏపీఎంఎస్ఐడీసి ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించాలని.. కొందరిని సొంత ఉద్యోగులుగా నియమించుకోవడంతో పాటు మరికొంత మందిని డిప్యూటేషన్, కాంట్రాక్టు పద్ధతిలోను తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ సీహెచ్‌వీ గోపినాథ్, కార్పొరేషన్ చైర్మన్ ఆర్ లక్ష్మీపతి, ఏపీ మెడికల్ బోర్డు చైర్మన్ రాజారావు, నూతన డైరెక్టర్లు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని

పరిశ్రమలకు పెద్దపీట

- 'కృష్ణా'లో ఇండస్ట్రియల్ పార్కులకు 100 ఎకరాలు
- జీ కొండూరులో 43.50 ఎకరాలు
- గుడిమెట్లలో 50 ఎకరాలు
- ఏపీఐఐసీకి ఉచితంగా ప్రభుత్వం కేటాయింపు
- రూ.7 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కృష్ణా జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కులకు రాష్ట్ర ప్రభుత్వం 100 ఎకరాలను కేటాయించింది. జీ కొండూరు, గుడిమెట్ల గ్రామాల్లో ఉన్న ఈ భూములను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జీవో 106ను అనుసరించి ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏపీఐఐసీకి కేటాయించటం గమనార్హం. ఈ భూములను ఏపీఐఐసీ రూ.7 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కులుగా అభివృద్ధి చేస్తుంది. స్థానికంగా ఉన్న ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటం, స్థానికంగా అనేక మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగాలకు దిశానిర్దేశం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించింది. జిల్లాలోని 16 నియోజకవర్గాల్లో మొత్తం 16 ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం చర్యలు చేపట్టారు. ప్రతి నెలా పారిశ్రామికవేత్తలతోనూ, ఏపీఐఐసీ, ఇండస్ట్రీస్ శాఖలతో సమావేశమౌతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం భూ సేకరణ బాధ్యతను తీసుకున్నారు. ఈ క్రమంలో భాగంగా రెవెన్యూ సహకారాన్ని కలెక్టర్ తీసుకుని ప్రతి నియోజకవర్గంలో భూముల గుర్తింపు చేపడుతున్నారు. ముందుగా జిల్లాలో మైలవరం నియోజకవర్గానికి సంబంధించి జీ.కొండూరులోను, నందిగామ నియోజకవర్గానికి సంబంధించి చందర్లపాడు మండలం గుడిమెట్లలో ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములను గుర్తించి అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

మైలవరం నియోజకవర్గానికి సంబంధించి చూస్తే జీ కొండూరుకు కిలోమీటర్ దూరంలో రెవెన్యూ సర్వే నెంబర్ 47/ఏ బ్లాక్‌లో 73.51 ఎకరాల భూములను కలెక్టర్, ప్రభుత్వానికి పంపించారు. ఈ భూముల్లో 8.22 ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నాయి. 4.98 ఎకరాలు అసైన్‌మెంట్స్‌గా ఉన్నాయి. 3.47 ఎకరాల్లో రోడ్లు ఉన్నాయి. 12.50 ఎకరాలను క్వారీలకు లీజులు ఇచ్చారు. ఇవన్నీ పోను 43.50 ఎకరాల భూముల లభ్యత ఉంది. ఈ భూములకు సంబంధించి స్థానికుల అభ్యంతరాలను స్వీకరించటానికి ప్రజాభిప్రాయసేకరణ కోరారు. ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములను జీవో నెంబర్ 106 ప్రకారం ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఐఐసీ ఈ భూములలో ఎకరానికి రూ. 8.88 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతుంది. మొత్తం 43.50 ఎకరాల్లో రూ. 3.84 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపడుతుంది.

నందిగామ నియోజకవర్గానికి సంబంధించి చూస్తే చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో రెవెన్యూ సర్వే నెంబర్ 280/1 , 350/1 లలో ఉన్న భూములలో 50 ఎకరాలను కేటాయించవలసిందిగా కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ భూములకు సంబంధించి ప్రభుత్వం పరిశీలన జరిపింది. రెవెన్యూ సర్వే నెంబర్ 280/1 లో 51.05 ఎకరాలు, రెవెన్యూ సర్వే నెంబర్ 350/1 లో 93.40 ఎకరాలను గుర్తించారు. వీటికి సంబంధించి అభ్యంతరం లేనివి, హైటెన్షన్ లేని భూములను గుర్తించారు. రెండు సర్వే నెంబర్లలో చెరో పాతిక ఎకరాల చొప్పున మొత్తం 50 ఎకరాల భూములను ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూముల్లో ఏపీఐఐసీ ఎకరానికి రూ.6.60 లక్షల చొప్పున మొత్తంగా 50 ఎకరాలకు రూ.3.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపట్టనుంది. ఓవరాల్‌గా చూస్తే అటు మైలవరం, ఇటు నందిగామ నియోజకవర్గాల ఇండస్ట్రియల్ కారిడార్లకు సంబంధించి రూ.7.1 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను ఏపీఐఐసీ చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించటంతో ఏపీఐఐసీ తక్షణం రంగంలోకి దిగనుంది.

వైద్యుడు నిత్య విద్యార్థి

- అప్పుడే వైద్య రంగంలో రాణింపు
- ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి
- ప్రారంభమైన ఏసీకాన్ రాష్ట్ర సదస్సు
- ఆసక్తికరంగా సాగిన సైంటిఫిక్ సెషన్

గుంటూరు (మెడికల్): వైద్య రంగంలో రాణించాలంటే డాక్టర్ నిత్య విద్యార్థిగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఉద్బోధించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో 'అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా' (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ 40వ వార్షిక సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కామినేని సదస్సును ప్రారంభించి సావనీర్‌ను ఆవిష్కరించారు. శస్త్రచికిత్సల్లో నూతన సాంకేతిక పద్ధతులను వైద్యులు అధ్యయనం చేయాలని సూచించారు. ప్రభుత్వం మూడేళ్లుగా తీసుకున్న చర్యలతో ప్రభుత్వాస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, నెలకు 48 లక్షల 50 వేల మంది ఓపీ రోగులు వస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ పారిశుధ్య విధానం అమలు, భద్రత సిబ్బంది పెంపు వంటి చర్యలతో ఆసుపత్రుల్లో చక్కటి వాతావరణం నెలకొన్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వాస్పత్రుల్లో 'రోగే ముందు' (పేషెంట్ ఫస్ట్) అనే సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు అన్ని వైద్య కళాశాల్లో స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 7600 మంది వైద్య విద్యార్థులకు ఫుల్లీ లోడెడ్ ట్యాబ్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ...

వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎన్.సుబ్బారావు మాట్లాడుతూ బోధన ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రెండు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. మరో డీఎంఈ(అకడమిక్) డాక్టర్ బాబ్జీ మాట్లాడుతూ ఏపీలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో జనరల్ సర్జరీ విభాగాలకు సర్జికల్ అల్ట్రాసౌండ్ మెషిన్లను అందజేసినట్లు తెలిపారు. వీటితో సర్జికల్ ఇండికేషన్ సరిగా గుర్తించవచ్చన్నారు. జనరల్ సర్జన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.భాస్కరరావు ప్రసంగిస్తూ అమరావతి రాజధానిగా మారిన తర్వాత గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రకాల అవయవ మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు, సీనియర్ సర్జన్ డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, జనరల్ సర్జన్ల సంఘం ప్రతినిధులు అత్తోట సతీష్ బాబు, త్రిమూర్తిరావు, టీవీ నారాయణరావు,



మంత్రి కామినేనికి జ్ఞాపికను అందిస్తున్న మద్దినేని గోపాలకృష్ణ, భాస్కరరావు

నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు మెడికల్ కౌన్సిల్ ఆరు సీఎంఇ క్రెడిట్ అవర్స్ కేటాయించింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ ప్రతినిధి డాక్టర్ పట్టాభిరామయ్య పరిశీలకులుగా హాజరయ్యారు. సదస్సు పురస్కరించుకొని పలు మెడికల్ కంపెనీలు తమ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశాయి. వీటిని వైద్యులు ఆసక్తిగా తిలకించారు. జింకానా ప్రధాన ఆడిటోరియంతో పాటు పలు సెమినార్ హాళ్లల్లో సైంటిఫిక్ సెషన్ నిర్వహించారు. పీజీ విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు జరిగాయి.

ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

సాధారణ హెర్నియా ఆపరేషన్లకంటే లేప్రోస్కోపీ పద్ధతిలో చేసే హెర్నియా శస్త్రచికిత్సలు ఉత్తమం అని సిగ్మా హాస్పిటల్ (మైసూరు)కు చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ జీ సిద్దేష్ తెలిపారు. హెర్నియాల్లో ఇంగ్వైనల్ హెర్నియా73 శాతం, ఫిమరల్ హెర్నియా 17 శాతం, ఆంబ్లికల్ హెర్నియా 8.5 శాతం, ఇతర హెర్నియాలు 1.5 శాతం ఉంటాయని ఆయన వివరించారు. ఎక్కువ బరువులు ఎత్తడం, ఎక్కువ కాలంగా దగ్గుతో బాధపడటం, స్థూలకాయం, మలబద్దకం, ధూమపానం, కడుపులో నీరు చేరడం, వృద్ధాప్యం, మేజర్ ఆపరేషన్లు జరగడం వంటి పలు కారణాలతో హెర్నియా ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సాధారణంగా పాలీ ప్రొపిలిన్‌తో చేసిన మెష్ వేసి హెర్నియా రిపేర్ శస్త్రచికిత్సలు చేస్తారని ఆయన చెప్పారు. నేడు వైద్యుల్లో చాల మంది బెసిని రిపేర్ పద్ధతిని అనుసరించడం లేదన్నారు.

గ్రామాల్లో జనరల్ సర్జన్లకు విలువ..

సూపర్ స్పెషాలిటీ సర్జన్ల రాకతో జనరల్ సర్జన్లకు విలువ తగ్గిందని, అయితే నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఆ విలువ ఉందని డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. సైంటిఫిక్ సెషన్‌లో థైరాయిడ్ జబ్బులపై ఆయన ప్రసంగించారు. శస్త్రచికిత్స అనేది ఒక కళ అని ఆయన పేర్కొన్నారు. కేవలం ఐదారు రకాల ఆపరేషన్లకే సర్జన్లు పరిమితం అవుతున్నారని ఆయన వివరించారు. రోగులకు రానురాను వైద్యులపై నమ్మకం తగ్గిపోతోందని డాక్టర్ సత్యనారాయణ మూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. విజయనగరానికి చెందిన ఎండోస్కోపీ సర్జన్ డాక్టర్ కొడాలి తిరుమల ప్రసాదరావు థైరాయిడ్ శస్త్రచికిత్సల గురించి వివరించారు. మగవారితో పోలిస్తే మహిళల్లోనే థైరాయిడ్ సమస్యలు అధికమని ఆయన చెప్పారు.

అటవీ భూములపై అనిశ్చితి

- కృష్ణా డీ నోటిఫై అటవీ భూములు అబేయన్స్‌లో ...
- ఇక్కడ ప్రతిపాదించిన అటవీ భూములు 5900 హెక్టార్లు
- ఇప్పుడు అంత అవసరం లేదన్న భావనలో కేంద్రం
- రాజధాని గ్రామాల్లోని భూముల వరకే అనుమతి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నవ్యాంధ్ర ప్రదేశ్ అమరావతి రాజధాని అవసరాల కోసం కృష్ణా జిల్లాలో ప్రతిపాదించిన 5900 హెక్టార్ల డీ నోటిఫై ప్రతిపాదిత అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం అబేయన్సులో పెట్టింది. రాజధాని గ్రామాల్లోని భూములను మాత్రమే డీ నోటిఫై చేసిన కేంద్రం కృష్ణా జిల్లాలోని ప్రతిపాదిత అటవీ భూములపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కృష్ణాజిల్లాలో ప్రతిపాదించిన అటవీ భూముల డీ నోటిఫై అంత అవసరం లేదన్న భావనలో కేంద్ర ప్రభుత్వం ఉందని, అందుకే అబేయన్సులో పెట్టిందన్నది సమాచారం. జిల్లా నుంచి ప్రతిపాదించిన అటవీ భూములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనాసక్తి చూపినా.. ఈ భూములు అవసరం లేదని మాత్రం అధికారికంగా చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఒక స్పష్టత ఇచ్చి ఉంటే.. అటవీ శాఖ వన, జల సంరక్షణా చర్యలను ఆయా అటవీ ప్రాంతాలలో చేపట్టడానికి అవకాశం ఉంటుంది. కేంద్రం స్పష్టంగా తన వైఖరి చెప్పనందున ఈ భూములలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలా? వద్దా? అన్న మీమాంసలోనే అటవీ శాఖ కొట్టుమిట్టాడుతోంది.

రాజధాని అభివృద్ధి, అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో ఉన్న రాజధాని ప్రాంతంలోని 12 వేల హెక్టార్లకు పైగా అటవీ భూములను డీ నోటిఫై చేయటానికి కేంద్రానికి ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రతిపాదించిన భూములలో గుంటూరు జిల్లా పరిధిలోని రాజధాని ప్రాంతానికి చెందిన వెంకటాయపాలెంలో 1835 ఎకరాలు, తాడేపల్లిలో 251.77 ఎకరాల మళ్లింపుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే కృష్ణాజిల్లా పరిధిలోని రాజధాని ప్రాంతంలోని అటవీ భూముల మళ్లింపుకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కృష్ణాజిల్లాలో విజయవాడ అటవీ డివిజన్ పరిధిలో మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి రిజర్వు ఫారెస్ట్‌తో పాటు నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల, గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి, బాపులపాడు మండలంలోని మెట్లపల్లి అటవీ భూములను డీ నోటిఫైకి ప్రతిపాదించారు. మైలవరం అటవీ డివిజన్ పరిధిలో.. బంగాలపల్లి, దాసుళ్ళపాలెం, చంద్రగూడెం, వెల్వడం, తోలుకోడు, టీ గన్నవరం అటవీ భూములను ప్రతిపాదించటం జరిగింది. నూజివీడు అటవీ డివిజన్ పరిధిలో వట్టిగూడుపాడు, కాట్రేనిపాడు, అన్నవరంలలోని అటవీ భూములను కూడా డీ నోటిఫైకి ప్రతిపాదించటం జరిగింది. ఈ ప్రతిపాదిత అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవటం వల్ల రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ నిరుత్సాహం చెందుతోంది. ఈ భూములపై అటో, ఇటో నిర్ణయం తీసుకోకుండా అబేయన్సులో పెట్టడంతో వాటిలో తాము కార్యక్రమాలు అమలు చేయాలో, వద్దో తేల్చుకోలేకపోతున్నామని అటవీ శాఖాధికారులు ఉన్నారు. గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతానికి చెందిన వెంకటాయపాలెం, తాడేపల్లి అటవీ భూములకు సంబంధించి కూడా ఇంకా పూర్తి స్థాయి మళ్ళింపు అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని తెలుస్తోంది. టైర్ - 1 అనుమతులు మాత్రమే ఇచ్చింది. టైర్ - 2 అనుమతి వస్తేనే పూర్తి స్థాయిలో అనుమతులు వచ్చినట్టుగా భావించాల్సి ఉంటుంది. టైర్ - 1 అనుమతులు ఇచ్చిన తర్వాత రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ, ప్రభుత్వంతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వ షరతులకు సంబంధించి పూర్తిచేయాల్సిన వ్యవహారాలు ఉన్నాయి. వీటిలో ప్రతిగా ఇస్తున్న భూములను అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయటానికే ఇస్తున్నట్టు లిఖితపూర్వకంగా ఇవ్వాలి. తీసుకుంటున్న భూములకు సంబంధించి ఏం చేస్తున్నారో తప్పనిసరిగా తెలపాల్సి ఉంటుంది.

అంగన్‌వాడీల్లో 'శిశు ఆధార్'

- సెప్టెంబర్ 30 వరకు గడువు
- మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఐదేళ్ల లోపు పిల్లలకు వెంటనే ఆధార్ కార్డులు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే కార్డులు పంపిణీ ప్రక్రియను కామన్ సర్వీస్ సెంటర్స్ (సీఎస్‌సీ)లకు అప్పగించామన్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో శుక్రవారం 13 జిల్లాలోని కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉండే పిల్లలకు ఆధార్ కార్డు ప్రక్రియకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిశు ఆధార్ ప్రాజెక్టుగా దీనిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30లోపు రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డులు తీసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సీఎస్‌సీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజ్‌కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. వీరిలో ఇప్పటివరకు సుమారు 17 లక్షల మందికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఆధార్ రిసోర్స్ పర్సన్ గిరిధర్, సీఎస్‌సి స్టేట్ ప్రెసిడెంట్ వై.రవికుమార్, జిల్లా కో ఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ దశల వారిగా అన్ని కేంద్రాల్లో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డుల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ అరుణ్‌కుమార్ శిశు ఆధార్ ప్రాజెక్టు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న కమిషనర్ అరుణ్ కుమార్

వినోదాల హరివిల్లుగా శాఖమూరు ఉద్యానవనం

నిపుణులతో ఏడీసీ వర్క్‌షాప్



సమావేశంలో లక్ష్మీ పార్థసారథి, వివిధ సంస్థల ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో రూపుదిద్దుకునే పలు ఆకర్షణల్లో ప్రధానమైనదిగా శాఖమూరు ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాలను నెరవేర్చే క్రమంలో అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ప్రత్యేక వర్క్‌షాపును నిర్వహించింది. విజయవాడలోని తన ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడది జరిపిన ఈ కార్యశాలలో శాఖమూరు పార్కును అన్ని వయస్సుల వారినీ అలరించే అత్యుత్తమ అమ్యూజ్‌మెంట్‌గా తీర్చిదిద్దడమెలాగన్న దానిపై దేశ విదేశాల్లో పనిచేసిన అనుభవమున్న నిపుణులు హాజరయ్యారు. స్నో వరల్డ్, హెచ్‌యుఎస్ఎస్ పార్క్ అట్రాక్షన్, క్లాసిక్ ఫౌంటెన్స్, వైట్ వాటర్ తదితర సంస్థలకు చెందినవారు వీరిలో ఉన్నారు. శాఖమూరు ఉద్యానవనాన్ని పచ్చదనంతో శోభాయమానంగా చేయడంతోపాటు అందులో పర్యాటకులను ఆకట్టుకునేలా రిసార్ట్స్, ఫారెస్ట్ కాటేజీలు, ఫౌంటెన్లు, లేక్‌వ్యూ విల్లాలు, వాటర్‌ఫ్రంట్ విల్లాలు, లాన్లు, క్రాఫ్ట్ బజార్లు ఏర్పాటు చేయాలని ఏడీసీ భావిస్తోంది. వివిధ సంస్థల ప్రతినిధులు గతంలో తాము చేపట్టిన ఇలాంటి ప్రాజెక్టుల గురించి, ఆ సమయంలో తమ అనుభవాల గురించి వివరించారు. ఇలాంటి భారీ ఉద్యానవనాల నిర్వహణలో తీసుకోవాల్సిన పలు జాగ్ర త్తలను కూడా తెలిపారు. ఈ వర్క్‌షాపులో ఏడీసీ గ్రీన్ కన్సల్టెంట్ అయిన హెచ్‌సీసీ డైరెక్టర్ (స్ట్రాటజీ) కునాల్ పటేల్ ఆధ్వర్యంలోని నిపుణులు, ఏడీసీ అర్బన్ గ్రీనరీ- అటవీ విభా గాధిపతి బి.మురళీకృష్ణ; అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి పి.సురేష్‌బాబు, అటవీ విభాగం ఉప కన్సర్వేటర్ వై.రమేష్, ఎఫ్ఆర్ఓ ఎం.ఓబుల్‌రెడ్డి, గ్రీనరీ విభాగాధికారులు పాల్గొన్నారు.

వనితా ఫ్యామిలీ క్యాట్‌కార్డు పక్షోత్సవాలు

● ఆర్టీసీలో ఈనెల 31 వరకు ● కార్డు ఖరీదు రూ.200 ● కుటుంబ సభ్యులు ఒకొక్కరూ రూ.20 చెల్లిస్తే వారికి కూడా ● పీఎన్‌బీఎస్‌లో ప్రత్యేక కౌంటర్


పీఎన్‌బీఎస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : వనితా ఫ్యామిలీ క్యాట్‌కార్డు ప్రచార పక్షోత్సవాలను ఏపీఎస్‌ఆర్టీసీ కృష్ణా రీజియన్ ప్రారంభించింది. జిల్లాలో ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయి. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్)లో ప్రయాణికుల్లో విస్తృత ప్రచారం కల్పించడం కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. పక్షోత్సవాలు ముగిసే వరకు ఈ కౌంటర్ అందుబాటులో ఉంటుందని పీఎన్‌బీఎస్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (డీసీటీఎం) కె.నాగేంద్రబాబు పేర్కొన్నారు. రూ.200లు చెల్లించి ఈ కార్డు తీసుకున్న వారు ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో టికెట్ ధరలో 10శాతం రాయితీ పొందవచ్చునన్నారు. కుటుంబ సభ్యులు ఒక్కొక్కరు రూ.20లు అదనంగా చెల్లిస్తే అందరికీ ఫ్యామిలీ క్యాట్ కార్డులను ఇస్తామని తెలిపారు. ఈ కార్డులు తీసుకున్న ప్రయాణికులకు బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.

జేసీ వద్దకు విస్తరణ బాధితులు

● నేడు తుది నిర్ణయం

పెనమలూరు : బందరురోడ్డు విస్తరణలో భాగంగా పెనమలూరు మండలం పోరంకి గ్రామానికి చెందిన కొందరు విస్తరణ బాధితులు తమకు నష్టపరిహారం పెంచమంటూ బందరులోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాటి వాయిదాకు హాజరు కానున్నారు. గ్రామానికి చెందిన 283మంది విస్తరణ బాధితుల్లో 200కు పైగా నష్టపరిహారం చెక్కులు పొందారు. చదరపుమీటరు రూ.40 వేలు చొప్పున ఇచ్చిన నష్టపరిహారం చాలదని మరింత పెంచాలంటూ కొత్తగా నిర్ణయించిన ధర తమకు వర్తించేటట్టు చేయాలని జేసీకి వినతిపత్రం సమర్పించారు. ఈనెల నాలుగో తేదీన బాధితులు హాజరు కాగా 19వ తేదీకి రెండో వాయిదా వేశారు. పోరంకికి చెందిన 20మంది బాధితులు నష్ట పరిహారం కోసం వెళ్లారు. దీనిపై బందరులోని జేసీ కార్యాలయం లో శనివారం జరిగే సమావేశంలో ఆయన తుదినిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. రెండో నోటిఫికేషన్ కింద 39 మంది బాధితులుండగా వారు స్వచ్ఛందంగా భవనాలను తొలగించేందుకు సిద్ధంగా ఉన్నారు. వారికి నష్టపరిహారం చెక్కులు అందించేందుకు అధికారులు కూడా సిద్ధంగా వున్నారు. వారి బ్యాంక్ అకౌంట్, పాన్ నెంబర్లు ఇవ్వవలసి వుంది.


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జేడీ నరసింహారావు

ఈపోస్‌తోనే ఎరువులు విక్రయించాలి

● వ్యవసాయ శాఖ జేడీ నరసింహారావు

గన్నవరం : ఈపోస్ విధానంతోనే రైతులకు ఆధార్‌కార్డు ద్వారా ఎరువులు విక్రయించాలని, లేకుంటే ఆ షాపు లైసెన్స్ రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ జేడీ నరసింహారావు హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గన్నవరం, ఉంగుటూరు, ఉయ్యూరు, పమిడిముక్కల మండలాల్లోని ఎరువుల షాపు డీలర్లతో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయా షాపుల వద్ద లైసెన్స్, ధరల పట్టిక వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. జీఎస్టీ తరువాత ధరల పట్టిక వచ్చిందని వాటిని పంచాయతీ కార్యాలయాల వద్ద పెట్టాలని సూచించారు. ఏ రోజుకు ఆరోజు స్టాక్ బోర్డులో ఎరువుల వివరాలు తెలపాలన్నారు. డీలర్లు నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికార అమ్మకాలు చేయవద్దని, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు.



దర్శకుడు బోయపాటికి జ్ఞాపిక అందజేసి సత్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, సాగరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సాయిశ్రీనివాస్, జగపతిబాబు, మండలి దంపతులు

సుందర దృశ్యంగా సంగమ క్షేత్రం

● జయజానకి నాయక చిత్ర విజయోత్సవ వేడుక
● ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

కోడూరు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న కృష్ణా సాగర సంగమ వైశిష్ట్యాన్ని యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు కనువిందు చేసిన సినీ దర్శకుడు బోయపాటి శ్రీను అని ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని హంసలదీవి సమీపంలో కృష్ణా సాగర సంగమ ప్రదేశం వద్ద జయజానకి నాయక చిత్ర విజయోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కృష్ణాపుష్కరాలను పురస్కరించుకుని ఇదేరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాంతంలో ప్రసంగిస్తూ సాగర తీరాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన కలను బోయపాటి తన సినిమా ద్వారా తెలుగు ప్రజలకు తెలియజేయడంతో ఈ ప్రదేశం మరింత పాచుర్యం పొందిందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఎంతో వ్యయప్రయాసాల కొర్చి నిర్మాత చేసిన సాహసానికి దర్శకుడు ఇచ్చిన సహకారంతో నటీనటులు తమ పాత్రలలో అద్భుతంగా నటించి అటు సినిమాకు విజయాన్ని చేకూర్చి, ఇటు దివిసీమ ప్రఖ్యాతులు మరింతగా పెంచారన్నారు.

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఇంత అద్భుతమైన దివిసీమ హంసలదీవి సాగర సంగమం వద్ద వేడుక జరగడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలు ఇంగ్లీష్, తెలుగు భాషలలో ఆయన నోటి వెంట భావకవిత్వం వెలువడటంతో సినీ ప్రముఖులతోపాటు హాజరైన వారు ముక్కున వేలేసుకున్నారు. దేవతలు, కృష్ణానది, వీరోచిత పోరాటాలు, తద్వారా భగవంతుని ఆశీస్సులు తదితర విషయాలను కలెక్టర్ కులంకషంగా వివరించారు. జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ జయ జానకినాయక సినిమా విజయోత్సవ వేడుక ఇంత భారీగా జరగడం ఎంతో హర్షణీయమన్నారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ కృష్ణాసాగర సంగమం వద్ద గత ఏప్రిల్‌లో సినిమా చిత్రీకరించామన్నారు. ఈ ప్రదేశ వైశిష్ట్యాన్ని జయజానకి సినిమా ద్వారా ప్రజలకు తెలియజేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.


ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న ప్రజ్ఞజైశ్వాల్


చిత్రయూనిట్‌కు అభిమానుల పూలవర్షం

సినీ నటుడు జగపతిబాబు మాట్లాడుతూ సినిమా విజయో త్సవానికి సాయిశ్రీనివాస్ అభిమానులు, తన అభిమానులు భారీ సంఖ్యలో విచ్చేసి వేడుకను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సినీనటుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సాగర సంగమం వద్ద విజయోత్సవ వేడుక జరగడం ఆనందదాయకమని, ప్రస్తుతం సినిమా విజయపథంలో కొనసాగడానికి ఈ ప్రదేశంలోని విశిష్టతే కారణమన్నారు.

తొలుత హంసలదీవిలో వెలుగొందుతున్న రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వారిని సత్కరించి స్వామి జ్ఞాపికలను అందించారు.

ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ దంపతులు సినీ యూనిట్ సభ్యులను, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠిలను పూలమాలలతో సత్కరించారు. తొలుత దర్శకుడు, నిర్మాత, సినీ నటుడు, బుద్ధప్రసాద్ దంపతులు సాగరునికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు.

వేడుకకు ప్రజ్ఞ జైస్వాల్, వాణీ విశ్వనాథ్, శరత్ కుమార్, నందు, జొన్నలగడ్డ రామలింగేశ్వరరావు, ఆర్డీవో పి.సాయిబాబు, డీఎల్‌పీవో జె.సత్యనారాయణ, తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డి, ఎండీవో బి.వెంకటేశ్వరరెడ్డి, గ్రామీణ యువజన వికాస సేవా సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్, అవనిగడ్డ, కోడూరు ఎంపీపీలు బి.కనకదుర్గ, మాచర్ల భీమయ్య, అవనిగడ్డ జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు దాసరి విమల, కొక్కిలిగడ్డ సముద్రాలు, కోట పద్మావతి వరప్రసాద్, బడే వీరబాబు, పెద్ది భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శులు యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక సంస్కరణలు తగదు

● కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల ధర్నా

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణను ప్రభుత్వం వెంటనే విరమించాలని, కార్పొరేట్ మొండి బకాయిలు ఉపసంహరించడం తగదని, పెంచిన బ్యాంక్ చార్జీలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో ఉద్యోగులు ధర్నా చేశారు. ఉద్యోగ సంఘాల నేతలు వై.శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, వి.ఆర్.కె.మోహన్, శ్యాం బాబు, రాధాకృష్ణ, రంగారావు, ఎన్.రంగబాబు, వై.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని, బ్యాంకింగ్ సంస్కరణలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని ఆరోపించారు. మొండి బకాయిలు రద్దు చేస్తున్నారని, అదే సమయంలో మధ్య తరగతికి చెందిన వారి బ్యాంకు ఖాతాల్లో నగదు నిల్వలపై ఆంక్షలు పెడుతున్నారన్నారు. బ్యాంకింగ్ చార్జీలు కూడా విపరీతంగా పెంచారని, వాటిని వెంటనే తగ్గించాలన్నారు. మొండి బకాయిల వసూలుకు పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసులు అమలు చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 22న అఖిల భారత స్థాయిలో సమ్మె పాటిస్తున్నాయని, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ఆక్వా సాగుకు కళ్లెం



- జోన్ల గుర్తింపునకు కార్యాచరణ ప్రణాళిక
- నెలాఖరులోగా గుర్తింపు పూర్తి
- సెప్టెంబర్ 1 నుంచి అవగాహన కార్యక్రమాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాలో అక్వా సాగును కట్టుదిట్టం చేస్తున్నారు. వ్యవసాయ భూముల మధ్యలో అక్వాసాగుకు అనుమతించరు. మొత్తం భూమిలో 60 నుంచి 70 శాతం మేరకు ఆక్వాసాగు ఉంటేనే వాటిని జోన్‌గా గుర్తిస్తారు. ఆక్వా జోన్ల గుర్తింపు ఆగస్టునెలాఖరుకు పూర్తికానున్నది. సెప్టెంబర్ ఒకటి నుంచి రైతులు, తదితరుల అభిప్రాయాలు సేకరిస్తారు. అక్వా జోన్ల పరిధిలో ఉండే వారికి సబ్సిడీలు, రుణాలు, బీమా మరెన్నో సదుపాయాలను కల్పించనున్నారు.

వ్యవసాయనికి పనికిరాని భూముల్లోనే

ఉత్పత్తి తక్కువగా వచ్చే భూములు, పంటలు వేస్తే ఉత్పత్తికి అవకాశం లేని భూములను ఆక్వా జోన్‌లుగా పరిగణిస్తారు.

60 నుంచి 70 శాతం మేరకే

60 నుంచి 70 శాతం భూముల్లో ఇప్పటికే అక్వా సాగుబడి వున్న వాటిని మాత్రమే అక్వా చెరువులుగా మార్చాలి, నీటి ముంపు భూములు, లోతట్టు ప్రాంతాలతో పాటు కాలువలు, డ్రెయిన్లు తదితరాల పక్కన ఉన్న భూములను గుర్తించి, వాటిలోనే అక్వాసాగుకు అనుమతిస్తారు. సార వంతమైన వ్యవసాయ భూములను ఆక్వాసాగులోకి తీసుకు రాకూడదు. ఇందుకు సంబంధించిన కమిటీలో నిష్ణాతులు, సైంటిస్టులు చేసే సూచనల కనుగుణంగా అక్వా సాగు సాగాలి.

జిల్లాలో ఏయే మండలాల్లో ..

కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాల పరిధిలో 49,645 హెక్టార్ల భూమి ఉంది, ఇందులో వ్యవసాయం కింద 19,695 హెక్టార్లు, అక్వా 30,063 హెక్టార్లు ఉంది. అంటే 60.55 శాతం ఆక్వా సాగు కింద ఉంది. నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల పరిధిలో 51044 హెక్టార్ల భూమి వుంది. అందులో వ్యవసాయం, 25,232, ఆక్వా సాగు కింద 5393 హెక్టార్లు మాత్రమే ఉంది. మొత్తం భూమిలో 10.56 శాతం అక్వా సాగు ఉంది. మచిలీపట్నం, బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల పరిధిలో 1,26,175 హెక్టార్ల భూమిలో 55,504 హెక్టార్లు వ్యవసాయం, 15,597 హెకార్లు అక్వా ఉంది. 12.30 శాతం ఆక్వా సాగు వుంది. గుడివాడ(రూరల్), నందివాడ, పెదపారుపూడి, బాపులపాడు మండలాల పరిధిలో 31,815 హెక్టార్ల భూమిలో 13,783 హెక్టార్లు వ్యవసాయం, అంతే విస్తీర్ణం ఆక్వా ఉంది.

మొత్తం 43.32 శాతం భూమి ఆక్వా సాగు కింద ఉంది. ఈ గణాంకాల మేరకు నెలాఖరులోగా ఆక్వా జోన్ల గుర్తింపును పూర్తి చేస్తారు.

అనుమతులు సులభం

ఆక్వా జోన్లుగా గుర్తించిన ప్రాంతాలలో మీ సేవా ద్వారా ముందుగానే అనుమతి పొందవచ్చు. దరఖాస్తు రోజునే విద్యుత్ కనెక్షన్ ఇస్తారు. ప్రభుత్వ ఫిషరీస్ విధివిధానాల మేరకు సబ్సిడీ ఇస్తారు. అక్వా జోన్లకు సరైన రోడ్లు వేస్తారు. విద్యుత్ సరఫరా లైన్లు, నీటి సరఫరా, శుభ్రమైన నీటి సరఫరా, డ్రెయిన్ సౌకర్యం, ఆక్వా క్లినిక్ క్లస్టర్ యూనిట్ల మంజూరు మొబైల్ ల్యాబ్‌లు, ప్యాకింగ్ షెడ్లు, చిల్లింగ్ ప్లాంట్లు, ఐస్ ప్లాంట్లు, మార్కెటింగ్, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. మొదటి పంటకు సబ్సిడీతో కూడిన ఫీడ్, సీడ్, ఇన్‌పుట్స్ ఇస్తారు. వారంలో బ్యాంకు రుణం కల్పిస్తారు.

సెప్టెంబరు 1 నుంచి అవగాహన కార్యక్రమాలు

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 15 వ తేదీ వరకు వ్యవసాయదారులు, ఆక్వాసాగుదారులు, తదితరులతో సమావేశాలు నిర్వహిస్తారు. సమావేశాల మినిట్స్‌ను నమోదు చేస్తారు. మొత్తం సమావేశాలను వీడియో తీస్తారు. రైతులు చెప్పిన అభిప్రాయాలను ఫొటోలు కూడా తీస్తారు. 16 నుంచి 18 వ తేదీ వరకు మ్యాప్‌లను పరిశీలించి, సర్వే చేస్తారు. 19వ తేదీ నుంచి 22 వరకు నిపుణుల కమిటీలు, జిల్లాస్థాయి కమిటీలు సమావేశమై అక్వా జోన్లను ఖరారు చేస్తాయి. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు పది రోజుల పాటు జోన్ల డ్రాఫ్ట్ నివేదికను ప్రకటిస్తారు. అక్టోబర్ 24 నుంచి 26 వ తేదీ వరకు జిల్లాలో గుర్తించిన అక్వాజోన్లపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు.

కాయ్ రాజా కాయ్

పశ్చిమాన నంద్యాల ఉప ఎన్నికపై పందేల జోరు



కంచికచర్ల: కాయ్ రాజా కాయ్ అంటూ నంద్యాల ఉప ఎన్నికపై జిల్లాలో పశ్చిమాన బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు బెట్టింగురాయళ్లు ఫోన్ల ద్వారా పందేలు కాయిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికను తెలుగుదేశం, వైసీపీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ నంద్యాలలోనే మకాం వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నిక ఉత్కంఠభరితంగా మారడంతో బెట్టింగు రాయుళ్ల హుషారు అంతా ఇంతా కాదు. తెలుగు దేశం అభ్యర్థి విజయం సాధిస్తే రూపాయికి రూపాయి, వైసీపీ గెలిస్తే రూపాయికి రూపాయిన్నర ఇచ్చేటట్టుగా పందాలు జరుగుతున్నాయి. లక్షల్లో పందేలు కాస్తున్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడి బెట్టింగు రాయళ్లు కొందరు, మంగళగిరి మండలం తాడేపల్లి వెళ్లి పందేలు కాశారు. నమ్మకస్తుడైన, బలమైన మధ్యవర్తి దగ్గర సొమ్ములు ఉంచుతున్నారు. తమ అభ్యర్థి తప్పక విజయం సాధిస్తాడన్న గట్టి నమ్మకంతో టీడీపీ అనుకూల వర్గాలు ఉన్నాయి.

గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ వైసీపీ తరపున పందేలు కాసేవారు కొద్దిగా జంకుతున్నారు. 2009 ఎన్నికల్లో వల్లభనేని వంశీమోహన్, లగడపాటి రాజగోపాల్‌లపై భారీగా పందేలు జరిగాయి. అప్పట్లో టీడీపీ అనుకూలంగా పందెం కాసిన వారందరూ తీవ్రంగా నష్టపోయారు.

2014 ఎన్నికల్లో కూడా ఒక మాదిరిగా పందేలు జరిగాయి. అభ్యర్థుల గెలుపు ఓటములపై, ప్రభుత్వం ఏర్పాటుపై పందాలు జరగ్గా, వైసీపీ తరుపు వారు ఓడిపోయారు. ఈ పందేలు రెండు పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది.

తెలుగు మాధ్యమం

కొనసాగింపునకు చర్యలు

మునిసిపల్ డైరెక్టర్ కన్నబాబు హామీ : ఫ్యాప్టో

విజయవాడ సెంట్రల్ : తెలుగు మాధ్యమాన్ని మున్సిపల్ స్కూల్స్‌లో కొనసాగింపునకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ డైరెక్టర్ కె. కన్నబాబు హామీ ఇచ్చారని ఫ్యాప్టో చైర్మన్ పి. బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి. హృదయరాజులు తెలిపారు. కార్పొరేషన్, మున్సిపల్ పాఠశాలలు, టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం ఫ్యాప్టో నేతలు మున్సిపల్ డైరెక్టర్ కె. కన్నబాబును డీఎంఏ కార్యాలయంలో కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంగ్లీషు మీడియం మాత్రమే కొనసాగించాలనే జీవో నెంబరు 14ను రద్దు చేయాలని ఫ్యాప్టో కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని డైరెక్టర్ తెలిపారన్నారు. 872 పండిట్, పీఈటీ అప్‌గ్రేడ్ పోస్టుల పదోన్నతులను, ఇతర స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు, అంతర్ జిల్లా మున్సిపల్ టీచర్ల బదలీలను ఆగస్టు నెలాఖరులోపు షెడ్యూల్‌ను జారీ చేసి పూర్తి చేస్తామన్నారని తెలిపారు. ఈచ ర్చల్లో అడిషనల్ డైరెక్టర్ శివపార్వతి, కన్సల్‌టెంట్ చిట్టిబాబు, ఫ్యాప్టో నేతలు జోసఫ్ సుధీర్‌బాబు, ఐ.వెంకటేశ్వరరావు, ఎన్. రఘురామిరెడ్డి, ఈ. షణ్ముర్తి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరులో బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు చివరి వారంలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ సీనియర్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాక్సింగ్ సంఘం కార్యదర్శి కె.వి. చైతన్యకుమార్ తెలిపారు. విశాఖలో ఇటీవల జరిగిన రాష్ట్ర బాక్సింగ్ సంఘ సర్వసభ్య సమావేశంలో జిల్లాకు సీనియర్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ నిర్వహించే బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కోచ్ కేవీఎస్ కృష్ణ మరణాంతరం కోచ్‌గా ఇస్సాక్ ను అసోసియేషన్ తరఫున నియమించినట్లు తెలిపారు. ఇప్పుడు ఎవరో వచ్చి బాక్సింగ్ సంఘం తమదేనని ప్రకటించడం అవాస్తవ మని, శాప్‌కు, ఒలంపిక్ సంఘానికి తమ సంఘ పత్రాలను అందజేశామని తెలిపారు.

ఎస్ఆర్ఆర్‌లో బీఏ ఉర్దూ మీడియం

గుణదల : ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి బీఏ ఉర్దూ మీడియం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెలగా జోషి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏలో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ గ్రూప్ విభాగంలో చేరగోరు అభ్యర్థులు ఇంటర్ ఉర్దూ మీడియంలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. లేదా కనీసం ఇంటర్మీడియట్ సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూలో ఇంటర్ పాసై ఉన్న వారు బీఏ ఉర్దూ మీడియంలో చేరేందుకు అర్హులని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9603227727 సెల్‌కు ఫోన్‌చేసి పి.శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకోవాలని సూచించారు.

దర్శనీయ ప్రదేశం చల్లపల్లి

- కార్యకర్తల శ్రమ వెలకట్టలేనిది
- స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సభ్యుడు డీఆర్కే ప్రసాద్

చల్లపల్లి : స్వచ్ఛ కార్యకర్తలు వెలకట్టలేని శ్రమతో దేశవ్యాప్త గుర్తింపునొందిన స్వచ్ఛ చల్లపల్లి దర్శనీయ ప్రదేశంగా మారుతోందని స్వచ్ఛ చల్లపల్లి రథసారథి, స్వచ్ఛ ఆంధ్రమిషన్ రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యుడు డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రమిషన్ బృంద సభ్యులతో ఆయన పద్మావతి హాస్పటల్‌లోని ఆడిటోరియంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వెయ్యి రోజులు పైబడిన స్వచ్ఛ ఉద్యమాన్ని సవివరంగా తెలియజేశారు. ఒకనాటి అధ్వాన రహదారులు, బహిరంగ మలవిసర్జన వేదికలు నేడు సుందర ప్రాంతాలుగా రూపాంతరం చెందిన విధానాన్ని, కార్యకర్తల శ్రమను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చూపించారు. డీఆర్కే మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ సహకారంతో స్వచ్ఛ కార్యకర్తల అమూల్య సేవలతో చల్లపల్లి అద్భుతమైన గ్రామంగా మారుతోందనీ, ఎందరో దాతల సహకారం లభిస్తోందని తెలిపారు. చేతిసంచుల వాడకంపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. చల్లపల్లిలోని మండలి బంధ ప్రసాద్ ప్రోత్సాహం, డాక్టర్ గురవారెడ్డితోపాటు ఎందరో ప్రముఖులు, దాతలు స్వచ్ఛ చల్లపల్లికి తమవంతు చేయూత అందించారనీ, మన కోసం మనం ట్రస్ట్ ద్వారా అభివృద్ధి, సందరీకరణ పనులు చేపట్టినట్లు డీఆర్కే వివరించారు. బృంద సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. పవర్‌పాయింట్ ప్రజం టేషన్ తర్వాత పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు పైడిపాముల కృష్ణకుమారి, సర్పంచ్ కట్టా పద్మావతి, ప్రాతూరి విద్యాసాగర్, కార్యదర్శి బి.ప్రసాద్, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.



సభ్యులతో మాట్లాడుతున్న స్వచ్ఛ చల్లపల్లి రథసారథి డీఆర్‌కే. ప్రసాద్

స్ఫూర్తిదాయకం



చల్లపల్లి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ చైతన్యం జిల్లా అంతటా వ్యాప్తి చెందాలి. స్వచ్ఛ చల్లపల్లి ఆలోచనే ఎంతో గొప్పది. స్వచ్ఛ చల్లపల్లి ద్వారా తాము తెలుసుకున్న అనుభవాన్ని గ్రామాల అభ్యున్నతికి ఉపయోగించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషిచేస్తాం.

ఎల్. వెంకటేశ్వరరావు, (స్వచ్ఛాంధ్ర మిషన్ ప్రతినిధి)

స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృందం సందర్శన

చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లిని స్వచ్ఛ ఆంధ్రమిషన్ బృంద సభ్యులు శుక్రవారం సందర్శించారు. విజయవాడలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కన్సల్టెంట్లు ప్రత్యేక బస్సులో చల్లపల్లి వచ్చారు. స్వచ్ఛ ఆంధ్రమిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, కార్యదర్శి పాతూరి బృంద సభ్యులను చల్లపల్లి తీసుకు వచ్చారు. వీరు తొలుత స్థానిక ఎన్టీఆర్ పార్కును సంద ర్శించారు. అక్కడి నుంచి డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలను, ప్రధాన రహదారుల మీదుగా బైపాస్ రోడ్డు, దళితవాడ, అక్కడి నుంచి నాగాయలంక రోడ్డు, బస్టాండ్, బందరు రోడ్డుల మీదుగా పద్మావతి హాస్పటల్ రోడ్డుకు చేరుకున్నారు. రహదారి పక్కన నాటిన మొక్కలు, నాటిన మొక్కలు, స్వచ్ఛ కార్యకర్తలు శుభ్రపరచిన ప్రాంతాలను పరిశీలించారు. పద్మావతి హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా నిర్మించిన భూగర్భ డ్రెయినేజీని పరిశీలించారు. చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ పద్మావతి, కార్యదర్శి ప్రసాద్, ఉపసర్పంచ్ నాని, డాక్టర్ గోపాలకృష్ణయ్య, ధనలక్ష్మి, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృంద ప్రముఖుడు వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగులవారిపాలెం రోడ్డులో భూగర్భ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర మిషన్ బృంద సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు





సేంద్రియంతోనే... పల్లెకు వెలుగులు

● ముగిసిన రాష్ట్రస్థాయి ఎక్స్‌పో

ఉత్పత్తిదారులు, వినియోగదారులు, కొనుగోలుదారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సేంద్రియ, నర్సరీ రంగాలను నమ్ముకున్న వారికి వెన్నుదన్నుగా నిలవాలన్న లక్ష్యంతో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో శుక్రవారం ముగిసింది.

ఉద్యానవనశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ), ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐఐసీవోఏ)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎక్స్‌పోను తిలకించడానికి ఆఖరిరోజు కూడా జనం పోటెత్తారు.

పండ్లతోటల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కూరగాయల పెంపకం దారులు, కొనుగోలుదారుల సమావేశాలు నిర్వహించారు. ఉద్యాన వన శాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి, సీఐఐ విజయవాడ బాధ్యుడు జి.వెంకటేశ్వరరావు, ఐసీసీఓఏ ఈడి మనోజ్‌కుమార్ మీనన్, మైక్రో ఇరిగేషన్ పథకం ఏపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యప్రకాశరావు, డిడిహెచ్‌లు, ఏడీహెచ్‌లు ఎక్స్‌పోను పర్యవేక్షించారు. ఈ ప్రదర్శన ఆరోగ్యంపై అవగాహన పెంచేలా ఉన్నదని పలువురు అభిప్రాయపడ్డారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

మట్టిలో జీవ ప్రక్రియను ప్రోత్సహించడమే సేంద్రియం



సేంద్రియ వ్యవసాయంలో సహజ పురుగు మందులు, జీవ ఎరువులు వాడాలి. జీవ ప్రక్రియను ప్రోత్సహించడం ద్వారా మట్టి నాణ్యతను పరిరక్షించాలి. భూమిలోని సూక్ష్మజీవులను ఉపయోగించి పంటకు పరోక్ష పోషకాలను అందించాలి. లెగ్యూమ్ క్రాప్స్ ఉపయోగించి నేలలో నత్రజనిని స్థిరీకరించాలి.

డాక్టర్ డి.సత్యనారాయణరెడ్డి,
విశ్రాంత శాస్త్రవేత్త, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

గార్డెనింగ్ అంటే ప్రాణం



గార్డెనింగ్ అంటే ప్రాణం. బోన్సాయ్ మొక్కల పెంపకంలో పని ఒత్తిడి మర్చిపోతాను. ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ (ఐఏఎస్) కడప, ఖమ్మం కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో బోన్సాయ్ మొక్కల పెంపకంపై ఆసక్తి ఏర్పడింది. హైదరాబాద్‌లో బోన్సాయి స్పెషలిస్ట్ మధుసూదనరెడ్డి వద్ద బోన్సాయ్ ఆర్ట్‌పై శిక్షణ తీసుకుని పెంచుతున్నా. హైదరాబాద్, బెంగళూరు నర్సరీల నుంచి బోన్సాయ్‌లను చిన్నవిగా ఉండగానే తీసుకువస్తాను. ప్రస్తుతం నా వద్ద 66 రకాల బోన్సాయ్ మొక్కలు ఉన్నాయి.

అమృతకుమార్, బోన్సాయి స్పెషలిస్ట్

సాంకేతికతతో నాణ్యత సాధించా



టెక్సాస్ విశ్వవిద్యాలయంలో బిజినెస్ టెక్నాలజీలో డాక్టరేట్ చేశాను. మా కుటుంబంలో మూడవ తరం రైతును కావడంతో మామిడిలో నాణ్యతకు సాంకేతిత వినియోగించి గత ఏడాది ఎగుమతి చేశాను. మన ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉంటే మంచి లాభాలు వస్తాయి.

డాక్టర్ బి.శ్రీహర్ష, సేంద్రియ మామిడి రైతు, విజయవాడ

మిరప, కోకో, ఆయిల్‌పామ్‌లో ప్రథమ స్థానం మనదే



సంప్రదాయ పంట పొలాలను సేంద్రియ వ్యవసాయానికి మార్చిడి చేసుకుని తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, నూనెగింజల వంటి పంటలు పండిస్తే రెండింతల ఆదాయం పొందవచ్చు. చిన్న నర్సరీల ఏర్పాటుకు యూనిట్ ధరను రూ.15 లక్షలుగా నిర్ణయించి రైతులకు 40 శాతం సబ్సిడీపై ఎం.ఐ.డి.హెచ్ ద్వారా ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోంది. మిరప, కోకో, ఆయిల్‌పామ్, బొప్పాయి, టమోటా ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. జీడిమామిడి, బత్తాయి ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. సేంద్రీయ, నర్సరీల్లో దేశంలో ప్రథమస్థానంలోకి వెళ్లే అవకాశం మన రాష్ట్రానికి ఉంది.

డి.ధర్మజ, ఉప సంచాలకుడు, ఉద్యాన వన శాఖ

సేంద్రియంతో భూసారం పెరిగింది.



నాలుగేళ్లుగా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాం. మొత్తం 15 మంది కలసి వచ్చాం. సేంద్రియ సాగుతో భూసారం పెరిగింది. మామిడిలో అంతర్ పంటగా కూరగాయలు, ఆకుకూరలు, దోస, సొర, బీర పండిస్తాం. రక్షణ పంటగా మొక్కజొన్న వేస్తున్నాం. నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి ఫ్యాక్టరీల వారే మా పొలాల్లోకి వచ్చి కొనుక్కువెళ్లేవారు. గత ఏడాది నుంచి వారు రావడంలేదు. మేమే స్టాల్స్ పెట్టి అమ్మేస్తున్నాం.

డి.ప్రసాద్, సేంద్రియ రైతు, శ్రీకాంత్ కాలనీ, నెల్లూరు జిల్లా

ఆహార భద్రతకు ఏకైక మార్గం



క్రిమి సంహారక మందులు వాడకూడని స్థాయిలో వాడుతున్నాం. అందరి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. సేంద్రీయ ఉత్పత్తులపై రోజురోజుకీ అవగాహన పెరుగుతోంది. ఆహార భద్రత సాధించడానికి ఇంత కంటే మార్గం లేదు.

యు.సుధ, సహాయ సంచాలకురాలు, ఉద్యాన వన శాఖ

ఉన్న వనరులతోనే భూసారం పెంచాలి.



సేంద్రియ సాగు చేపట్టే రైతులు తమకు అందుబాటులో ఉండే బయోమాస్, పంట అవశేషాలు, పశువుల ఎరువు వంటి వనరులను నేల సారం పెంచడానికి వాడాలి. వృక్ష కషాయాలు, సూక్ష్మజీవ కీటక నాశనులను వాడి చీడ, పీడలు, తెగుళ్ల నుంచి పంటలను రక్షించుకోవాలి. రైతు తన ఉత్పత్తులను విదేశీ మార్కెట్‌లకు ఎగుమతి చేయాలంటే సేంద్రీయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకోవాలి.

సి హెచ్.రోజాచంద్, రిసోర్స్ పర్సన్,
ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్

పర్యావరణాన్ని పరిరక్షించే మొక్కలు పెంచుకోవాలి



గుంటూరు ఎన్టీఆర్ మానససరోవర్ పార్క్‌ను మేమే అభివృద్ధి చేశాం. ప్రతి ఒక్కరూ ఇంటిలో పర్యావరణాన్ని పరిరక్షించే ఆక్సిజన్ ప్లాంట్ వంటి వాటిని పెంచుకోవాలి. అమరావతిలో గ్రీనరీని పెంచడానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలసి పనిచేస్తున్నాం. ప్రతి పట్టణంలోనూ డివైడర్లలో ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పెంచే మొక్కలు ఏర్పాటు చేస్తున్నాం. చెట్లను తొలగించాల్సిన పరిస్థితిలో వాటిని వేరే ప్రదేశంలో నాటే ఏర్పాటు చేయడానికి సరికొత్త సాంకేతిక విధానాలను తీసుకొచ్చాం.



ఎస్.వెంకట్, ఏఈ, ఏపీ అర్బన్, గ్రీనిఫికేషన్ ప్రాజెక్ట్

● నేడు ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం

చిత్రం..! మధురం



గడిచిన కాలానికి సజీవ సాక్ష్యాలు.. జీవిత కాలపు మధుర స్మృతులు ఛాయా చిత్రాలు. ప్రతి ఛాయా చిత్రం వెనుకా ఓ జ్ఞాపకం, ఓ కథ, ఓ అనుభూతి దాగుంటుంది. ఆ అనుభూతులను కెమెరాలో బంధించి, వాటిని పదిలంగా దాచుకుని, తనివితీరా వీక్షించుకునే గొప్ప అవకాశం మనకు ఉంది. దీని వెనుక ఎందరి కృషో దాగి ఉంది. శనివారం ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం సందర్భంగా ఫొటో కథాకమామిషు తెలుసుకుందాం.


World Photography Day

విజయవాడ కల్చరల్







ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని ప్రతి ఏడాదీ ఆగస్టు 19న జరుపుకుంటారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం డాగర్రైప్ ఆవిష్కరణ నుంచి ఉద్భవించింది. 1837లో నిసిఫోరీ నిప్సీ, లూయిస్ డగురైల ద్వారా ఫొటోగ్రాఫిక్ ప్రక్రియ అభివృద్ధి చెందింది. జనవరి 9, 1839న, ఫ్రెంచ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ డగారోటైప్ ప్రక్రియను ప్రకటించింది. కొన్ని నెలల తరువాత, ఆగస్టు 19, 1839న ఫ్రెంచ్ ప్రభుత్వం దీని పేటెంట్లను కొనుగోలు చేసి ఈ ఆవిష్కరణను 'ప్రపంచానికి ఉచిత' బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించింది.

● విడదీయరాని బంధం..

విజ్ఞాన, వినోద రంగాలలోనే కాక, మానవ జీవితాలనూ ఛాయా చిత్రం ఎంతో ప్రభావితం చేస్తుంది. ఇప్పుడు ఎంతో అధునాతన కెమెరాలు వచ్చాయి. ప్రతి సెల్‌ఫోన్ కెమెరాను కలిగి ఉండేంతగా ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. జ్ఞాపకాలను పదిలపరిచే చాయాచిత్రం, జీవితాల్లో విడదీయరాని బంధంగా మారింది. దూరంగా ఉన్నా, దూరమైన వారిని దగ్గరగా చూపుతూ, రూపాలకు ప్రతిరూపంగా ఉంది.

● తొలి కెమెరాల ఫొటోగ్రఫీ..

- 19వ శతాబ్దం ప్రారంభంలో కెమెరా వాడుకలోకి వచ్చింది. 1820లలో రసాయనిక ఫొటోగ్రఫీతో ఇది మొదలైంది. ఫ్రెంచి ఆవిష్కర్త నిసేఫోర్ నీప్సే 1822లో మొట్టమొదటి శాశ్వత చిత్రాన్ని ముద్రించిన తరువాత దానిని డూప్లికేట్ చేసే ప్రక్రియలో అది చెడిపోయింది. 1825లో తిరిగి ప్రయత్నించి సఫలీకృతుడయ్యాడు. తన కెమెరా అబ్స్క్యూరాతో మొట్టమొదటి శాశ్వత ఫొటోగ్రాఫ్ 'వ్యూ ఫ్రంది విండో ఎట్ లే గ్రాస్' 1826లో సృష్టించారు. తన ఫొటోలు ఎక్స్‌పోజర్‌కు ఎనిమిది గంటల సమయం తీసుకోవడంతో వేరే ప్రక్రియ కోసం ఈయన చాలా కృషి చేశాడు.
- 1816లో జోహాన్ హెన్రిచ్ షుల్జే సిల్వర్, సుద్దల కలయిక కాంతికి బహిర్గతమైతే నల్లగా మారుతోందని కనుగొన్న విషయం తెలుసుకొని నీప్సే లూయిస్ డాగురెతో కలిసి సిల్వర్ కాంపౌండ్‌లపై ప్రయోగాలు మొదలు పెట్టారు. నీప్సే 1833లో మరణించినప్పటికీ, డాగురె తన ప్రయోగాలని కొనసాగించి, 1837లో డాగురోటైప్‌ను కనుగొన్నాడు. 1832 నాటికి హెర్కుల్స్ ఫ్లోరెన్స్ బ్రెజిల్లో ఇంచుమించు ఇదే ప్రక్రియను కొనుగొన్నాడు. 1835లో ల్యాకోక్ అబ్బేలోని ఓరియల్ కిటికీని ఇప్పటి వరకు తెలిసిన అతి పురాతనమైన నెగటివ్‌గా గుర్తించారు. ఆధునిక పద్ధతులపై జాన్ హర్షల్ చాలా కృషి చేశాడు. ఇప్పుడు బ్లూ-ప్రింట్‌గా వ్యవహరించే సయనోటైప్ పద్ధతిని కనుగొన్నాడు. ఫొటోగ్రఫీ, నెగటివ్, పాటిజివ్ పదాలని మొట్టమొదటిసారిగా ఉపయోగించాడు. 1819లో సోడియం థయోసల్ఫేట్ సిల్వర్ హాలైడ్‌లని కరిగించే ద్రావణిగా గుర్తించి, ఇది ఫొటోలను స్థిరీకరించి, మన్నగలిగేలా చేస్తుందని 1839లో టాల్బట్, డాగురెలకి సమాచారమందించాడు. 1839లో మొదటి గ్లాస్ నెగటివ్‌ని తయారు చేశారు. మార్చి 1851లో ఫ్రెడరిక్ స్కాట్ ఆర్చర్ ద కెమిస్ట్ అనే పత్రికలో వెట్‌ప్లేట్ కొల్లాడియన్ ప్రక్రియని ప్రచురించారు. 1852, 1860లలో డ్రైప్లేట్‌లు కనుగొనే వరకు ఈ ప్రక్రియని చాలా విరివిగా ఉపయోగించేవారు. కొలాడియన్ ప్రక్రియ మూడు ఉపసమితులు కలిగి ఉంటుంది. ఆంబ్రోటైప్ (గాజుపై పాజిటివ్ చిత్రం), ఫెర్రోటైప్ లేదా టిన్‌టైపు (లోహంపై పాజిటివ్ చిత్రం) అల్బుమెన్ లేదా సాల్ట్ పేపర్‌పై నెగటివ్ చిత్రం. 19వ శతాబ్దంలో ఫొటోగ్రఫిక్ గ్లాస్ ప్లేట్‌లపైన, ముద్రణలో చాలా అభివృద్ధి జరిగింది. 1884 జార్జ్ ఈస్ట్మన్ ఫొటో గ్రఫిక్ ప్లేట్‌ల స్థానే ఫిలింను ఉపయోగించే సాంకేతికతని కనుగొన్నారు. 1908లో గాబ్రియల్ లిప్మన్ వ్యతీకరణ పద్ధతి ద్వారా ఫొటోలలో రంగులను పునరుత్పత్తి చేయగల లిప్మన్ ప్లేట్‌ను కనుగొన్నందుకుగాను, భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతిని అందుకున్నారు.


బోదెలో పడి యువకుడి మృతి

మచిలీ పట్నం-టౌన్ : ప్రమాదవశాత్తు మోటారు సైకిలుపై వెళ్తూ ఒక యువకుడు బోదెలో పడి మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం ప్రకారం పెడనకు చెందిన కోన నారాయణ రావు (24) పెడన నుంచి గురువారం రాత్రి మోటారు సైకిలుపై హౌసింగ్ బోర్డు కాలనీకి వస్తూ చిట్టిపాలెం బోదెలో జారిపడి మృతి చెందాడు. శుక్రవారం ఉదయం నారా యణరావు మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు అవివాహితుడు. పెడనలో సీటు కవర్లు కుట్టుకుంటూ జీవిస్తున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి

● మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-రూరల్ : ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జన్మభూమి కమిటీలు రద్దు అయినందున ఈనెల 25లోగా గ్రామాల్లో కమిటీలు వేయాలన్నారు. సెప్టెంబర్ 3నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించి, పార్టీకి, ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు అందించే సంక్షేమ పథకాల తీరులో ఇబ్బందులు వుంటే వెంటనే పరిష్కరించాలన్నారు.

అధికారులు పట్టించు కోకపోతే మా దృష్టికి తీసుకురావాలన్నారు. మండ లంలో 34 గ్రామ పంచాయతీలు వుండగా, రెండు గ్రామాలకు కలిపి ఒక ఇన్‌చార్జిని నియమించి పేర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆకుమర్రు లాకుల వద్ద వంతుల వారీ విధానం వేయడంతో చివరి భూములకు సాగునీరు అందడంలేదని కాలువ గ్రామాల నాయకులు తెలిపారు. కెపిటి పాలెం రైతులు 9 చానల్ ద్వారా నారుమడులకు వెంటనే నీరు విడుదల చేయించాలని కోరారు. మరికొందరు ఎన్టీఆర్ ఇళ్ల నిర్మించుకునే లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు తాత్సరం చేస్తున్నారన్నారు. దీంతో మంత్రి కొల్లు రవీంద్ర తహసీల్దార్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కార మార్గానికి కృషి చేయాలన్నారు. రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కుంచె నాని ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈకార్య క్రమంలో బూరగడ్డ రమేష్‌నాయుడు, జిల్లా ఆసుపత్రి వర్కింగ్ కమిటీ ఛైర్మన్ తలారి సోమశేఖరరావు, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కొనకళ్ళ నాగరాజు, రామదేణు వేణుబాబు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ నరహరిశెట్టి అచ్యుతరావు, ప్రధాన కార్యదర్శి నీలం రామకృష్ణ, మురాల శ్రీకృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కుంచె నాని, తలారి సోమశేఖరావు, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితరులు

ఆర్టీసీకి మెగా ఊరట

కృష్ణా పుష్కర ఖర్చు రూ. 29.50 కోట్లు విడుదల

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)కు మెగా ఊరట. కృష్ణా పుష్కరాలకు ఉచితంగా బస్సులు నడిపినందుకు, తాత్కాలిక బస్‌స్టేషన్ల నిర్మాణం తదితర నిర్వహణ ఖర్చు రూ. 20.50 కోట్ల విడుదలకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వానికి ఆర్టీసీ చెల్లించాల్సిన త్రైమాసిక పన్నుల నుంచి ఈ మొత్తాన్ని మిన హాయించుకునే వెసులుబాటును ఆర్టీసీకి ప్రభుత్వం కల్పించింది. తాము చెల్లించాల్సిన క్వార్టర్లీ ట్యాక్సులను ఈ మొత్తానికి సరిపడా ప్రభుత్వానికి చెల్లించకుండా ఉంటే.. ఆ ప్రయోజనాన్ని ఆర్టీసీ పొందుతుందన్నమాట. కిందటి సంవత్సరం ఇదే నెలలో జరిగిన కృష్ణా పుష్కరాలకు రోడ్డు రవాణా సంస్థ విస్తృత రవాణా ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర యాత్రికులను ఘాట్లకు చేరవేయటానికి విజయవాడ నగరంతో పాటు అమరావతి, గుంటూరు, శ్రీశైలం, కర్నూలు ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పెద్ద ఎత్తున చేరవేసింది. విజయవాడ, అమరావతి, గుంటూరులో అయితే ఉచితంగా ప్రయాణికులను చేరవేసింది. బస్సులను గుత్తంగా పుష్క రాలకు విని యోగించుకున్నందుకుగాను రూ. 17.62 కోట్లను హైర్ చార్జీలుగాను, తాత్కాలిక బస్‌స్టేషన్లు, ఇతర ఏర్పాట్లకు సంబంధించి రూ. 11.88 కోట్లు మొత్తం కలిపి రూ. 29.50 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.

సాగుకు అనుకూలం

● మరో 24 గంటలు వర్షాలు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో మరో 24 గంటల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఈ వర్షాలు సాగుకు ఎంతో సానుకూలంగా ఉన్నాయి. అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల నుంచి చెదురు, మదురు వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో లోటు వర్షపాతాలు నమోదు కాగా, ఆయకట్టు చివరి భూములు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఆ భూములకు ఈ వర్షాలు ఉపశమనం ఇస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచి వర్షపాతాలను పరిశీలించగా, జూన్‌లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కాగా, జులైలో సాధారణ వర్షపాతమే నమోదైంది. ఈ నెలలో 211 మి.మీ సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, దానిలో భాగంగా ఇప్పటికి 128 మి.మీ నమోదు కావాల్సి ఉండగా కేవలం 75 మి.మీ వర్షపాతమే నమోదైంది. జిల్లాలో 34 మండలాల్లో సాధారణ వర్షపాతాలే కొనసాగుతున్నాయి. 10 మండ లాల్లో అధిక వర్షపాతాలు కనిపిస్తుండగా, 5 మండలాల్లో లోటు వర్షపాతాలు దర్శనమిస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఖరీఫ్‌కు సానుకూలంగా మారాయి. ఖరీఫ్‌లో భాగంగా జిల్లాలో 3.30 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 2.71 లక్షల హెక్టార్లలో సాగు పూర్తయింది. దీనిలో అత్యధికంగా వరి (సార్వా) లక్షా 98 వేల హెక్టార్లలో పూర్తి కావడం గమనార్హం. వరి పంట ఖరీఫ్ లక్ష్యం 2.35 లక్షల హెక్టార్లు కాగా, మిగిలిన విస్తీర్ణంలో నాట్లు వేగవంతం కావడానికి ఈ వర్షాలు ఉపకరించనున్నాయి.

8.2 మి.మీ వర్షపాతం

జిల్లాలో శుక్రవారం 8.2 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మండవల్లి మండలంలో 29.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా, బంటుమిల్లిలో 26.4, నాగాయలంకలో 19.8, అవనిగడ్డ 21.0, చల్లపల్లి 18.0, ఘంటసాల 15.8, ముసునూరు 22.6, చాట్రాయి 22.2, తిరువూరు 15.8, కంచికచర్ల 20.4, నందిగామలో 23.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

కలరింగ్.. కవరింగ్!

- ఇంజన్ ఆయిలూ... అనుమానమే..!
- మడ్డి ఆయిల్‌ను ఆదాయంగా మార్చుకుంటున్న మాయగాళ్లు
- భవానీపురం కేంద్రంగా తయారీ

విజయవాడ : పప్పులు, ఉప్పులు, టీ పొడి, అదనపు రుచిని ఇచ్చే నెయ్యిని, ఆరోగ్య ప్రదాయిని అనుకునే డ్రైఫ్రూట్స్‌లోనూ కల్తీని వాటాగా అమ్మేసిన నకిలీ బాబులు ఇంజన్ ఆయిల్‌నూ వదల్లేదు. బహు తక్కువ ధరకు వాడి వదిలేసిన ఆయిల్‌ను కొనుగోలు చేసి తాజా 'కలరింగ్' ఇస్తున్నారు. భవానీపురంలోని దర్గా ప్లాట్ల కేంద్రంగా ఏళ్ల తరబడి కొనసాగుతోంది ఈ నకిలీ ఇంజన్ ఆయిల్ వ్యవహారం. విజయవాడ నగరంలో రోజుల వ్యవధిలో కల్తీ కోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడంతో వినియోగదారులు సర్వాత్రా ఆందోళన చెందుతున్నారు. అసలు సరుకుపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 24 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో 12 లక్షల వరకు ద్విచక్ర వాహనాలు ఉండగా, వాటిలో ఎనిమిది లక్షల వరకు విజయవాడ నగరంలో తిరుగుతున్నాయి. సాధారణంగా వాహనం రెండు వేల కిలోమీటర్లు తిరిగిన తర్వాత ఆయిల్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. నగ రంలోని ఎన్ని ల్యూబ్రికెంట్ షాపుల్లో అసలు ఇంజన్ ఆయిల్, గ్రీజు అమ్ము తున్నారో తెలియని గందరగోళంలో వాహనదారులు ఉన్నారు. ఇంజన్ ఆయిల్‌ను మాత్రమే కాకుండా, నకిలీ గ్రీజునూ వాహన దారులకు పులిమేస్తున్నారు. విజయవాడలో మోటారు రంగానికి ఆటోనగర్‌కు పెట్టింది పేరు. ఇక్కడ భారీ వాహనాల బాడీల తయారీతోపాటు మరమ్మతులు జరుగుతుంటారు. మోటారు రంగంలో గుంటూరుకూ ఇదే పేరుంది. ఆటోనగర్, కొండపల్లి, గుంటూరు షెడ్ల నుంచి ఆయా వాహనాల్లో నుంచి తీసేసిన మడ్డి ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. లీటరుకు రూ.40 చొప్పున చెల్లించి భారీ మొత్తంలో వృథా ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. దానికి రంగులు కలిపి, నయా ప్యాకింగ్‌లు చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సరుకుతోసహా దొరికిపోయిన వెంకటరెడ్డి, రామకృష్ణా, తిరుపతిరెడ్డిలు ఈ నకిలీ సరుకును తూర్పు, పశ్చిమ గోదావరి, ఒంగోలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు సరఫరా చేశారని విచారణలో తేలింది.

ఈ ప్రాంతాలకే కాకుండా కృష్ణా, గుంటూరు జిల్లాలకూ ఈ మాయదారి సరుకును సరఫరా చేశారని తెలుస్తోంది. నకిలీ ఇంజన్ ఆయిల్, గ్రీజును మార్కెట్లోకి దింపిన ఈ ముగ్గురు మాయగాళ్లు భారీ ఆదాయాన్ని ఆర్జించారు. నకిలీ వ్యవహారం గుట్టుగా చేయడానికే నిందితులు భవానీపురంలోని దర్గా ప్లాట్లను ఎంచుకున్నారు. పోలీసులు దాడి చేసిన సమయంలోనే రూ.3.50 లక్షల విలువ గల సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే వరుసగా కల్తీ సరుకులతో కంగు తిన్న వినియోగదారులకు ఈ నకిలీ ఇంజన్ ఆయిల్ వ్యవహారం పెద్ద షాక్ అని చెప్పాలి.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........
2. SGNI ▶..........
3. FTLI ▶..........
4. CPYO ▶..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........
2. వేశంమాస ▶..........
3. కాగారారం ▶..........
4. వాదేయంల ▶..........


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



స్మైల్ ప్లీజ్

World Photography Day





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- ❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- ❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?


రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.

టీచర్ : !!!!!!!!!



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

పామర్రులోని రెండు రైస్‌మిల్లులపై పౌరసరఫరాల శాఖ దాడులు

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

పామర్రు: పామర్రులోని రెండు రైస్ మిల్లులపై పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులు జరిపి 80 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.నాగేశ్వరరావు, విజయవాడ పీడీఎస్ ఎఎస్ఓ ఉదయ భాస్కర్, నూజివీడు ఏఎస్ఓ ప్రసాదరావు, విజయవాడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పరాశరం ఆధ్వర్యంలో స్థానిక అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. పామర్రు ఆంధ్రా బ్యాంక్ వీధిలోని రైస్ మిల్లుపై దాడి చేసి నిల్వ ఉంచిన 54 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రికార్డుల్లో వీటికి సంబంధించిన వివరాలు లేకపోవడంతో రేషన్ బియ్యంగా ధ్రువీకరిస్తూ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. బియ్యాన్ని స్థానికంగా ఉన్న వేరొక రైస్ మిల్లుకు భద్రపరచే నిమిత్తం అప్పగించారు. అనంతరం గుడివాడ రోడ్‌లో పాత వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఉన్న రైస్ మిల్లుపై దాడి చేసి, 26 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, వేరొక రైస్ మిల్లుకు అప్పగించారు. ఈ రెండు మిల్లుల నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో తహసీల్దారు ఎం.పద్మాకుమారి, పీడీఎస్ డీటీ వెంకట్రావు, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు కొల్లు రామారావు, లంకా మీనా, శివకుమార్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లులో బియ్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ నాగేశ్వరరావు

పూర్తి సమాచారం మేరకే దాడులు

ఈ రెండు రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు తమకు పూర్తి సమాచారం అందడంతో దాడులు చేసినట్లు డీఎస్ఓ జి.నాగేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. మిల్లుల్లో ధాన్యం నిల్వలున్నా అవి రైతులకు సంబంధించినందున వాటి గురించి తాము పట్టించుకోలేదన్నారు. రికార్డుల్లో నమోదు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచితే వాటిని రేషన్ బియ్యంగానే గుర్తించి కేసు నమోదు చేశామని, జేసీ కోర్టులో దాఖలు పరుస్తామని తెలిపారు. కాగా, పామర్రులో దాడుల అనంతరం గుడ్లవల్లేరు, పెదపారుపూడిలోని రెండు రైస్ మిల్లులపై దాడులు చేసినట్లు డీఎస్ఓ తెలిపారు. అయితే ఈ రెండు మిల్లుల్లో అనుమానాస్పద బియ్యం నిల్వలు లేవన్నారు. రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న వారిపై తాము జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచామని, దాడులు నిరంతరం కొనసాగిస్తామన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

నూజివీడురూరల్: నూజివీడు మండలం పాతరావిచర్ల గ్రామంలో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. శుక్రవారం ఉదయం వృద్ధుని మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్థులు, పంచాయతీ కార్యదర్శి మురహరి నూజివీడు రూరల్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. గత నెలరోజులుగా వృద్ధుడు గ్రామంలో బిక్షాటన చేస్తున్నాడని, అతడి ఊరు, పేరు తెలియదని గ్రామస్థులు చెప్పారు. మృతదేహానికి గ్రామస్థులు, హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యుల సహకారంతో సర్పంచ్ తులిమెల్లి సంజీవరావు దహన సంస్కారాలు నిర్వహించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.



వృద్ధుడి మృతదేహం



దాడుల్లో స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు, నిందితుడితో సీఐ శ్రీనివాస్

అక్రమ మద్యం విక్రేతలు ఇద్దరి అరెస్టు

నూజివీడు రూరల్: నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు జరిపి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని మూడు కేసులు నమోదు చేసినట్టు నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. నిందితుల నుంచి 15 మద్యం సీసాలు, మద్యం తరలించేందుకు ఉపయోగిస్తున్న టీవీఎస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నూజివీడు మండలం తుక్కులూరు గ్రామానికి చెందిన పల్లెపాం జయమోహన్‌రావు, ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామానికి చెందాన దాసరి యిర్మియాను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై ఎం.దుర్గాప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు. నిందితులను తహసీల్దారు ఎదుట బైండోవర్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న జ్యోతి, స్వాతి

తల్లీ కూతురు ఆత్మహత్య

మైలవరం సుగాలి తండాలో విషాదం

మైలవరం: పట్టణ పరిధిలోని సుగాలి తండాలో శుక్రవారం సాయంత్రం తల్లీకూతురు ఉరేసుకుని మృతిచెందారు. బాదావతు జ్యోతి (48), కూతురు స్వాతి (21) తండాలో నివాసం ఉంటున్నారు. వీరు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మూడు నెలల క్రితం ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం యువకుడితో స్వాతి వివాహం జరిగిందని బంధువులు పేర్కొన్నారు. కుటుంబ తగాదాల నేపథ్యంలో తల్లీ కూతుళ్లు ఇంట్లోని రెండు గదుల్లో సీలింగ్ ఫ్యానులకు ఒకేసారి ఉరివేసుకున్నారు. వారి ఆత్మహత్యకు సరైన కారణాలు తెలియరాలేదు. మైలవరం సీఐ రామచంద్రరావు, ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేయనున్నట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు. తల్లీకూతురు ఒకేసారి ఉరివేసుకుని మృతిచెందడంతో మైలవరం తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి.

కాలువలో మృతదేహం

తోట్లవల్లూరు: మండలంలోని చాగంటిపాడు వద్ద కేఈబీ కెనాల్‌లో శుక్రవారం వ్యక్తి మృతదేహం లభ్యమయింది. విజయవాడ శిఖామణి సెంటర్‌కు చెందిన టి.శ్రీనివాస్ మృతదేహంగా గుర్తించారు. ఈ నెల 16 రాత్రి శ్రీనివాస్ విజయవాడలో కాలువలో దూకి గల్లంతయ్యాడు. మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులకు అప్పగించారు.

దాడి కేసులో నిందితుడికి ఏడాది జైలు

అవనిగడ్డ: చల్లపల్లి మండలం కొత్తమాజేరు రామాలయం వద్ద పురాణ ప్రవచనం చేసేందుకు వచ్చిన ఆధ్యాత్మికవేత్తపై దాడి చేసిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష, రూ.1,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల సాధారణ జైలు శిక్ష విధిస్తూ స్థానిక ఏజేఎఫ్‌సీఎం హెచ్.అమర రంగేశ్వరరావు శుక్రవారం తీర్పు చెప్పారు. 2015 ఏప్రిల్ 5న రాత్రి 7.30 గంటల సమయంలో ఈమాని వెంకట నాంచారయ్య పురాణ ప్రవచనం చేసేందుకు రామాలయం వద్దకు రాగా, భోగిరెడ్డిపల్లికి చెందిన యన్నం వెంకటేశ్వరరావు అలియాస్ వెంకన్న తన చేతిలో ఉన్న మంచం పట్టితో ఆయనపై దాడి చేసి గాయపర్చాడు. గ్రామస్థులు అడ్డుకుని గాయపడిన నాంచారయ్యను ఆసుపత్రికి తరలించగా, అప్పటి ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేశారు. కోర్టు విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావటంతో పై విధంగా తీర్పుచెప్పారు.

చోరీ కేసులో రెండు నెలల జైలు

అవనిగడ్డ: చల్లపల్లి మండలం మేకావారిపాలెం గ్రామానికి చెందిన మేకా శివయ్య ఇంట్లో చోరీ చేసినట్లు నేరం అంగీకరించిన వ్యక్తికి స్థానిక ఏజేఎఫ్‌సీఎం అమర రంగేశ్వరరావు రెండు నెలల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పుచెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి 27న మేకా శివయ్య భార్యతో కలసి ఢిల్లీలో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్లిన సమయంలో భోగిరెడ్డిపల్లికి చెందిన కోన నాగమల్లేశ్వరరావు అలియాస్ రవి చోరీకి పాల్పడ్డాడు. కోర్టు విచారణలో అతడు నేరం అంగీకరించాడు. దీంతో న్యాయమూర్తి నిందితుడికి రెండు నెలల జైలు, రూ.5 వేల జరిమానా, జరిమానా చెల్లించకపోతే వారంరోజులు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

మట్టి అక్రమ తవ్వకాలను పరిశీలించిన అధికారులు

లంకపల్లిలంక (పమిడిముక్కల): పమిడిముక్కల మండలం లంకపల్లిలంకలో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తవ్వారని తహసీల్దారు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఏసీపీ విజయభాస్కర్ ఆధ్వర్యంలో అధికారులు మట్టి తవ్వకాలను పరిశీలించారు. లంకపల్లిలంకలో కొందరు అక్రమంగా వేలాది క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారని స్థానికులు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజుల క్రితం లంకపల్లి ఇసుకరీచ్‌ని పరిశీలించేందుకు మండల తహసీల్దారు జి.విక్టర్‌బాబు సిబ్బందితో వెళ్లారు. నదీ గర్భంలో లంకభూములను అక్రమంగా తవ్వారని, ముందు అటువంటి వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవా స్థానికులు ఫిర్యాదు చేయటంతో తహసీల్దారు లంకపల్లిలంకలో పర్యటించారు. అక్కడ ఎటువంటి అనుమతి లేకుండా మూడు మీటర్లకు పైగా లోతున మట్టిని తవ్విన పొలాలను పరిశీలించారు. స్థానిక సర్వేయర్‌చే కొలతలు తీయించి లక్షల క్యూబిక్ మీటర్ల మేరకు మట్టిని తవ్వినట్టు గుర్తించారు. సర్వే నెంబర్లు 40, 41, 42, 43 తదితర భూములకు చెందిన 15.41 ఎకరాల్లో మట్టిని తవ్వినట్టు లెక్కలు తేల్చారు. ఇక్కడే గట్టుపై ఒక రేకులషెడ్ వేశారు. దానికి మెరక కోసం కొంత మట్టిని ఉపయోగించారు. సర్వేయర్ తీసిన కొలతల మేరకు 1,64,997 క్యూబిక్ మీటర్ల మేరకు మట్టిని తవ్వారని, రేకులషెడ్ మెరకకు 425 క్యూబిక్ మీటర్ల మేరకు మట్టిని వేయగా ఇంకా 1,64,572 క్యూబిక్ మీటర్ల మట్టి మాయమైంది. ఈ మట్టిని ఎక్కడకు తోలారు, ఎంతకు అమ్మారు అనేదానిపై ఆరా తీసేపనిలో రెవెన్యూ అధికారులున్నారు. నదీ గర్భంలో ఉన్న పొలాల్లో మట్టిని తవ్వాలంటే తప్పనిసరిగా రివర్ కన్జర్వేటర్, మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి అనుమతి పొందాలి. ఎటువంటి అనుమతి లేకుండా మట్టిని తవ్విన లంకపల్లికి చెందిన ఘంటా సురేష్, మరి కొందరు రైతులపై తహసీల్దారు విక్టర్‌బాబు గురువారం రాత్రి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీపీ విజయభాస్కర్, ఉయ్యూరు సీఐ సత్యనారాయణ, పమిడిముక్కల, తోట్లవల్లూరు ఎస్సైలు ఎస్. రమేష్‌కుమార్, కె.వి.వి.ఆర్.ఆర్.వి.ప్రసాదు, మైనింగ్ ఏడీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దారు విక్టర్‌బాబు, ఆర్ఐ పద్మజ, సర్వేయర్ హుమాయూన్‌బేగ్, వీఆర్వో శ్రీనివాస్ శుక్రవారం వెళ్లి పరిశీలించారు. విచారణ చేస్తున్నామని ఏసీపీ తెలిపారు.



లంకపల్లిలంకలో మట్టి అక్రమ తవ్వకం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ విజయభాస్కర్, తహసీల్దారు విక్టర్‌బాబు

పక్కపొలాలకు ముప్పు

పక్కనున్న పొలాల గట్టు వరకు మట్టిని దాదాపు మూడు మీటర్ల లోతులో తవ్వకం జరపటం వలన వరదలు వచ్చినప్పుడు పంట చేలు కోతకు గురై అపార నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు. వరద డైరెక్షన్ మారటం వలన ఉధృతి ప్రధాన కట్టకు తగులుతుందని తహసీల్దారు అన్నారు. సర్వేయర్‌తో పూర్తి స్థాయిలో కొలతలు తీయిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆర్డీవోకు దీనిపై వివరించామన్నారు. రివర్ కన్జర్వేటర్ ఏఇ, ఇతర అధికారులు సంఘటనా స్థలానికి రానున్నట్టు చెప్పారు. వాల్టా చట్టం కింద అనుమతి తీసికొని తొలగించాల్సిన తుమ్మ చెట్లను అక్రమంగా తొలగించారని తెలిపారు.

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: యాక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద ఎంఇ/ ఎంటెక్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డెవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింద కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) దుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటినా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫీ' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?



ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప
21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియా బి) మలేరియా
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియా
సి) ఫైలేరియా డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కువ బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'పెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) దుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంద్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?



ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ
47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. ఐటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్)** కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

'ఈ - పోస్'తోనే ఎరువులు విక్రయించాలి

వ్యవసాయాధికారి జోగేంద్రప్రసాద్

మచిలీపట్నం-రూరల్: డీలర్లు తప్పనిసరిగా ఈ - పోస్ ద్వారానే ఎరువుల వ్యాపారాన్ని నిర్వహించాలని పెడన మండల వ్యవసాయాధికారి జోగేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో జరిగిన ఎరువుల డీలర్లు, పీఏసీఎస్ సంఘ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు, పెడన, మచిలీపట్నం పరిధిలోని డీలర్లు, సహకార సంఘాల్లో ఎరువుల వ్యాపారాన్ని విధిగా ఈ - పోస్ ద్వారా చేయాలని తెలిపారు. టెక్నికల్ సమస్యలు లేకుండా 4జీ సిమ్‌లు ఉపయోగించాలన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎరువుల సరఫరాకు సంబంధించిన ట్రాక్ చలానా, ఇన్వాయిస్, డెలివరీ చలాన్లు నమోదు చేసుకుని ఖచ్చితమైన రికార్డులు వ్యాపారుల వద్ద ఉండాలన్నారు. తనిఖీకి వచ్చినప్పుడు ఏ చిన్న లోపం ఉన్నా లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఏవో గీతాదేవి, ఏవో శాంత, ఏఈవో రెడ్డి ప్రసాద్, చిత్తరంజన్, ఎంపిఈవోలు పాల్గొన్నారు.



డీలర్లు, పీఏసీఎస్ సంఘ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి జోగేంద్రప్రసాద్, చిత్రంలో ఏవోలు గీతాదేవి, శాంత



బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న యెర్నేని సీతాదేవి, చిత్రంలో జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, తదితరులు

కేంద్ర పథకాలపై ప్రచారం చేయాలి

మచిలీపట్నం-రూరల్: మహిళా కార్యకర్తలు బీజేపీకి వెన్నెముకలాగ పని చేయాలని మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి అన్నారు. శుక్రవారం చిలకలపూడి గుత్తికొండ రామారత్నం ఆడిటోరియంలో జరిగిన భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సీతాదేవి మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుంచి భారీ స్థాయిలో మహిళా నాయకులు సమావేశంలో పాల్గొనడం పార్టీ బలోపేతానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడటమే కాకుండా ప్రచారం చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ, దేశంలోని ప్రజలందరికీ సమానమైన పరిపాలనను మోది ఒక్కరే అందించగలరన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా పనిచేస్తూ, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్‌గా ఎన్నికైన భోగాది రమాదేవిని ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, దోవారి ధనలక్ష్మి, పంతం గజేంద్ర, కూనపురెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా నాగశాస్త్రుర్లు

మచిలీపట్నం-టౌన్: మచిలీపట్నం పురపాలక సంఘం అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా కె.వి.నాగశాస్త్రుర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చాలాకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. తాడేపల్లిగూడెంలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసరుగా పనిచేస్తున్న నాగశాస్త్రుర్లు పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. గతంలో కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, విశాఖపట్నంలలో పనిచేసిన ఆయన మచిలీపట్నంకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోర్టు రోడ్డు విస్తరణ పనులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.



నాగశాస్త్రుర్లు

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

మచిలీపట్నం-టౌన్: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపుదామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్థానిక బ్రిగేడ్ స్కూల్‌లో శుక్రవారం పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదు ఇవ్వాలంటూ టీచర్లు, విద్యార్థులు సంతకాలు చేశారు. ఈ సంతకాల ఉద్యమాన్ని చైర్మన్ బాబాప్రసాద్ ప్రారంభించారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకతీతంగా పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనజాగృతి సంస్థ కన్వీనర్ సికినం కాళిదాసు, ఆదినారాయణరావు, కౌన్సిలర్ దుర్గారావు, హరనాధ్ తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో పాల్గొన్న చైర్మన్ బాబాప్రసాద్

నేత్రాల సేకరణ

మచిలీపట్నం-టౌన్: బందరు వైస్‌మెన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నేత్రాల సేకరణ కార్యక్రమం జరిగింది. రుస్తుంబాదాలో మృతి చెందిన చిట్టూరి ఆదిపూర్ణ చంద్రరావు నేత్రాలను డా. ఉడత్తు శ్రీనివాసరావు సేకరించారు. సేకరించిన నేత్రాలను సికింద్రాబాద్ వాసన్ ఐ బ్యాంక్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు

మచిలీపట్నం-టౌన్: క్రియేటివ్ మైండ్స్, ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. నిర్మలా హైస్కూల్, నవజీవన్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ ఇకె బాలభాను, సన్ ఫ్లవర్ హైస్కూల్‌లోని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు రోటరీక్లబ్‌లో త్వరలో బహుమతి ప్రదానం చేయనున్నట్టు నిర్వాహకులు కంతేటి శివరావు, శ్రీరామశర్మ తెలిపారు. మంత్రి రవీంద్ర చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు.

ఓపెన్ స్కూల్స్‌లో చేరండి

కో ఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ

మచిలీపట్నం-టౌన్: దూర విద్య విధానంలో ఏపీ స్టేట్ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకోవాలని ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ అన్నారు. స్థానిక వాగ్దేవి కళాశాల దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అక్బర్ అలీ ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్రంలో ఇప్పటికి 7 లక్షల మంది దూరవిద్య ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకున్నారని, వీరిలో 5 లక్షల మంది విద్యావంతులయ్యారన్నారు. జిల్లాలో గత ఏడాది 3,900 మంది చదువుకున్నారని, ఈ ఏడాది 6 వేల మందిని చేర్చుకుంటామన్నారు. జిల్లా కోఆర్డినేటర్ ఎం.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, పాఠశాలల్లో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులు టెన్త్, ఇంటర్ దూర విద్యా కేంద్రాల ద్వారా చదువుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల కోఆర్డినేటర్ జి.ఎస్.బిందు, డైరెక్టర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.



దూర విద్యా కేంద్రం ర్యాలీలో పాల్గొన్న ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్ అక్బర్ అలీ, తదితరులు

రోడ్ల పక్క చెత్త కుప్పలు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో పలుచోట్ల రోడ్డపక్క చెత్త పేరుకుపోతోంది. గొడుగుపేటలో ఏడుగొందుల సందు, ఉమాగారి గుడి సందులో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చెత్త వర్షపు నీటిలో నాని దుర్గంధాన్ని వెదజల్లుతోంది. పారిశుధ్య కార్మికులపై పర్యవేక్షణ కొరవడిందని ప్రజలు అంటున్నారు. గొడుగుపేట గంగానమ్మ గుడి ఏరియాలో చెత్త సక్రమంగా తొలగించడం లేదు. కూడలి ప్రాంతాల్లో చెత్తకుండీలు లేకపోవడంతో రోడ్ల పక్క పోస్తున్నారు. గతంలో డంపర్ బిన్లు ఉండేవి, ఇప్పుడు అవి లేవు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



గొడుగుపేట ఏడు గొందుల వీధిలో..



ఉమాగారి గుడికి వెళ్లే రోడ్డు..



గంగానమ్మ గుడి వద్ద...

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,01,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,900
వెండి (కిలో)	రూ40,300
వెండి (10 గ్రా)	రూ.403

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

రాష్ట్ర స్థాయి పోటీలకు మేడూరు విద్యార్థిని



రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థినితో హెచ్‌ఎం. పీఈటీలు

మేడూరు (పమిడిముక్కల): రాష్ట్ర స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో (పరుగులో) పాల్గొనేందుకు తమ పాఠశాల విద్యార్థిని ఎం. బిందులత ఎంపికైందని మేడూరు వై.వి.ఆర్.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.రోజ్‌మేరి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని రోజ్‌మేరితో పాటు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వై.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ కె.శ్రీనివాసరావు, సర్పంచి గుళ్లపల్లి స్వాతి, ఉపాధ్యాయులు విద్యార్థిని బిందులతను, పీఈటీ అప్పికట్ల రామారావును అభినందించారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో అథ్లెటిక్స్ పోటీల్లో బిందులత పాల్గొంటుందని పీఈటీ రామారావు తెలిపారు.

బందరులో ఇన్‌స్ట్రక్టర్ల ధర్నా 21న



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎస్‌ఏ కాంట్రాక్టు ఉద్యోగులు, సీఐటీయూ నాయకులు

మచిలీపట్నం-టౌన్ : సర్వశిక్షాభియాన్ పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల వేతనాలు పెంచాలంటూ ఇన్‌స్ట్రక్టర్ల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.ఎన్.దేవేంద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పార్టు టైం ఇన్‌స్ట్రక్టర్లకు రూ.20,755 లు వేతనం చెల్లిస్తామని ప్రకటించారన్నారు. అయితే 15 వేలు చెల్లిస్తామని జీవో 151 విడుదల చేశారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21 న బందరు ఎస్‌ఎస్‌ఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘనాయకులు శేషుబాబు, సుజాత, సుభాషిణి, అశోక్, రాజేష్, బాజీ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వర్క్‌షాపుకు ఇద్దరు మహిళా ఎంఈవోలు

మచిలీపట్నం-టౌన్ : విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో సామర్థ్యాల పెంపుదల కోసం నిర్వహించే కార్యక్రమం పై జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వర్క్‌షాపుకు జిల్లా నుంచి ఇద్దరు మహిళా ఎంఈవోలు వెళుతున్నట్టు డీఈవో దేవానందరెడ్డి తెలిపారు. ఈనెల 21 నుంచి 25 వరకు ఢిల్లీలో న్యూపా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వర్క్‌షాపుకు పామర్రు ఎంఈవో విజయలక్ష్మి, ఇబ్రహీంపట్నం ఎంఈవో పుష్పలత హాజరవుతారన్నారు.

పెన్షనర్ల సర్వసభ్య సమావేశం రేపు

అవనిగడ్డ : ఈ నెల 20వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ దివియూనిట్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని దివి యూనిట్ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు ఎస్.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.వి.శ్రీమన్నారాయణ శుక్రవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే సభకు సభాధ్యక్షులుగా దివియూనిట్ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ అధ్యక్షత వహించగా, ప్రత్యేక ఆహ్వానితులుగా గుడివాడ రామస్వామి, ఎం.ఏ.గఫార్, బొప్పన వెంకటసుబ్బారావు, ఎండి.సిలార్, కె.సుబ్రహ్మణ్యంలు పాల్గొంటారని వారు చెప్పారు.

సుబ్బారాయుడిని దర్శించుకున్న సినీ ప్రముఖులు, ఉపసభాపతి



మోపిదేవి: మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని జయజానకి నాయక సినిమా యూనిట్, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకుడు బుద్దు పవన్‌కుమారశర్మ, వేదపండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మల ఆధ్వర్యంలో అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో వారిని సత్కరించారు. సినీ దర్శకుడు బోయపాటి శ్రీను, సినిమా హీరో జగపతిబాబు, గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావులకు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ స్వామి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి సర్పంచ్ కె.పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ రావి రత్నగిరి, పార్టీ నాయకులు, పలువురు అభిమానులు ఉన్నారు.

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులే

ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



అవనిగడ్డ: సమాజంలో గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, అలాంటి వృత్తి కోసం శిక్షణ పొందుతున్న మీరంతా ఉత్తమ భావిభారత పౌరులను తీర్చిదిద్దటం ద్వారా సమాజానికి దిక్సూచిలాంటివారని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రగతి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న డీఎస్సీ అభ్యర్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి సౌకర్యాలు లేవన్న విషయాన్ని మరచి కలలను సాకారం చేసుకోవటానికి కష్టపడాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 5 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు సాధించేందుకు కష్టపడాలన్నారు. కష్టపడి చదివిన వారికి విజయం సోపానమవుతుందని, ఉపాధ్యాయులైన పిదప భావితరాల వారిలో మార్పు తీసుకొచ్చేందుకు మీ కృషి ఎంతో ఉంటుందన్నారు. చెడుమార్గాల వైపు మళ్లకుండా, సమాజానికి కీడు చేసే ఏ తప్పు చేసినా తెలుసుకునే టెక్నాలజీ ప్రస్తుతం అందుబాటులో ఉందని గుర్తు చేశారు. చెడుపనులు చేసిన వారి జీవితం అక్కడితో ముగిసినట్లేనని గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థి దశలో వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి నమ్మకాన్ని మీరు చేసే చిన్నపొరపాటు ద్వారా వమ్ము చేయొద్దన్నారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాసంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను త్రిపాఠి ప్రారంభించారు. ఈ కెమెరాలు నిరంతరం నిఘా పెడతాయని, నేరం చేసిన వారు తప్పించుకోవటం కష్టసాధ్యమన్నారు. సనకా పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఖాదర్‌బాషా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ డీఎస్పీ హరిరాజేంద్రబాబు, సీఐ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మినుము రైతుకు ఊరట

● తలమాడు వైరస్ బాధిత రైతులకు రాయితీ
● జిల్లాలో 25వేల మంది రైతులకు లబ్ధి
● అందనున్న రూ.16.10 కోట్ల పరిహారం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

గడచిన రబీలో సంభవించిన కొత్త వైరస్ అపరాల సాగుపై అమిత ప్రభావం చూపింది. తలమాడు అనే ఈ వైరస్ మినుము రైతులను కోలుకోకుండా చేసింది. ఫలితంగా జిల్లాలో 16 వేల హెక్టార్లకు పైగా పంట దెబ్బతింది. రైతులకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. కృష్ణాతో పాటు గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఈ పరిస్థితి ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నష్టం పై ప్రభుత్వానికి నివేదికలు పంపారు. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడానికి ముందుకొచ్చింది. సంబంధిత రాయితీ నిధులను మంజూరు చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఈనెల 17న ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు విడుదల కాగానే రైతులకు పరిహారం అందనుంది.

ఈ మూడు జిల్లాల్లో 97వేల మంది రైతులు దెబ్బతినగా దాదాపు 69 వేల హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లింది. ఇందుకుగాను 68.67 కోట్ల రాయితీ మంజూరు చేస్తూ ప్రభుత్వం నుంచి వెలువడిన ఉత్తర్వులు మినుము రైతుకు ఊరట కానుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తలమాడు వైరస్ రైతులను దెబ్బ తీయగా రాయితీ మంజూరుతో ప్రభుత్వం ఆదుకునే ప్రయత్నం చేస్తోంది. వర్షాభావ పరిస్థితులు, సాగునీటి సమస్యలు తలెత్తడంతో వరుసగా రెండేళ్లపాటు రైతులు దాళ్వా సాగుకు దూరమైన విషయం తెలిసిందే. దీంతో ప్రత్యామ్నాయంగా దాళ్వాకు బదులు అపరాల సాగు చేశారు. ఈసాగువల్ల కిందటి సంవత్సరం లాభాలు గడించిన మినుము రైతు గడచిన రబీలో నష్టాలను చవి చూశారు. 2015-16 రబీ సీజన్‌లో మినుము సాగులో దిగుబడులు ఆశాజనకంగా ఉండగా ధరలు అధికంగానే వచ్చాయి. 2016-17 రబీలోను అత్యధిక విస్తీర్ణంలో అపరాలు సాగు చేయగా ప్రతికూల పరిస్థితులు చవిచూశారు. వైరస్‌తో పంట నష్టం జరగ్గా మినుము ధర కనీస స్థాయికి తగ్గిపోయింది. అంతకు ముందు ఏడాది బస్తా 15 వేల రూపాయల వరకు అమ్ముడు కాగా గడచిన రబీలో 5 వేలకు పడిపోయింది. దీనికితోడు తలమాడు వైరస్‌తో దిగుబడులు తగ్గిపోవడంతో రైతులకు కష్టాలు, నష్టాలే మిగిలాయి.

రబీలో సంభవించిన నష్టాలు

కారణం	పంట	దెబ్బతిన్న విస్తీర్ణం(హె)	నష్టంఅంచనా	రైతులసంఖ్య
తలమాడువైరస్	మినుము	16097	16.10కోట్లు	24,729
అధికవర్షాలు	మొక్కజొన్న	297	37లక్షలు	723
వడగండ్లవాన	వివిధపంటలు	787	1.16 కోట్లు	1245
మొత్తం		17181	17.63కోట్లు	26697

16 వేల హెక్టార్లలో నష్టం

తలమాడు వైరస్ వల్ల జిల్లాలో గడచిన రబీలో 16 వేల 97 హెక్టార్లలో మినుము పంటకు నష్టం వాటిల్లింది. వైరస్‌తో దెబ్బతిన్న పంటపై వ్యవసాయశాఖ అధికారులు సర్వే నిర్వహించి ఈమేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఈ నివేదికలో బాధిత రైతుల సంఖ్య 24729గా ఉంది. వీరందరికి పెట్టుబడి రాయితీగా 16.10 కోట్ల రూపాయలు అందనున్నాయి. రెండు రోజుల క్రితం రాయితీ మంజూరుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రబీలో నష్టాల బారినపడి ఖరీఫ్‌లో పెట్టుబడుల కోసం దిక్కులు చూస్తున్న తరుణంలో రాయితీ మంజూరు కబురు అన్నదాతలకు ఉపశమనంగా ఉంది. మినుము పంటపై ఆశతో రబీలో ఆ పంట సాగు చేసిన రైతాంగం ఆటుపోటులకు గురయ్యారు. ఒక పక్క తలమాడు వైరస్ మరోపక్క దిగుబడులు తగ్గడంతో పాటు ధర లేక పోవడంతో ఈ పరిస్థితులు తలెత్తాయి. ఇందుకు సంబంధించిన నష్ట పరిహారం (రాయితీ) రైతులకు త్వరితగతిన పంపిణీ చేస్తే ఎంతో మేలు చేసిన వారవుతారనే అభిప్రాయం రైతుల్లో ఉంది.

నష్టాన్ని భర్తీ చేయాలి...

మినుము రైతులను నష్టాల పాలు చేసిన తలమాడు వైరస్ మాదిరిగానే అదే సీజన్‌లో అధిక వర్షాలు, వడగండ్ల వాన అన్నదాతలను కుంగదీశాయి. ఈ ఏడాది మార్చిలో కురిసిన అధిక వర్షాల వల్ల 297 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. ఇందుకుగాను రూ.37 లక్షల మేర నష్టం వాటిల్లింది. అధిక వర్షాలతో మొక్కజొన్న పంట దెబ్బతినడంతో 723 మంది రైతులు బాధితులుగా తేలారు. వారంతా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. మే 1న కురిసిన వడగండ్ల వాన రైతులకు నష్టాన్ని చేకూర్చింది. ఈ వర్షం వల్ల 787 హెక్టార్లలో పంట దెబ్బతినగా కోటి 16 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. బాధిత రైతుల సంఖ్య 1245 గా నివేదికలో పేర్కొన్నారు. సంబంధిత నివేదికలు ప్రభుత్వానికి పంపారు. ఆయా రాయితీలు మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

రాతి క్వారీల్లో నిబంధనల ఉల్లంఘన

● తగిన రక్షణ ఏర్పాట్లు లేవు ● జాతీయ గనుల శాఖ ఉన్నతాధికారులు



రాతి క్వారీలను పరిశీలిస్తున్న జాతీయ గనులశాఖ ఉన్నతాధికారులు

కంచికచర్ల : రాతి క్వారీల్లో ఎక్కువ శాతం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, బ్లాస్టింగ్ సమయంలో తగిన రక్షణ ఏర్పాట్లు లేవని జాతీయ గనుల శాఖ ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. కంచికచర్ల మండలం పరిటాల పరిధిలోని రాతి క్వారీల్లో అక్రమంగా పెద్ద ఎత్తున్న బ్లాస్టింగ్ జరుగుతోందంటూ ఆ గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ విజయకుమార్, డిప్యూటీ డైరెక్టర్లు ముఖేష్‌కుమార్ సిన్హా, ఎ.రాంబాబు, శ్రీనివాసశర్మ శుక్రవారం ఇక్కడకు వచ్చారు. రాతి క్వారీలకు వెళ్లి నిశితంగా పరిశీలించారు. డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో మొత్తం 97 రాతి క్వారీలున్నాయని, ఎక్కువ శాతం వాటిల్లో నిబంధనలు అమలుకావడం లేదని, లీజుదారులు ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు.

బ్లాస్టింగ్‌కు వినియోగించే పేలుడు పదార్థాలను లైసెన్సు కల్గిన ఆథరైజ్డ్ డీలర్ వద్దే తీసుకోవాలన్నారు. క్వారీల్లో బ్లాస్టింగ్‌కు 7.5 మీటర్ల లోతు మాత్రమే తవ్వాలని, ఇక్కడ మాత్రం 20 మీటర్ల లోతుకు పైగా తవ్వుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొండపైకి ఎక్కేందుకు రోప్ (బలమైన తాడు) వినియోగించడం సరికాదని, ఎక్కి, దిగడానికి వీలుగా మెట్ల మాదిరి బెంచీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి క్వారీకి మేనేజర్ ఉండాలని, విచారణలో ఎక్కువ శాతం వారు లేరని తేలిందన్నారు. క్వారీల్లో సరైన రక్షణ లేనందున ఇక్కడి అంశాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. వారి వెంట అసిస్టెంట్ జియాలజిస్టు ఎం.వెంకటరత్నం, సర్వేయర్ శ్రీధర్, ఆర్‌ఐ నాగుల్‌మీరా ఉన్నారు. అధికారులు తనిఖీకి వచ్చారన్న సమాచారం తెలియగానే పరిటాల, నక్కలంపేట సొసైటీల అధ్యక్షుడు మాగంటి వినయ్ భూషణరావు, నెమలపురి అమ్మారావు (గాంధీ), పలువురు వైసీపీ నేతలు అధికారులను కలిశారు.

కూచిపూడి కళాకారులకు
లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డులు

కూచిపూడి : కూచిపూడి నాట్యంలో విశిష్ట సేవలందిస్తున్న ఇద్దరు కూచిపూడి కళాకారులకు హైదరాబాద్‌కు చెందిన శిఖరం ఆర్ట్ థియేటర్స్ సంస్థ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డులు అందించి న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో సత్కరించారు. ప్రముఖ కూచిపూడి కళాకారులు డా.పసుమర్తి విఠల్ ప్రస్తుతం న్యూఢిల్లీలో ఫ్యాకల్టీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ శాఖాధిపతిగా విధులు నిర్వహిస్తుండగా, డాక్టర్ భారతి విఠల్ న్యూఢిల్లీలోని కూచిపూడి కళాకేంద్ర డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు కూచిపూడి నాట్యంలో చేస్తున్న కృషికి శిఖరం ఆర్ట్ థియేటర్స్ సంస్థ రూ.50 వేల నగదు, ప్రశంసాపత్రం, మెమెంటో, దుశ్శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి గోపాలాచారి, జస్టిస్ పి.ఎస్.నారాయణ, శిఖరం ఫౌండర్ కార్యదర్శి జి.కృషలు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న పసుమర్తి విఠల్, భారతి విఠల్



కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు →



తిరుపతమ్మకి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఈవో రఘునాథ్, చైర్మన్ కర్ల వెంకట నారాయణ తదితరులు



తిరుపతమ్మ ఆలయంలో

వరప్రదాయినీ... నమోస్తుతే!



ముదినేపల్లి మండలం సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వరుడి సన్నిధిన ...



రాజరాజేశ్వరిఅమ్మవారి అలంకరణలో నూజివీడు కోటమహిషాసురమర్ధిని



గాజుల అలంకరణలో జగ్గయ్యపేట మహాలక్ష్మీ అమ్మవారు



మచిలీపట్నం శంకర మఠంలో గాయిత్రీదేవి



మహాలక్ష్మిదేవిగా దర్శనమిచ్చిన విస్సన్నపేట దుర్గాదేవి



బందరులో కన్యకా పరమేశ్వరి



ధాన్యలక్ష్మీదేవిగా నందిగామ వాసవీ కన్యకా పరమేశ్వరి

అంగరంగ వైభవంగా స్వర్ణకిరీట అలంకరణోత్సవం

పెడన : పెడన పైడమ్మతల్లి స్వర్ణకిరీట అలంకరణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా, భక్తులు జై పైడమ్మతల్లి, జైజై పైడమ్మ తల్లి అంటూ జయజయధ్వానాలు చేస్తుండగా మంగళవాయిద్యాల నడుమ శుక్రవారం ఉదయం 10.55 గంటలకు పైడమ్మ తల్లికి బంగారు కిరీటాన్ని అలంకరించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వర్ణకిరీటధారిణి అయిన పైడమ్మతల్లిని కనులారా వీక్షించారు. తొలుత కాపులవీధిలోని పైడమ్మ దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త తోట నాగేశ్వరరావు స్వగృహంలో ఆసాది తోట రామారావు, శివనాగేశ్వరమ్మ దంపతులు అమ్మవారి స్వర్ణకిరీటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనం పై స్వర్ణకిరీటాన్ని ప్రతిష్ఠించి పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. మేళతాళాలు, తీన్‌మార్ వాయిద్యాలు, కోలాట నృత్యాలతో ఊరేగింపు కోలాహలంగా సాగింది. వివిధ ఆలయాలను స్పృశిస్తూ ఊరేగింపు స్థానిక కొత్తపేటలోని పైడమ్మ దేవస్థానానికి చేరుకుంది. దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రాల నడుమ, భక్తుల జయజయ ధ్వానాల మధ్య ట్రస్టుబోర్డు చైర్మన్ తోట నాగేశ్వరరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావుతో కలసి ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, మాణిక్యం దంపతులు పైడమ్మ తల్లికి స్వర్ణకిరీటాన్ని అలంకరించారు.



స్వర్ణకిరీటాన్ని తీసుకెళుతున్న ఎమ్మెల్యే కాగిత, మాణిక్యం దంపతులు

చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు

ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు మాట్లాడుతూ, మహిమాన్వితురాలైన పైడమ్మతల్లికి స్వర్ణకిరీటం అలంకరించిన ఈ రోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజన్నారు. స్వర్ణకిరీటానికి అవసరమైన విరాళాలను అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. భక్తుల సహకారంతో అతి తక్కువ సమయంలో పైడమ్మతల్లికి ఆకర్షణీయమైన స్వర్ణకిరీటం సమకూర్చిపెట్టిన మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ట్రస్టు బోర్డు సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందనీయులని ఆయన ప్రశంసించారు. అమ్మవారి ప్రాకార మండపానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని కాగిత హామీ ఇచ్చారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ స్వర్ణకిరీట అలంకరణోత్సవ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు దాసరి నాగు, పడవల పైడేశ్వరరావు, శ్రీకాకుళపు సుబ్బారావు, కొల్లూరి రాధాకృష్ణ, మురాల ప్రసాద్, బొడ్డు వీరజపమాల, ఈవో జక్కా ధర్మారాయుడు, మునిసిపల్ కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు తోట పైడేశ్వరరావు, కొసనం జగన్మోహనరావు, వూటుకూరి ప్రకాశరావు, మోటమర్రి రమేష్, బళ్ళ ప్రసాద్, వూటుకూరి శ్రీగిరి, వన్నెంరెడ్డి మహంకాళరావు, వాసా సాంబశివరావు, తోట హరిబాబు, మహశ్రీకుమార్ పాల్గొన్నారు.



పైడమ్మతల్లి బంగారు కిరీటం పురవీధుల్లో ఊరేగింపు

డోకిపర్రు ఆలయంలో వరలక్ష్మీవ్రతం



వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కృష్ణారెడ్డి సతీమణి సుధారెడ్డి, వీరారెడ్డి సతీమణి విజయలక్ష్మి, సుమలత తదితరులు

గుడ్లవల్లేరు : పవిత్ర శ్రావణ మాసం చివరి శుక్రవారంను పురస్కరించుకుని గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం వరలక్ష్మి అమ్మవారి అష్టోత్తర శత కలశాభిషేకం, లక్ష్మీకుంకుమార్చన నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పి.కృష్ణారెడ్డి సతీమణి సుధారాణి, ఆలయ నిర్వాహకులు వీరారెడ్డి సతీమణి విజయలక్ష్మి, సుబ్బారెడ్డి సతీమణి సుమలత శుక్రవారం రాత్రి జరిగిన వరలక్ష్మి పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భూదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల పూలతో అలంకరించారు.



శ్రీ భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళల సామూహిక వరలక్ష్మీ వ్రతం

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

'ఈ - పోస్'తోనే ఎరువులు విక్రయించాలి

వ్యవసాయాధికారి జోగేంద్రప్రసాద్

మచిలీపట్నం-రూరల్: డీలర్లు తప్పనిసరిగా ఈ - పోస్ ద్వారానే ఎరువుల వ్యాపారాన్ని నిర్వహించాలని పెడన మండల వ్యవసాయాధికారి జోగేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో జరిగిన ఎరువుల డీలర్లు, పీఏసీఎస్ సంఘ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు, పెడన, మచిలీపట్నం పరిధిలోని డీలర్లు, సహకార సంఘాల్లో ఎరువుల వ్యాపారాన్ని విధిగా ఈ - పోస్ ద్వారా చేయాలని తెలిపారు. టెక్నికల్ సమస్యలు లేకుండా 4జీ సిమ్‌లు ఉపయోగించాలన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఎరువుల సరఫరాకు సంబంధించిన ట్రాక్ చలానా, ఇన్వాయిస్, డెలివరీ చలాన్లు నమోదు చేసుకుని ఖచ్చితమైన రికార్డులు వ్యాపారుల వద్ద ఉండాలన్నారు. తనిఖీకి వచ్చినప్పుడు ఏ చిన్న లోపం ఉన్నా లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఏవో గీతాదేవి, ఏవో శాంత, ఏఈవో రెడ్డి ప్రసాద్, చిత్తరంజన్, ఎంపిఈవోలు పాల్గొన్నారు.


డీలర్లు, పీఏసీఎస్ సంఘ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి జోగేంద్రప్రసాద్, చిత్రంలో ఏవోలు గీతాదేవి, శాంత



బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న యెర్నేని సీతాదేవి, చిత్రంలో జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, తదితరులు

కేంద్ర పథకాలపై ప్రచారం చేయాలి

మచిలీపట్నం-రూరల్: మహిళా కార్యకర్తలు బీజేపీకి వెన్నెముకలాగ పని చేయాలని మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి అన్నారు. శుక్రవారం చిలకలపూడి గుత్తికొండ రామారత్నం ఆడిటోరియంలో జరిగిన భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సీతాదేవి మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుంచి భారీ స్థాయిలో మహిళా నాయకులు సమావేశంలో పాల్గొనడం పార్టీ బలోపేతానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడటమే కాకుండా ప్రచారం చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ, దేశంలోని ప్రజలందరికీ సమానమైన పరిపాలనను మోది ఒక్కరే అందించగలరన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా పనిచేస్తూ, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్‌గా ఎన్నికైన భోగాది రమాదేవిని ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, దోవారి ధనలక్ష్మి, పంతం గజేంద్ర, కూనపురెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా నాగశాస్త్రుర్లు

మచిలీపట్నం-టౌన్: మచిలీపట్నం పురపాలక సంఘం అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా కె.వి.నాగశాస్త్రుర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చాలాకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. తాడేపల్లిగూడెంలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసరుగా పనిచేస్తున్న నాగశాస్త్రుర్లు పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. గతంలో కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, విశాఖపట్నంలలో పనిచేసిన ఆయన మచిలీపట్నంకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోర్టు రోడ్డు విస్తరణ పనులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.


నాగశాస్త్రుర్లు

నేత్రాల సేకరణ

మచిలీపట్నం-టౌన్: బందరు వైస్‌మెన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నేత్రాల సేకరణ కార్యక్రమం జరిగింది. రుస్తుంబాదాలో మృతి చెందిన చిట్టూరి ఆదిపూర్ణ చంద్రరావు నేత్రాలను డా. ఉడత్తు శ్రీనివాసరావు సేకరించారు. సేకరించిన నేత్రాలను సికింద్రాబాద్ వాసన్ ఐ బ్యాంక్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

మచిలీపట్నం-టౌన్: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపుదామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్థానిక బ్రిగేడ్ స్కూల్‌లో శుక్రవారం పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదు ఇవ్వాలంటూ టీచర్లు, విద్యార్థులు సంతకాలు చేశారు. ఈ సంతకాల ఉద్యమాన్ని చైర్మన్ బాబాప్రసాద్ ప్రారంభించారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకతీతంగా పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనజాగృతి సంస్థ కన్వీనర్ సికినం కాళిదాసు, ఆదినారాయణరావు, కౌన్సిలర్ దుర్గారావు, హరనాధ్ తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో పాల్గొన్న చైర్మన్ బాబాప్రసాద్

ఓపెన్ స్కూల్స్‌లో చేరండి

కో ఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ

మచిలీపట్నం-టౌన్: దూర విద్య విధానంలో ఏపీ స్టేట్ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకోవాలని ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ అన్నారు. స్థానిక వాగ్దేవి కళాశాల దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అక్బర్ అలీ ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్రంలో ఇప్పటికి 7 లక్షల మంది దూరవిద్య ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకున్నారని, వీరిలో 5 లక్షల మంది విద్యావంతులయ్యారన్నారు. జిల్లాలో గత ఏడాది 3,900 మంది చదువుకున్నారని, ఈ ఏడాది 6 వేల మందిని చేర్చుకుంటామన్నారు. జిల్లా కోఆర్డినేటర్ ఎం.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, పాఠశాలల్లో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులు టెన్త్, ఇంటర్ దూర విద్యా కేంద్రాల ద్వారా చదువుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల కోఆర్డినేటర్ జి.ఎస్.బిందు, డైరెక్టర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.


దూర విద్యా కేంద్రం ర్యాలీలో పాల్గొన్న ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్ అక్బర్ అలీ, తదితరులు

విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు

మచిలీపట్నం-టౌన్: క్రియేటివ్ మైండ్స్, ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. నిర్మలా హైస్కూల్, నవజీవన్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ ఇకె బాలభాను, సన్ ఫ్లవర్ హైస్కూల్‌లోని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు రోటరీక్లబ్‌లో త్వరలో బహుమతి ప్రదానం చేయనున్నట్టు నిర్వాహకులు కంతేటి శివరావు, శ్రీరామశర్మ తెలిపారు. మంత్రి రవీంద్ర చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు.

రోడ్ల పక్క చెత్త కుప్పలు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో పలుచోట్ల రోడ్డపక్క చెత్త పేరుకుపోతోంది. గొడుగుపేటలో ఏడుగొందుల సందు, ఉమాగారి గుడి సందులో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చెత్త వర్షపు నీటిలో నాని దుర్గంధాన్ని వెదజల్లుతోంది. పారిశుధ్య కార్మికులపై పర్యవేక్షణ కొరవడిందని ప్రజలు అంటున్నారు. గొడుగుపేట గంగానమ్మ గుడి ఏరియాలో చెత్త సక్రమంగా తొలగించడం లేదు. కూడలి ప్రాంతాల్లో చెత్తకుండీలు లేకపోవడంతో రోడ్ల పక్క పోస్తున్నారు. గతంలో డంపర్ బిన్లు ఉండేవి, ఇప్పుడు అవి లేవు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


గొడుగుపేట ఏడు గొందుల వీధిలో..


ఉమాగారి గుడికి వెళ్లే రోడ్డు..


గంగానమ్మ గుడి వద్ద...

అమ్మవార్లకు వైభవంగా అలంకారాలు

మచిలీపట్నం- కల్చరల్: శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో ప్రధాన దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. త్రిశక్తిపీఠం, కన్యకాపరమేశ్వరి అమ్మవారు, కొజ్జిలిపేట నాగేశ్వరస్వామి వారి దేవాలయం, శంకరమఠంలో గాయిత్రి దేవి ఆలయాల్లో అమ్మవారిని అంగరంగ వైభవంగా అలంకరించారు. మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్ కోనేరు సెంటర్‌లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు.


కన్యకాపరమేశ్వరిని దర్శించుకున్న బాబా ప్రసాద్

885 మందికి రుణాల మంజూరు లక్ష్యం

దరఖాస్తు చేసింది 4,889 మంది ● ఇవ్వనున్న రుణాలు రూ.8.85 కోట్లు

మచిలీపట్నం-టౌన్: బందరు మునిసిపాలిటీ పరిధిలో 2017-18 సంవత్సరంలో 885 మందికి రుణాలు మంజూరు చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా 885 మందికి 8కోట్ల 85 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఈ రుణాలకు గాను 4,889 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ రుణాలకు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా 260 మందికి రుణాలు ఇచ్చే లక్ష్యం కాగా 1,722 మంది దరఖాస్తు చేసుకున్నారు. బీసీ కార్పొరేషన్‌కు 184 మందికి రుణాలు ఇచ్చే లక్ష్యానికి 1,514 మంది దరఖాస్తు చేశారు. కాగా ఎస్టీ కార్పొరేషన్‌కు 21 మందికి రుణాలు ఇవ్వనుండగా 137 మంది దరఖాస్తు చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌కు 310 రుణాలకు 350 మంది దరఖాస్తు చేసుకున్నారు. క్రిస్టియన్ మైనారిటీలకు 24 మందికి గాను కేవలం 14 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ముస్లిం మైనారిటీలకు 86 మందికి లక్ష్యం కాగా 1,152 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ముగియనున్న గడువు

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తు కాపీలతో పాటు కుల, ఆదాయ, ఆధార్‌కార్డు ఫొటోస్టాట్ ప్రతులను ఈనెల 20లోగా మునిసిపల్ కార్యాలయం వద్ద సమర్పించాలి. జన్మభూమి కమిటీ సభ్యులతో త్వరలో పోలీసు కల్యాణ మండపంలో లబ్ధిదారుల ఎంపిక జరపనున్నారు.

పారదర్శకంగా ఎంపిక చేస్తాం

ఎం.జస్వంతరావు, మునిసిపల్ కమిషనర్

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తాం. బ్యాంకు అధికారులకు లబ్ధిదారుల రుణాల బట్వాడాపై లేఖలు రాస్తాం. లబ్ధిదారులు యూనిట్లు విధిగా ప్రారంభించాలి. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం రుణాలు అందిస్తోంది.


ఫొటో జర్నలిస్టులను సత్కరిస్తున్న జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

ఒక్క ఛాయా చిత్రంలో వేయి భావాలు

జిల్లా ఎస్పీ త్రిపాఠి

మచిలీపట్నం - టౌన్: ఒక్క ఛాయా చిత్రంలో వేయి భావాలు ఇమిడి ఉంటాయని జిల్లా పోలీసు సూపరింటిండెంట్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్పీ చాంబర్‌లో జరిగిన సమావేశంలో ఫొటో జర్నలిస్టులు వంగర శర్మ, సిహెచ్. శ్రీనివాస్, జె.అజీజ్, బి.కృష్ణ చైతన్యను ఎస్పీ సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఫొటోగ్రాఫర్లు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

అవనిగడ్డ : మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరిచేలా వ్యాఖ్యానించటాన్ని నిరసిస్తూ వైసీపీ దక్షిణ కృష్ణా అధ్యక్షుడు నలుకుర్తి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సీతాయిలంకలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. రమేష్ మాట్లాడుతూ దళితులను ఆదినారాయణరెడ్డి కించపరిచేలా మాట్లాడటం దారుణమన్నారు. మంత్రికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజనాల మాణిక్యారావు, రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, గరికపాటి పెరుమాళ్లు, గరికపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

మచిలీపట్నం-టౌన్: వేతనాలు పెంచాలంటూ గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్నారు. దీంతో ఎస్‌బి అకౌంట్లు, రికరింగ్ ఖాతాల లావాదేవీలు నిలిచిపోయాయి. శుక్రవారం నాటికి సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఉద్యోగ సంఘ నాయకులు వినోదరావు, రామకృష్ణ, రమేష్, దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, మహాలక్ష్మి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీని తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి రవీంద్ర


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం-టౌన్: మచిలీపట్నంను సుందర మునిసిపాలిటీగా తీర్చిదిద్దడం తమ ధ్యేయమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పట్టణంలోని ఆరో వార్డు కొబ్బరితోటలో రూ.7 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్, జిల్లాపరిషత్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో ఉండే ఈ వార్డులో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఇదే వార్డులో తాగునీటి పైపు లైన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, గతంలో నిర్లక్ష్యం కాబడిన ఈ వార్డులో టీడీపీ ప్రభుత్వం వచ్చాక రహదారులు ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేస్తున్నామని, అమృత్‌స్కీం కింద పైపులైను నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, గోపీచంద్, ఇలియాస్‌పాషా, నారగాని ఆంజనేయప్రసాద్, చిలంకుర్తి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 18 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 18 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 18 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 18 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

తపశిపూడిలో అధికారుల 'పల్లెనిద్ర'

మచిలీపట్నం-రూరల్: పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండల ప్రత్యేకాధికారి, ఇన్‌చార్జి డీఆర్‌వో వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మీవో జి.వి.సూర్యనారాయణ, తహసీల్దారు నారదముని తదితరులు మండల పరిధిలోని తపశిపూడి గ్రామంలో బస చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. తాగు నీరు, ఫించన్లు, ఇళ్ల మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్థులు కోరారు. సమస్యలు పరిష్కరించాలని ఇన్‌చార్జి డీఆర్‌వో వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఆర్‌వో వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మీవో సూర్యనారాయణ, తహసీల్దారు నారదముని


39వ వార్డులో పారిశుధ్య పనులను తనిఖీ చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

వీధులను పరిశుభ్రంగా ఉంచాలి

మచిలీపట్నం-టౌన్: పురవీధులను పరిశుభ్రంగా ఉంచాలని శానిటరీ సిబ్బందికి మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ సూచించారు. 39వ వార్డులో శుక్రవారం శానిటేషన్ పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వీధుల్లో స్పెషల్ డ్రైవ్ చేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఆయన సిబ్బందిని హెచ్చరించారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

జనరల్ స్టడీస్ - బయాలజీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

రుణాల పంపిణీకి అనుమతులు

పెడన-రూరల్ : ఫెడరేషన్ కార్పొరేషన్‌ద్వారా మండలంలో రెండు యూనిట్లకు రూ.60 లక్షల రుణాలు పంపిణీ చేసేందుకు అనుమతులు మంజూరయ్యాయని ఎంపీడీవో కెవి రామకృష్ణ తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘానికి రూ.30 లక్షల , శాలివాహన సంఘానికి రూ.30 లక్షలు పెనుమల్లి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా అందించనున్నామన్నారు. ఒక్కో సంఘంలో 15 మంది సభ్యులు ఉండాలని, 50 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. వివరాలకు మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పూర్తి సమాచారంతో హాజరు కావాలి

అధికారులకు ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సూచన

బంటుమిల్లి : అధికారులు పూర్తి సమాచారంతో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. బంటుమిల్లి మండలపరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు పాలడుగు వనవలమ్మ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో పాల్గొన్న కాగిత మాట్లాడుతూ, అధికారులు ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పగలిగే విధంగా పూర్తి సమాచారం తమ వద్ద ఉండాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో ఏ మేరకు వ్యవసాయ పనులు జరిగాయి, చేపల చెరువుల విస్తీర్ణం ఎంత, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాల వివరాలను తెలిపే విషయంలో సంబంధిత శాఖాధికారులు సరైన వివరణ ఇవ్వకపోవడంతో కాగిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్ష కార్యక్రమంలో భాగంగా వెలుగు సిబ్బంది మాట్లాడుతూ, చంద్రన్న బీమా పథకం ద్వారా 76 క్లైమ్‌లు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈవోపీఆర్డీ రజీవుల్లా మాట్లాడుతూ, మండలంలో హౌసింగ్, డ్రైనేజీలపై జియోటాగింగ్ జరుగుతోందన్నారు. ట్రాన్స్ కో ఏఈ భానుప్రకాష్ మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు అధికారుల పరిశీలన అనంతరం బంటుమిల్లిలో 135 కెవి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. చిగురుకోట నుంచి బంటుమిల్లి వరకు దాదాపు 20 కి.మీ పొడవున వంద టవర్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. టవర్ల ఏర్పాటు విషయంలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. హౌసింగ్ ఏఈ విజయేష్‌ఖన్నా మాట్లాడుతూ, 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించి 1281 గృహాలు మండలానికి మంజూరవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు దాసరి కరుణజ్యోతి, పాలడుగు వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శేఖరరావు, ఎమ్డీవో కళావతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కాగిత వెంకట్రావు

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు


కాపు కార్పొరేషన్ రుణాల ఎంపికకు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు

పెడన-రూరల్ : మండలంలో కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించేందుకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, రుణ కమిటీ సభ్యులు, ఎంపీడీవో రామకృష్ణ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 70 యూనిట్లకుగాను రూ. కోటి 40 లక్షల రుణాలు అందించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుడిసేవ రామారావు, సర్పంచ్‌లు శలపాటి ప్రసాద్, బీసీ కార్పొరేషన్ ఏఈవో సుబ్రహ్మణ్యం, ఈవోఆర్డీ హరనాథ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఈ-పోస్ ద్వారానే పురుగుల మందు అమ్మాలి

బంటుమిల్లి : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎరువులను, పురుగు మందులను ఈ-పోస్ విధానం ద్వారా మాత్రమే అమ్మాలని వ్యవసాయ శాఖ డీడీ శాకా నాగమణి పేర్కొన్నారు. బంటుమిల్లి వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో శుక్రవారం బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన ఎరువులు, పురుగు మందుల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి ఏడీఏ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఎరువులు, పురుగు మందులను ఈ-పోస్ విధానం ద్వారా అమ్మితేనే ప్రభుత్వ సబ్సిడీ అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం స్టాకు రిజిస్టర్, ఈ-పోస్ మిషన్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో అనంతలక్ష్మి, కృత్తివెన్ను ఏవో సంజీవ్‌కుమార్, పీఏసీఎస్ కార్యదర్శులు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికి-మీ భూమి

పెడన-రూరల్ : మండలంలో శుక్రవారం ముచ్చర్ల, ముచ్చిలిగుంట గ్రామాలలో మీ ఇంటికి-మీభూమి కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఎంవి సత్యనారాయణ మాట్లాడుతూ, పంట పొలాలకు రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే తెలియజేయాలని, వాటిని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సర్పంచ్‌లు కాగిత శివపార్వతి, క్రోవి వాయునందనరావు, ఆర్ఐ అనీల్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

గూడూరు : గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం రూరల్ సీఐ నరసింహ మూర్తి అన్నారు. గూడూరు పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం సీఐ మూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్సై విల్సన్‌బాబుకు సూచించారు. కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే బైండోవర్‌తో పాటు రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. గూడూరు పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఎస్సై విల్సన్‌బాబును ప్రత్యేకంగా అభినందించారు.


పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న సీఐ నరసింహమూర్తి

పర్యావరణ పరిరక్షణలో పోలీసుశాఖ సైతం...

పర్యావరణ పరిరక్షణలో పోలీసు శాఖ కూడా తమ వంతు పాత్ర పోషిస్తోందని సీఐ నరసింహమూర్తి అన్నారు.


స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న సీఐ

ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చ


మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సమావేశం

కృత్తివెన్ను: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి, జరగాల్సిన అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలు, వాటి పరిష్కారంపై ప్రజాప్రతినిధులు అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎమ్డీవో కళావతి, జడ్పీటీసీ సభ్యుడు తులసీరావు, వైస్ ఎంపీపీ మురళీకృష్ణ, వివిధ శాఖాధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

మీ ఇంటికి-మీ భూమి

గూడూరు : భూసమస్యల పరిష్కారానికే ప్రభుత్వం 'మీ ఇంటికి మీభూమి' నిర్వహిస్తోందని తహసీల్దార్ రోజా అన్నారు. మండల పరిధిలోని కప్పలదొడ్డి, ఆర్‌విపల్లి గ్రామాలలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్, ఆర్‌వోఆర్‌లో నమోదు కోసం అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా గురునాధం, ఆర్ఐ సత్యనారాయణ, వీఆర్వోలు ప్రసాద్, బషీర్, శ్రీనివాసరావు, రాజ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ పూజలు

గూడూరు : కరుణించమ్మ శ్రావణలక్ష్మి అంటూ మహిళా భక్తులు శుక్రవారం అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పవిత్ర శ్రావణమాసంలో చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ఆయా గ్రామాలలో వరలక్ష్మి పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గూడూరులోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పలువురు మహిళలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'పల్లెనిద్ర'

పెడన-రూరల్ : గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపించడమే పల్లెనిద్ర కార్యక్రమం అని మండల ప్రత్యేకాధికారి పీఎస్‌ఏ ప్రసాద్ అన్నారు. గురువారం రాత్రి ఎమ్డీవో కెవి రామకృష్ణ, ఈవోఆర్డీ హరనాథ్‌బాబు, వ్యవసాయ అధికారి జోగేంద్ర ప్రసాద్‌లతో కలిసి ప్రజలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల వివరాలు తెలియజేస్తూ అర్హులైన వారు పథకాలు అందుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు, మండల స్థాయి అధికారులు హైస్కూల్‌లో పల్లెనిద్ర చేశారు. సర్పంచ్ పామర్తి జయలక్ష్మి, నీటి సంఘ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

చినగొల్లపాలెంలో ...

కృత్తివెన్ను: పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించి, గ్రామ అభివృద్ధికి అధికారులు మరింతగా కృషి చేయాలని చినగొల్లపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ బాపూజీ కోరారు. గురువారం రాత్రి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎమ్డీవో కళావతి, వివిధ శాఖల మండల అధికారులు గ్రామంలో పర్యటించారు. తొలుత పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొక్కిలిగడ్డ బాపూజీ, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి గ్రామ సమస్యలన్నింటిని తీసుకొచ్చారు. గ్రామంలో అనేక సమస్యలు తిష్ట వేశాయని, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్రంగా కృషి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రత్యేకాధికారి సత్యనారాయణ కొన్ని సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చి, మిగిలిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం బాలికల హాస్టల్‌లో నిద్ర చేయగా, అక్కడ విద్యార్థులు పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై శుక్రవారం తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావులు సర్పంచ్ బాపూజీతో కలిసి పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యత తక్కువగా ఉన్న బియ్యాన్ని గుర్తించి, తక్షణమే వాటిని మార్చారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


పల్లెనిద్రలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ

ఈ.డాగా. మొబైల్ అప్లికేషన్‌పై అవగాహన

పెడన : నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నార్త్ గాంధీ వీవర్స్ సొసైటీలో శుక్రవారం ఈ.డాగా. మొబైల్ అప్లికేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కార్పొరేషన్ రీజనల్ మేనేజర్ జి. గణేష్ మాట్లాడుతూ, ఈ.డాగా అప్లికేషన్ చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అప్లికేషన్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంటుందని, దీనిని సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. సదస్సులో సీనియర్ ఆఫీసర్ నికేష్, అసిస్టెంట్ మేనేజరు ప్రభు మేనేజ్‌మెంట్ ట్రైనీ రామిరెడ్డి, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టా హేమసుందరరావు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, మేనేజర్లు పాల్గొన్నారు.

రైతు బజారులో ఫామ్ టు హోమ్ ప్రారంభం

గుడివాడ టౌన్ : వినియోగదారులు ఆర్డర్ ఇచ్చిన వెంటనే పలు రకాల కూరగాయలు గ్రేడింగ్ చేసి సంబంధిత చిరునామాకు పంపే కార్యక్రమం 'ఫామ్ టు హోమ్' ప్రవేశపెట్టినట్టు రైతుబజారు ఈవో పార్థసారథి శుక్రవారం తెలిపారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు రాంబాబు సూచనలతో గుడివాడ రైతు బజారులో ఫామ్ టు హోమ్ ప్రారంభించామన్నారు. అన్ని రకాల కూరగాయలు కనీసం ఐదు కేజీలు ఉండే విధంగా వినియోగదారులు ఆర్డర్ ఇస్తే గ్రేడింగ్ చేసి వినియోగదారుని చిరునామాకు పంపిస్తామన్నారు. రైతు బజారు బోర్డు రేటు కంటే కిలో రూ. 5 నుంచి రూ. 6 ఎక్కువగా ఉంటుందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఇ- రైతు బజారు కృష్ణా ఫామ్‌టుహోం యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తే కూరగాయల ధరల పట్టిక కూడా తెలుస్తుందన్నారు. ఒక్కసారి ఆర్డర్ బుక్ చేస్తే క్యాన్సిల్ చేయడం కుదరదన్నారు.



మల్లాయిపాలెంలో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో విక్టర్

కాచి, చల్లార్చిన నీటిని తాగాలి

గుడివాడ రూరల్ : మండలంలోని ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని డీఎల్‌పీవో విక్టర్ సూచించారు. జ్వరాలబారిన పడిన మల్లాయిపాలెం గ్రామాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామస్థులు కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, నిల్వ నీరు ఉండకుండా తగు చర్యలు తీసుకో వాలని చెప్పారు. వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు పాటించి ప్రజలు ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఈవోపీఆర్డీ శైలజ, మండల వైద్యాధికారి దుర్గాప్రసాదరావు, వైద్య సిబ్బంది, కార్యదర్శి రామ్మోహన్‌రావు, సర్పంచ్ సాబెరుల్లాబేగ్ పాల్గొన్నారు.



అధికారులు మారినా బోర్డులో మారని పేర్లు

అధికారులు మారారు...బోర్డు మారలేదు

గుడ్లవల్లేరు : అధికారులు మారినా ప్రజలకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన బోర్డులో పేర్లు మార్చని సంఘటన గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో వద్ద వెలుగుచూసింది. పౌర సమాచార అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇద్దరూ మారిపోయి నెలలు గడుస్తున్నప్పటికీ వారి పేర్లే దర్శనమిస్తున్నాయి. పౌర సమాచార అధికారి వి. విజయ్‌కుమార్ పదవీ విరమణ జరిగి పది నెలలు గడిచింది. ఆ పోస్టులో మధుసూదనరావు చేరి దాదాపు ఆరు నెలలు గడిచినా పేరు మారలేదు. ఎంపీడీవో బదిలీపై వెళ్ళి మూడు నెలలు గడిచింది. కొత్త ఎంపీడీవో ఎ.వి.రమణ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు గడిచినా వారి వివరాలు తెలిపే బోర్డు మారకపోవడం శోచనీయం.

పశువులను రోడ్లపైకి వదిలితే జరిమానా

గుడివాడ టౌన్ : పశువులను రోడ్లమీదకు వదిలితే యజమానులకు జరిమానా విధిస్తామని మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు. కమిషనర్ చాంబర్‌లో పోలీస్, ట్రాఫిక్, వెటర్నరీ అధికారులు, పశువుల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పశువులు రోడ్ల మీదకు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, డివైడర్లపై ఏర్పాటు చేసిన మొక్కలు తినడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పశువులను రోడ్లమీదకు వదిలితే వాటిని బందెల దొడ్డికి తరలించి పశువుల యజమానులకు భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. వన్‌టౌన్ సీఐ ఎం.వి.దుర్గారావు పశువుల తరలింపులో సహకారం అందిస్తామని చెప్పారు. వెటర్నరీ అధికారి ప్రసాద రావు, టూటౌన్ ఎస్సైలు చంటిబాబు, శ్రీహరిబాబు, ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు 23న

గుడివాడ టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి, కాపు, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు 23వ తేదీన కమ్మవారి సత్రంలో హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత సర్టిఫికెట్‌లు, రేషన్, ఆధార్, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు.



గంగాధరపురం, మల్లాయిపాలెం, బిళ్లపాడులలో పేరుకుపోయిన చెత్తగుట్టలు, మురుగు

మంచాన పడిన మేజర్ పంచాయతీలు

● పారిశుధ్యం అధ్వానం ● ప్రతి ఇంట్లో జ్వరపీడితులు

గుడివాడ రూరల్ : రూరల్ మండలంలో పలు మేజర్ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. విష జ్వరాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. 21 గ్రామ పంచాయతీలలోని ప్రజలు గుడివాడని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మేజర్ పంచాయతీలలో వార్డుకు ఐదారుగురు జ్వరాల బారిన పడినవారిలో ఉన్నారు. మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో 25 మందికిపైగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఒక్కో గృహంలో ఇద్దరు, ముగ్గురు వైరల్ ఫీవర్ సోకిన వారు ఉన్నారు. మండలంలో గత 20 రోజులుగా ప్రజలు వైరల్ ఫీవర్‌లతో ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామాల్లో చాలా మంది మంచానపడ్డప్పటికీ ప్రజలను పట్టిం చుకునే అధికారులు కరువయ్యారు. పారిశుధ్యం లోపించడం వల్ల వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నట్లు చెపుతున్నారు రోడ్లపై మురుగు, డ్రైనేజీలను రోజుల తరబడి శుభ్రం చేయకపోవడం, చెత్తా చెదారం పారి శుధ్యం అధ్వానంగా తయారైంది. సిబ్బంది సక్ర మంగా పనిచేయకపోవడం, కార్యదర్శులకు రెండు, మూడు పంచాయతీలు ఉండడం వల్ల ఈ ఏ పంచాయతీకి న్యాయం చేయలేని పరిస్థితి నెల కొంది. వర్షాకాలం వచ్చినప్పటికీ కొన్ని పంచాయ తీలలో బ్లీచింగ్ పౌడర్ నిల్వ లేని దుస్థితి నెలకొంది. 70 శాతం పంచాయతీలలో బ్లీచింగ్, దోమల నివారణ బాల్స్ వేసిన దాఖలాలు లేవు. రికార్డుల్లో మాత్రం పారిశుధ్య పనులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చూపుతున్నారు. పాతకాలం నాటి తుప్పుపట్టిన పైపుల లీకేజి కారణంగా తాగునీరు కలుషితమై అంటువ్యాదులు ప్రబలుతున్నాయి. ట్యాంక్ వాచర్‌లపై అజమాయిషీ లేకపోవడం వల్ల తాగు నీటి శుద్ధిలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. మేజర్ పంచాయతీలైన మల్లాయిపాలెం, బిళ్ళపాడు, మోటూరు, బొమ్ములూరు, దొండపాడు తదితర గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో కామెర్లు, టైఫాయిడ్ ఉన్నట్లు తెలియవచ్చింది. గత రెండు రోజులుగా మల్లాయిపాలెంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పర్చి, వైద్య సిబ్బంది ప్రతినిత్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

యుద్ధప్రాతిపదికన చర్యలు

కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతి పదికన పారిశుధ్యం పనులు చేయిస్తాం. డ్రైనేజీ వ్యవస్థను ప్రతిరోజు క్లీనింగ్ చేయిస్తాం. వ్యాధుల నివారణ చర్యలు చేపడతాం.

- శైలజ, ఈవోపీఆర్డీ

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం

తాగునీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. పైపులకు పంచాయతీ పాలకవర్గాలు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించుకోవాలి. కార్యదర్శుల పర్యవేక్షణ గట్టిగా ఉండాలి. మల్లాయి పాలెంలో రక్షిత తాగునీటి ట్యాంక్‌లను క్లీనింగ్ చేయించాం.

-అట్లూరి వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

యలవర్తికి బీజేపీ నాయకుల సత్కారం

గుడివాడ టౌన్ : పట్టణాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, పేద ప్రజలకు 11 వేల ఇళ్ళు మంజూరుచేయించిన మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అభినందనీయులని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సూరే లక్ష్మీనారాయణ(గాంధీ) అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో యలవర్తిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. మహిళా మోర్చ రాష్ట్ర నేత గుళ్ళపల్లి పద్మిని మహేష్, బీజేపీ నేతలు రాజశేఖర్, గుంజా సతీష్, యోగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

గుడ్లవల్లేరు : దళితుల మనోభావాలు రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడడాన్ని మండల మాలమహానాడు నాయకులు ఖండించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మువ్వల అవినాష్, దారం నిరంజన్‌రావు, గురజ సాంబశివరావు, దేవ తదితరులు పాల్గొన్నారు.

మల్లాయపాలెంలో పరిస్థితి మెరుగుకు చర్యలు



అధికారులకు వివరాలు తెలుపుతున్న డాక్టర్ దుర్గాప్రసాదరావు

గుడివాడ రూరల్ : మల్లాయిపాలెంలో పరిస్థితి మెరుగుకు చర్యలు తీసుకున్నట్టు ఈవోపీఆర్డీ శైలజ చెప్పారు. మల్లాయిపాలెం గ్రామాన్ని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావుతో కలిసి ఆమె సందర్శించారు. వైద్యశిబిరాన్ని పరిశీలించారు. పారిశుధ్య పనులు త్వరగా పూర్తిచేసి వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాగునీటి ట్యాంకర్ల ద్వారా మల్లాయి పాలెం గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. తాగునీటి ట్యాంక్‌లను, ఫిల్టర్‌బెడ్‌లను శుభ్రం చేయిస్తున్నామన్నారు. మండల వైద్యాధికారి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ మల్లా యిపాలెంలో రక్త నమూనాలు సేకరించామన్నారు. ప్రస్తుతం మాత్రం వైరల్ జ్వరాలుగానే భా విస్తు న్నామన్నారు. ప్రతి క్షణం తమ వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తున్నారన్నారు. సర్పంచ్ సాబెరు ల్లాబేగ్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోటా	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	20	క్యారెట్	56	దోస	12	బీన్స్	56
దొండ	15	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	46
కాకర	12	ఉల్లిపాయలు	20	చేమదుంప	25		
మిర్చి	18	గోరుచిక్కుడు	18	క్యాబేజి	18		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	ప్రతిక్షణం
శ్రీలక్ష్మి :	ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజి :	ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఆనందోబ్రహ్మా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక

అభివృద్ధి పనుల్లో అలసత్వం సహించం

గుడివాడ టౌన్ : ఇంజినీరింగ్ అధికారుల అసమర్థత, కాంట్రాక్టర్లపై అజమాయిషీ కొరవడడంతో వార్డుల్లోని అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చైర్మన్ చాంబర్‌లో తొమ్మిది వార్డుల అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులు, కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి నాలుగైదు నెలలు అయినప్పటికీ పనులు ప్రారంభించకపోవడం అధికారుల అసమర్ధతేనన్నారు. ఒక్కో వార్డులో 6 లేక 7 అభివృద్ధి పనులు ఇంత వరకు మొదలుపెట్టకపోవడం దారుణ మన్నారు. కాంట్రాక్టర్లు పనులు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంటే ఏం చేస్తున్నారంటూ మండిపడ్డారు. అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించి పనులు వేగవంతంగా జరగకపోతే నిధులు మురిగిపోతాయని పదే పదే చెప్పినప్పటికీ కాంట్రాక్టర్లతో పనులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. వర్క్‌లు చేయని కాంట్రాక్టర్ల పనులు రద్దు చేసి మళ్ళీ టెండర్లు పిలిచి కౌన్సిల్ ఆమోదానికి పంపాలన్నారు. వర్క్‌లు చేయలేమంటే వదిలేయండి.. ఆలస్యం చేస్తే సహించేదిలేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు.

వార్డులలో అభివృద్ధి పనులు జరడం లేదని పలువురు కౌన్సిలర్లు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ సీసీ డ్రెయిన్ల నిర్మాణంలో ప్రమాణాలు పాటించడంలేదన్నారు. తక్షణం బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ పనులు జాప్యం ఎందుకు చేస్తున్నారన్నారు. ఎంఈ చౌదరి, డీఈలు కుబియా, పాత్రుడు, ప్రవీణ్, ఏఈలు రమేష్‌బాబు, నారాయణ, కౌన్సిలర్లు వసంతవాడు దుర్గారావు, బాజిబాషా, మాదాసు వెంకటలక్ష్మి, జ్యోతుల సత్యవేణి, పొట్లూరి వెంకట కృష్ణారావు, మేరుగ మరియకుమారి, అల్లం సూర్య ప్రభ, మహ్మద్ ఖాశిం తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిలర్లు, కాంట్రాక్టర్‌లతో మాట్లాడుతున్న చైర్మన్ యలవర్తి

అందరికీ ఇళ్లు, స్థలాలు ఇస్తాం.. దళారులను నమ్మి మోసపోవద్దు

గుడివాడ టౌన్ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, అందరికీ ఇల్లు పథకంలో ఎంపికైన 3,312 మంది లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయిస్తామని, మధ్య దళారులను నమ్మి డబ్బులిచ్చి మోసపోవద్దని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు చెప్పారు. మొదటి విడతగా ఎంపికైన 3,312 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు జి+3లో నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు లబ్ధిదారులు తమ వాటాగా రెండు వేల మంది డీడీ తీసి మున్సిపల్ కార్యాలయంలో అందించారన్నారు. మిగిలిన 19వ తేదీ సాయంత్రంలోపు తమ డీడీలను అందించాలని చెప్పారు. రెండవ విడతలో 2,100 ఇళ్ళు మంజూరయ్యాయన్నారు. సొంత స్థలం ఉండి ఇళ్ళు కట్టుకోలేని వారు 1150 మందికి బ్యాంక్ రుణం రూ. 2.50 లక్షలు ప్రభుత్వం అందచేస్తుందన్నారు. రెండవ విడత ఇళ్ళ స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఈ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమవుతుందన్నారు. మూడో విడతలో 3,500 మందికి అవకాశం ఉందన్నారు. 3,312 మినహా 5,670 మంది ఇళ్ళ స్థలాల కోసం చేసుకున్న దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో ఉన్నాయన్నారు. వారందరికీ కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని, ఏ ఒక్కరికి ఇల్లులేదనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరో 6,500 మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి స్థలం ఉందని చెప్పారు. ఎవరూ దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, వసంతవాడ దుర్గారావు, కిలిమి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టెక్నికల్ ఏడీఏ మురళీధర్, చిత్రంలో ఏడీఏ పాపయ్యనాయుడు

ఈ-పోస్ విధానంలోనే ఎరువులు విక్రయించాలి

గుడివాడ రూరల్ : ఎరువుల డీలర్లు విక్రయాలన్నీ ఈపోస్ విధానం ద్వారా నిర్వహించాలని ఏడీఏ పాపయ్యనాయుడు అన్నారు. గుడివాడ మార్కెట్‌యార్డులోని ఏడీఏ కార్యాలయంలో గుడివాడ, నందివాడ, పెదపారుపూడి మండలాల ఎరువుల డీలర్లకు ఈపోస్ విధానంపై సమావేశం నిర్వహించారు. రైతు వద్ద తగిన సమాచారం తీసుకొని అతనికి ఎన్ని ఎకరాలు ఉన్నాయి, ఎన్ని ఎరువుల కట్టలు కావాలి, ఎన్ని కట్టలు తీసుకున్నాడు వంటి విషయాలన్ని ఈ పోస్‌లో పొందుపరిచి తరువాత వాటిని రైతులకు అందజేయాలన్నారు. ఈపోస్ విధానం అమలు చేయాల్సిందేనని ఎరువుల డీలర్లకు స్పష్టం చేశారు. జెడీ కార్యాలయ టెక్నికల్ ఏడీఏ మురళీధరన్ మాట్లాడుతూ ఈపోస్ విధానం అమలు చేయని ఎరువుల డీలర్ల లైసెన్స్‌లను రద్దు చేయడం జరుగు తుందని హెచ్చరించారు. ప్రతి రైతుకు కావాల్సిన మేర ఎరువులను అందచేయాలని చెప్పారు. కావాల్సినదానికన్నా ఎక్కువ పరిమాణంలో ఎరువులను రైతులకు విక్రయించవద్దన్నారు. గుడివాడ మండల వ్యవసా యాధికారి ఆంజనేయరావు, పెదపారుపూడి మండల వ్యవసాయాధికారి సమీరజ, టెక్నికల్ ఏవో శ్యామల, ఏపీఎంలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

పోలుకొండలో అధికారుల పల్లె నిద్ర

నందివాడ : గ్రామాల్లోని సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలిం చేందుకు అధికారులు పల్లెనిద్ర చేపట్టారు. తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్ పోలుకొండ గ్రామంలో గురువారం రాత్రి పల్లె నిద్ర చేశారు. రాత్రి గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన మరుగుదొడ్లు, గృహనిర్మాణ తీరుతెన్నులపై ఆరా తీశారు. గృహనిర్మాణ పథకాన్ని వేగవంతం చేయాలన్నారు. వీఆర్వో శ్రీరామ్‌మూర్తి, గ్రామ కార్యదర్శి లక్ష్మణరావు, పంచాయతీ రెవెన్యూ సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యాలయంలో నిద్రించారు. శుక్రవారం ఉదయం గ్రామ సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావులతో కలిసి డ్రెయిన్ల పూడికతీత పనులు చేయించారు. మండల కేంద్రమైన నందివాడలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ, పుట్టగుంటలో ఎంపీడీఏ కె సువర్ణరాజు పల్లెనిద్రచేసి సమస్యలను తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


పోలుకొండ పంచాయతీ కార్యాలయంలో పల్లె నిద్రలో తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, ఇతర అధికారులు


ఆహారజ్యోతి శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి

పౌష్టికాహారం అందించేందుకే ఆహారజ్యోతి

గుడివాడ రూరల్ : పౌష్టికాహారం అందించడమే ఆహారజ్యోతి లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆహార జ్యోతిపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని రావి శుక్రవారం ప్రారంభించారు. శిక్షణ తరగతులలో మండలానికి 100 మంది కార్యకర్తలను ఎంపిక రాగులు, సజ్జలు, కొర్రెలు తదితర చిరుధాన్యాలతో ఎటువంటి ఆహారాన్ని తయారుచేయవచ్చో వివరించారు. అనంతరం చిరుధాన్యాల ప్రదర్శనను అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేశారు. సీడీపీవో ఎం. సముద్రవేణి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ. ఎంపీడీవో జ్యోతి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, ఎఎన్‌ఎంలు, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో శిక్షణ

సమాజంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని, అందరూ మంచి ఆహారం తీసుకోవాలని గుడివాడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆహారజ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, ఎంసీ మాజీ చైర్మన్‌లు వల్లభనేని వెంకట్రావు, కొసరాజు వెంకటాద్రిచౌదరి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు జంగం మోహన్‌రావు, ఎంపీపీ దేవి రమణ, సీడీపీవో విజయభారతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, గుడ్లవల్లేరు సర్పంచ్ వల్లభనేని వెంకటసుబ్బారావుచౌదరి తదితరులు పాల్గొన్నారు.


ఆహారజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ శాయన పుష్పావతి, రావి వెంకటేశ్వరరావు

తక్షణం పారిశుధ్య చర్యలు చేపట్టాలి

గుడివాడ (రాజేంద్రనగర్) : బడుగు, బలహీన వర్గాల నివశించే ప్రాంతంలో వెంటనే పారిశుధ్య పనులు చేయించకపోతే సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ముస్లిం మైనారిటీ నాయకులు మహ్మద్ ఖాశిం (ఆబు) అన్నారు. 11వ వార్డులోని వలివర్తిపాడు రోడ్డులో ఉన్న నవభారత్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని ఆబు స్పష్టం చేశారు. వార్డు ప్రముఖులు అబ్దుల్ ఆతీఫ్, ఎస్‌కె రఫి, ఎండి షఫీ అబ్దుల్ రహీం, హన్నన్, ఎఎన్‌ఎం ఝాన్సీ, ఆశ వర్కర్ రెహ్మాతున్నిసా తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

నందివాడ : బాలింతలు, గర్భిణీలు సంపూర్ణమైన, బలమైన పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఎంపీడీవో కె సువర్ణరాజు అన్నారు. మండల పరిషత్‌కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఆహారజ్యోతి కార్యక్రమంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ సమతుల్యమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఎలా ఉండాలో తెలియచెప్పడానికి ఆహారజ్యోతి కార్యక్రమాన్ని ప్రారం భించిందన్నారు. ఎంపీపీ పుట్టి శ్రీరామ్మ మా ట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యవంతంగా జీవించడానికి ఆహారజ్యోతి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గుడి వాడ ప్రాజెక్ట్ సీడీపీవో సముద్రవేణి ఆహారజ్యోతి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. సర్పంచ్ తాడికొండ సుబ్బరాజు, సూపర్‌వైజర్‌లు నాగజ్యోతి, శివనాగమణి తదితరులు పాల్గొన్నారు.

సాయి చాలీసా పారాయణం

గుడివాడ టౌన్ : గౌరీశంకరస్వామి వారి దేవస్థానం ఉపాలయంలో సాయిబాబా మండల దీక్ష ముగింపు సందర్భంగా 108సార్లు సాయి చాలీసా పారాయణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ చింతపల్లి విజయప్రసాద్, ధర్మకర్తలు పూర్ణబ్రహ్మం, చింతా రాధాకృష్ణ, స్వరూపరాణి, రాము, వెంకటేశ్వరమ్మ, స్వర్ణకుమారి, సుబ్రహ్మణ్యం, ఈవో పాల్గొన్నారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
   ఎ) కార్డేట బి) అనెలిడా
   సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
   ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
   ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
   ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
   సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
   ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
   ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
   1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
   2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
   ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
   ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
   సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
   ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
    ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
    ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
    1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
    3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
    ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
    ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
    బి) ఫలాలు తినే జంతువులు
    సి) మలాన్ని తినే జంతువులు
    డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
    ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
    సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
    ఎ) ఎవిడిన్ బి) కెసిన్
    సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
    ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
    సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
    ఎ) మెదడు బి) గుండె
    సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
    ఎ) అమ్మోనియ బి) యూరియ
    సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
    ఎ) వానపాము బి) స్పంజిక
    సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
    ఎ) కప్ప
    బి) పాము
    సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
    ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
    ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
    ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
    సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
    ఎ) ఫైలేరియ బి) మలేరియ
    సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
    ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
    సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
    ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
    సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
    ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
    సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
    ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
    సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
    ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
    ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
    సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
    ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
    ఎ) కాలేయం బి) క్లోమం
    సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
    ఎ) పీయూష బి) అధివృక్క
    సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
    ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
    ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
    సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
    ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
    సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
    ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
    1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
    2. కణ కొలిమి బి. కేంద్రకం
    3. కణ భాండాగారం సి. రిక్తిక
    4. కణ వంటశాల డి. హరితరేణువు
    ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
    సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
    ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
    ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
    ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
    సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
    ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
    సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
    ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
    ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
    సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
    ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
    ఎ) విటమిన్-సి
    బి) విటమిన్-ఇ
    సి) విటమిన్-డి
    డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
    ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
    సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
    ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
    సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
    ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
    ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
    సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.

మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రీ, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి : జయ జానకి నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి
ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకి నాయక

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కలిదిండి : ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో నరేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎంఆర్సీ కార్యాలయంలో మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రతి నెలా 25న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీఆర్‌పీలు సతీష్, శ్రీనివాస్, అనంతలక్ష్మి, ఆసీఫ్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు


శ్యామలాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కైకలూరు: శ్రావణమాస మహోత్సవాల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జోరున వర్షం కురుస్తున్నా అమ్మవార్ల దర్శనార్థం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. శ్యామలాంబ అమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అమ్మవారికి పుష్పాలంకరణ కైకలూరు విజ్ఞాన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి. రంగారావు దంపతులు చేశారు. రాత్రికి అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పెద్దింటి అమ్మవారి ఆలయంలో...

కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు పాల్గొనగా, ఆలయ అర్చకులు పేటేటి పరమేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో...

వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శాకాంబరీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

● **ముదినేపల్లి :** సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లో ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా జరిగాయి. దేవస్థానంలో వరలక్ష్మి అమ్మవారిని విశేషంగా అలంకరించగా సుమారు 300 మంది మహిళలు ఈ సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొని పూజలు జరిపారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ శారదాకుమారి పూజలు జరిపి ఈ వ్రతాలను ప్రారంభించారు. ప్రముఖ యాజ్ఞికుడు గుడూరి రామకృష్ణశర్మ, ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ, అర్చకులు బాలంగాగాధర్ తిలక్, వేదపారాయణదారు శివశంకర్‌శర్మ, అమ్మవారికి విశేష పూజలను నిర్వహించి సామూహిక వ్రతాలను కల్పించారు. దేవస్థానం ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పసుపులేటి ప్రభావతి, కాకరాడ బాయమ్మ, కమ్మిలి విశ్వేశ్వరరావు, చేబోయిన సత్యనారాయణ, మీగడ నాగశ్రీనివాసరావు తదితరులు సామూహిక వరలక్ష్మి వ్రతాలను పర్యవేక్షించారు.


వరలక్ష్మికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

● **మండవల్లి:** మండవల్లిలోని శ్రీభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీభ్రమరాంబదేవికి శుక్రవారం లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల వేదమంత్రోచ్ఛరణ మధ్య కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో 100 మంది మహిళలు పాల్గొనగా, దేవస్థానం అభివృద్ధి కమిటీఛైర్మన్ బండిరంగారావు, ఎండోమెంట్ మేనేజర్ సిహెచ్.శేషగిరిరావు, అర్చకులు పాల్గొన్నారు.

బీసీ వసతి గృహంలో డ్వామా పీడీ పల్లె నిద్ర


ముదినేపల్లి బాలుర వసతిగృహంలో పల్లె నిద్రచేస్తున్న డ్వామా పీడీ రాజగోపాలరావు

ముదినేపల్లి : పల్లె నిద్రలో భాగంగా ముదినేపల్లిలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహ విద్యార్థులతో డ్వామా పీడీ, ముదినేపల్లి మండల ప్రత్యేక అధికారి రాజగోపాలరావు శుక్రవారం ఉదయం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. డీఎల్‌పీవో విక్టర్, ఎంపీడీవో మణికుమార్‌తో కలిసి ఆయన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వసతి గృహాల్లో అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆరు నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులను అన్ని సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలనువేసి సమాధానాలు రాబట్టారు. పల్లె నిద్ర చేసిన అనంతరం శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు విద్యార్థులతో చర్చించి దేశభక్తి గీతాలను పాడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సంతృప్తికరంగా అనుభవిస్తున్నారా లేదా అన్నది కూడా ఆరా తీయగా విద్యార్థులందరూ వసతిగృహంలో తమకు సదుపాయలు బాగానేఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధరలకే నిత్యాసరాలు విక్రయించాలి

కైకలూరు: ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే నిత్యావసర వస్తువులు విక్రయించాలని లేకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ బి.శ్రీనునాయక్ అన్నారు. శుక్రవారం కైకలూరు మండల ఆహార సలహాసంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార సలహా సమావేశాలను నాలుగు సంవత్సరాలుగా నిర్వహించడం లేదని, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రెండు నెలలకొకసారి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కైకలూరులో రైతు బజార్ నిర్వహణ జరుగుతుందని, అందులోనే నిత్యవసరాలు, బియ్యం దుకాణాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతిరోజూ మారుతున్న ధరలను బోర్డులపై ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులు జీఎస్టీ వలన కలిగే ఇబ్బందులను తెలియచేస్తే ఉన్నత స్థాయి సమావేశంలో ప్రభుత్వం దృష్టికి వెళ్ళేలాగా చర్చిస్తానని జడ్పీటీసీ సభ్యుడు బొమ్మనబోయిన విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండి సత్యవతి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యపురాజు గుర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ, కార్పొరేషన్ రుణాలకు
ఇంటర్వ్యూలు

కలిదిండి : బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్‌ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 198 మంది లబ్ధిదారులు హాజరయ్యారని ఎంపీడీవో సాయిబాబు తెలిపారు. బీసీ రుణాల కొరకు 115 మంది, కాపు కార్పొరేషన్ రుణాలకు 56 మంది, ఎస్సీ రుణాలకు 18, ఎస్టీ రుణాలకు ఒకరు, మైనారిటీలకు 6 మంది లబ్ధిదారులు హాజరయ్యారని ఆయన తెలిపారు.

● **మండవల్లి:** మండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 460 మంది బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకుని, ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీపీ సాకే జెసింత, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, వీవోపీఆర్డీ నగేష్ సమక్షంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జన్మభూమి కమిటీ సభ్యుడు ముళ్ళపూడి సత్తిబాబు, వివిధస్థాయి నాయకులు పాల్గొన్నారు.

● **కైకలూరు:** కార్పొరేషన్ రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను శుక్రవారం నిర్వహించారు. కైకలూరు మండలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాల కొరకు 800 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ బ్యాంక్ అధికారులు, జన్మభూమి కమిటీ అధికారుల పర్యవేక్షణలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. 623 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో ఆర్. దివాకర్ తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రుణాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు సయ్యపురాజు గుర్రాజు, బోయిన శ్రీనివాసరావు, పన్నాస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కామినేని పర్యటన నేడు

కైకలూరు: మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శనివారం కైకలూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. కైకలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో నిర్మాణం చేసిన అన్నసంజీవిని మెడికల్ షాపును ప్రారంభించి, చంద్రన్నబీమా చెక్కులను పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంట వరకు కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలోను, అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి మండవల్లి మార్కెట్ యార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

మండల సమావేశం నేడు

ముదినేపల్లి : ముదినేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం జరుగుతుందని, ఎంపీపీ పోసిన కుమారి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మణికుమార్ చెప్పారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ నాగమణి

ఈ పోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

● **డిప్యూటీ డైరెక్టర్ నాగమణి**

కైకలూరు: ఈ పోస్ ద్వారా ఎరువుల అమ్మకాలు జరగకపోతే షాపుల లైసెన్సు రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.నాగమణి హెచ్చరించారు. శుక్రవారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల్లో ఎరువుల షాపుల యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎరువులు దిగుమతి అయిన 24 గంటల్లో ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, లేకుంటే ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ వర్తించదన్నారు. వచ్చిన ప్రతి సరుకును ఈ-పోస్ ద్వారా విక్రయించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది రికార్డులు సక్రమంగా నమోదు చేయడం లేదని, వారిలో ఎక్కువగా ప్రాథమిక పరపతి సంఘాలు (పీఏసీఎస్)లో ఉన్నాయన్నారు. ఒక్క అవనిగడ్డ డివిజన్‌లో 44 షాపులకు లైసెన్సులను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు, మండవల్లి ఏడీలు ఎం.సుబ్రహ్మణ్యం, విజయభాను, ఏవో ఈదా అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ వితరణతో దివ్యాంగుడికి ట్రైసైకిల్ పంపిణీ



మండవల్లి: మండవల్లి బీసీ కాలనీలో ఆగొల్లు శ్రీనివాసరావు కుమారుడైన దివ్యాంగుడికి మండవల్లి ఎస్సై ఎ.మణికుమార్ చేతుల మీదగా శుక్రవారం ట్రైసైకిల్ అందజేశారు. రాజమండ్రికి చెందిన లారీడ్రైవర్ సత్తిబాబు తన నిత్య జీవితంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతూ పేదలకు, దివ్యాంగులకు వితరణలు చేస్తూ ముందుకు సాగుతున్నాడు. దీనిలో భాగంగా మండవల్లికి చెందిన దివ్యాంగుడి గురించి, లారీ డ్రైవర్లు సమాచారం ఇవ్వటంతో ట్రైసైకిల్ ఇచ్చేందుకు సుముఖత చూపారు. మండవల్లి ఎస్సై ఎ.మణికుమార్ చేతుల మీదగా అందజేశారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్‌ను అందజేస్తున్న మండవల్లి ఎస్సై మణికుమార్

రూరల్ డెవలప్ ఫండ్స్‌తో మేజర్ డ్రెయిన్‌ను అభివృద్ధి చేయాలి

తోట్లవల్లూరు : రూరల్ డవలప్‌మెంట్స్ నిధులు రూ.50 లక్షలు మేజర్ డ్రెయినేజీ అభివృద్ధికి వినియోగించాలని రాష్ట్ర ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి కోరారు. పంచాయతీరాజ్ ప్రాజెక్ట్ సబ్ డివిజన్ డీఈ శ్రీనివాస్, డీఎల్పీఈవో చంద్రశేఖర్ శుక్రవారం తోట్లవల్లూరు మేజర్ డ్రెయినేజీని పరిశీలించారు. దీనిని గతంలో రూ.16 లక్షలతో గతంలో నిర్మించారన్నారు. అయితే ప్రవాహంలేక మురుగు నిలిచిపోతోందని, దిగువ వరకు నిర్మాణం జరగలేదన్నారు. అందువల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గురుమూర్తి వివరించారు. పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.


పామర్రులో ప్రసంగిస్తున్న ఇంచార్జి ఏడీఏ రమాదేవి


మొవ్వలో మాట్లాడుతున్న డీడీ మోహనరావు

ఈ పోస్ ద్వారా విక్రయించకుంటే లైసెన్సు రద్దు

● ఎరువుల దుకాణదారులకు వ్యవసాయశాఖ అధికారుల హెచ్చరిక

పామర్రు: ఎరువులను ఈ పోస్ ద్వారా విక్రయించాలని, అలా జరగకపోతే డీలర్ల లైసెన్స్‌లను తక్షణమే రద్దు చేస్తామని ఇంచార్జి ఏడీఏ ఎన్.రమాదేవి అన్నారు. పామర్రు వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం పామర్రు, గుడ్లవల్లేరు మండలాల ఎరువుల విక్రయ డీలర్లు, సహకార సంఘాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. రైతాంగ వినియోగ సమాచారం సక్రమంగా ఉండాలన్నారు. రైతు ఆధార్ కార్డు నెంబరుతో విక్రయించాలన్నారు. కౌలురైతు వారి ఆధార్‌తో పాటు, రైతుఆధార్ కూడా ఉండాలన్నారు. వినియోగానికి, విక్రయానికి, ఉత్పత్తికి తీవ్ర వత్యాసం ఉండడంతో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశించిందన్నారు. ఎరువుల విక్రయంపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. గోదాముల్లో నిల్వ, ప్రతి రోజు విక్రయాలు సక్రమంగా నమోదు చేసుకుని నిరంతరం స్టాక్‌ను పరిశీలించుకోవాలన్నారు. ఈపోస్ యంత్రాల్లో సాంకేతిక సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని, ఏమైన ఇబ్బందులుంటే తమకు సమాచారమిస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. మచిలీపట్నం జేడీఏ కార్యాలయ ఏడీఏ ఎన్.మణిధర్, వ్యవసాయాధికారి బత్తిన రంగనాథబాబు, ఆత్మ బీటీఎం కొడాలి నర్మద, ఏఈవో హారిక, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మొవ్వలో డీడీ..

మొవ్వ(కూచిపూడి): ఎరువుల దుకాణదారులు ఈ పోస్ విధానం ద్వారా విక్రయాలు జరపాలని, లేకుంటే లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయశాఖ డీడీ మోహనరావు హెచ్చరించారు. మొవ్వ డివిజన్‌లోని ఎరువులు, పురుగుమందుల డీలర్లు, పీఏసీఎస్ కార్యదర్శులకు మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పోస్ విధానం ద్వారా విక్రయించాలని గతంలో అధికారులు ఆదేశాలు జారీ చేసినా సాంకేతిక కారణాలతోపాటు డీలర్లు ఈ విధానం పట్ల ఆసక్తి చూపకపోవటంతో పలు దుకాణాల్లో ఈ విధానం అమలు జరగడంలేదన్నారు. అవకతవకలు అరికట్టేందుకు కలెక్టర్ ఆదేశించటంతో వ్యవసాయ శాఖాధికారులు దీనిపై దృష్టిసారించారు. దీనిలో భాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల కొనుగోలు, అమ్మకాలు, ఈ పోస్‌లో నమోదై ఉండాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయశాఖాధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి, నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవోలు శివప్రసాద్, శ్రీనివాసరావు, మురళీకృష్ణ, టెక్నికల్ ఏవో ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా ఏనుగులకోడు వంతెన

రొయ్యూరు-గొడవర్రు రహదారిలోని ఏనుగులకోడు డ్రెయిన్‌పై వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు రెండు వైపులా ఉండే రెయిలింగ్స్ పాడైపోవటంతో రక్షణ లేకుండా పోయిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎదురుగా వాహనం వస్తే వంతెనపై ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనచోదకులు అంటున్నారు. గతంలో ఒక ఆటో బోల్తా పడిందని స్థానికులు చెబుతున్నారు. వంతెన దశాబ్దాల కాలం నాటిదని, శిథిలావస్థకు చేరుకుందంటున్నారు. దీని స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రొయ్యూరు(తోట్లవల్లూరు)

చెపల చెరువుకు వేలం

వానపాముల పంచాయతీకి రూ.21 లక్షలు ఆదాయం

పెదపారుపూడి : వానపాముల పంచాయతీ చేపల చెరువుకు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ వేలంపాట ద్వారా పంచాయతీకి రూ.21 లక్షల 5 వేలు ఆదాయం వచ్చిందన్నారు. చెరువును బేతవోలుకు చెందిన గూడవల్లి నాగసుధాకర్ దక్కించుకున్నారన్నారు. మూడు సంవత్సరాలకు ఈ చెరువు లీజు కొనసాగుతుందన్నారు కార్యక్రమంలో సర్పంచ్ ఎలిసి డేవిడ్‌రాజు, కార్యదర్శి, ఎలీషారావు, పాటదారులు పాల్గొన్నారు.

సత్ఫలితాలిస్తున్న ఫిజియోథెరపి క్యాంప్

పెదపారుపూడి : భవిత కేంద్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 10 మంది చిన్నారులకు ఫిజియోథెరపి నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పుట్టుకతోనో లేదా పుట్టిన తరువాత మెదడు, నరాలు, కండాలు జబ్బులు కలిగిన పిల్లలకు శారీరక భాగాలు పనిచేయకపోవడం వంటి వాటికి ఫిజియోథెరపి మెరుగైన ఫలితాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ హరిబాబు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల్లో విజిలెన్స్ తనిఖీలు

పెదపారుపూడి : పెదపారుపూడిలోని రైస్ మిల్లులపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెంకటకనకదుర్గ రైస్‌మిల్లుల్లో తనిఖీలు నిర్వహించారు. రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్టు సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. మిల్లులో తనిఖీలు చేయగా ఎటువంటి రేషన్ బియ్యం దొరకకపోవడంతో అధికారులు వెనుతిరిగివెళ్ళిపోయారు. దాడుల్లో విజిలెన్స్ ఆర్ఐ భగీరథ, విజిలెన్స్ ఏఎస్‌వో ప్రసాద్, ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్‌వో అజయ్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర

డీఎస్‌వో నాగేశ్వరరావు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో గురువారం రాత్రి జిల్లా పౌరసరఫరాల అధికారి జి.నాగేశ్వరరావు పల్లెనిద్ర చేపట్టారు. పంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. గ్రామంలో 500 ఎల్ఈడీ బల్బులు అవసరమని కార్యదర్శి తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని, కలాస్‌మాలపల్లి, దళితవాడల్లో కమ్యూనిటీహాళ్లు నిర్మించాలని గురుమూర్తి సూచించారు. ఎస్సీ హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉంటోందనడంతో దానిని వెలుగు ఏపీఎంకు అప్పగిస్తున్నట్టు డీఎస్‌వో తెలిపారు. కరకట్టపై ఆక్రమణలను తొలగిస్తే తాను సొంత ఖర్చులతో బస్‌షెల్టర్ నిర్మిస్తానని తోట సాయిబాబు తెలిపారు. పంచాచతీ తీర్మానం చేయాలన్నారు. ఎంపీడీవో పద్మసుధ అందుబాటులో ఉండటం లేదని గ్రామస్థులు ఆరోపించారు. సబ్‌స్టేషన్ రోడ్డులో ఆక్రమణలను తొలగించాలని, షాధీఖానా నిర్మాణానికి ఇచ్చిన స్థలం వివాదాన్ని పరిష్కరించాలని మైనార్టీ నాయకుడు దౌలా కోరారు. ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని డీఎస్‌వో తెలిపారు.


తోట్లవల్లూరులో సమీక్ష నిర్వహిస్తున్న డీఎస్‌వో నాగేశ్వరరావు

కాలుష్య నివారణకు కృషి చేయాలి

● శిక్షణ తరగతుల్లో ఎంపీడీవో రామనాథం

కూచిపూడి : కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఘన, వ్యర్థ నిర్వహణ జిల్లా కో-ఆర్డినేటర్ రామనాథం అన్నారు. మొవ్వ నిర్వహణ కేంద్రంలో శుక్రవారం మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమం నిర్వహించారు. రామనాథం మాట్లాడుతూ ప్రతీ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్వహణ కేంద్రాలు నెలకొల్పాలని సూచించారు. గ్రామాల్లో చెత్తను డ్రెయినేజీల్లో, రోడ్లపై వేయరాదన్నారు. కుళ్లిపోయిన చెత్తను తడి చెత్త, కుళ్లని స్వభావం గల చెత్తను పొడిచెత్త అని అంటారని, ఇవి వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు తరలించి వేరు చేయాలన్నారు. తడి చెత్త ద్వారా వానపాముల ఎరువును తయారు చేయటమే కాకుండా పొడి వ్యర్థాలను సైతం అమ్మకాలు జరుపవచ్చునన్నారు. దీని ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. రీసోర్స్‌పర్సన్ మార్కండేశ్వరరావు, ఫీల్డ్ టెక్నికల్ కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, ఎంపీడీవో ఆనందరావు, ఇన్‌చార్జి ఈవోఆర్డీ రామ్మోహనరావు, ఏపీవో రామ్మోహనరావు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో రామనాథం

ఇంటర్వ్యూకు 247 మంది హాజరు

పెదపారుపూడి : కార్పొరేషన్ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఎస్సీలు 155, బీసీ 54, ఎస్టీ 18, కాపు 15, మైనారిటి 4 , క్రిస్టియన్ మైనారిటి ఒకటి చొప్పున మొత్తం 374 మందికిగాను 247 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. 22వ తేదీన కమిటీ సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేసి ఫైనల్ జాబితాను బ్యాంకులకు పంపుతామన్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నేటి నుంచి

పమిడిముక్కల: వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాల మంజూరుకు శనివారం నుంచి 21వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో తుంగల స్వర్ణలత తెలిపారు. వీరంకిలాకు కేడీసీసీ, కపిలేశ్వరపురం, మేడూరు, పెనమకూరు ఎస్‌బీఐ పరిధిలోని వారికి శనివారం, 21న వీరంకిలాకు, కృష్ణాపురం, శ్రీకాకుళం ఆంధ్రా బ్యాంకులు, మంటాడ సెంట్రల్ బ్యాంకు, పమిడి ముక్కల సప్తగిరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు జరుపుతాయన్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: నేనేరాజు.. నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 39.00, వంగ 24.00, బెండ 18.00, పచ్చిమిర్చి 26.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 57.00, దొండ 16.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్ళ హైబ్రిడ్ 22.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

పోలీసు బందోబస్తుతో..

నిడుమోలులో ఆక్రమణల తొలగింపు

కూచిపూడి : విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నిడుమోలులో దుకాణాలు, గృహాలను రెవెన్యూ అధికారులు, పోలీసు బందోబస్తు నడుమ తొలగింపునకు శుక్రవారం చర్యలు చేపట్టారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కూచిపూడి ఎస్సై అనిల్ సిబ్బందితోపాటు మచిలీపట్నంకు చెందిన స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ రామానాయక్ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ 9 అధికారులు, పలువురు వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది ఆక్రమణ తొలగింపులో పాల్గొన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టడానికి ముందుగానే పలువురు దుకాణదారులు, గృహస్థులు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. రెండురోజుల క్రితం స్టే తొలగిపోవటంతో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ రామానాయక్ తెలిపారు.



ఆక్రమణలను తొలగిస్తున్న విస్తరణ అధికారులు

పల్లెనిద్రతో గ్రామానికి ప్రయోజనం

- మండల ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు

పెదపారుపూడి : పల్లెనిద్రతో ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిచండం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు అన్నారు. గురువిందగుంటలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులతో కలిసి సమావేశం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండు,మూడు రోజుల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్య మెరుగు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, తహసీల్దార్ ఆదిల్, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, సర్పంచ్ కలుగూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సజ్జా వెంకటరాధిక, ఏపీఎం కృపావేణి, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు

చంద్రన్న బీమా చెక్కు అందజేత

మేడూరు (పమిడిముక్కల): మేడూరు శివారు ముత్రాసిపాలెంలో శుక్రవారం ముళ్లపూడి సద్గుణరావుకు చంద్రన్న బీమా చెక్కును మండల టీడీపీ ప్రధానకార్యదర్శి కొల్లూరు బాబ్జి అందజేశారు. ఇటీవల ముళ్ళపూడి శ్యామల గుండెపోటులో మృతి చెందటంతో చంద్రన్న బీమా కింద రూ. 5వేలు మంజూరైంది.

కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయండి

డీఎల్‌పీవోను కోరిన ప్రజాప్రతినిధులు

పాములలంక(తోట్లవల్లూరు) : పంచాయతీల్లో కార్యదర్శులు లేకపోవడంతో పరిపాలన కుంటుపడుతోందని, ప్రజలకు సమస్యలు పరిష్కారం కావడంలేదని, అందవల్ల ఖాళీలను భర్తీ చేయాలని విజయవాడ డీఎల్‌పీవో చంద్రశేఖర్‌ను ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి కోరారు. జ్వరాలు ప్రబలుతుండడంతో శుక్రవారం పాములలంక వచ్చిన ఆయన గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, వైస్ ఎంపీపీ పి.ఎస్.కోటేశ్వరరావు, ఎంపీడీవో ఎస్.ఇ.పద్మసుధ, తహసీల్దార్ జి.భద్రు, ఈవోపీఆర్డీ అరుణకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి డాక్టర్ గోపాలనాయక్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జ్వరం బాధితులను పరామర్శించారు. ఎంపీపీ, డీఎల్‌పీవో మాట్లాడుతూ ఒక్కొక్క కార్యదర్శి మూడు నాలుగు పంచాయతీలను సందర్శించాల్సి వస్తుందన్నారు. అందువల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడంలేదన్నారు.



డీఎల్‌పీవో చంద్రశేఖర్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి తదితరులు

పాములలంకను తోట్లవల్లూరు క్లస్టర్‌లో కలపాలి

పాములలంక పంచాయతీని భద్రిరాజుపాలెం క్లష్టర్‌లో కలపటం వల్ల చాలా ఇబ్బందిగా ఉంటోందని మాజీ ఎంపీటీసీ సభ్యుడు పొత్తూరు రవి తెలిపారు. ప్రజలందరు నిత్యం తోట్లవల్లూరు వెళతారని, భద్రిరాజుపాలెం వెళ్ళరని తెలిపారు. తమకు అతి దగ్గరగా ఉన్న తోట్లవల్లూరు పంచాయతీ క్లష్టర్‌లో చేరిస్తే తమ కష్టాలు తొలగుతాయన్నారు.

కార్యదర్శులతో సమావేశం

భద్రిరాజుపాలెం పంచాయతీలో శుక్రవారం డీఎల్‌పీవో చంద్రశేఖర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వైరల్ జ్వరాలు తీవ్రమవుతుండటంతో గ్రామాల్లో పరిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు. వాటర్‌ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

పెదమద్దాలిలో మీ ఇంటికి మీ భూమి



పాస్‌బుక్ అందజేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి

పామర్రు : పెదమద్దాలిలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి నిర్వహించారు. తహసీల్దార్ ఎం. పద్మాకుమారి మాట్లాడుతూ అడంగళ్ళలో మార్పులు, చేర్పులకు సరైన పత్రాలు సమర్పిస్తే తాము సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బందెల జయరాజు, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు కానుకొల్లు రామారావు, లంకా మీనా, శివకుమార్, పద్మావతి పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ గ్రామసభలు


తోట్లవల్లూరు : తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలో రైతుల నుంచి 42 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ జి.భద్రు తెలిపారు. ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ ఏడుకొండలు, వీఆర్వో బి.నాగేశ్వరరావు, వ్యవసాయాధికారి జరీనా తదితరులు పాల్గొన్నారు. ఈ నెల ఒకటి నుంచి ప్రారంభమైన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయని భద్రు తెలిపారు. యాకమూరులో 17, గరికపర్రులో 6, కుమ్మమూరులో 3, కనకవల్లిలో 6, పెనమకూరులో 22, చాగంటిపాడులో 22, దేవరపల్లిలో 31, గుర్విందపల్లిలో 7, మధురాపురంలో 5, ఐలూరులో 42, ములకలపల్లిలో 2, భద్రిరాజుపాలెంలో 54, పాములలంకలో 17, చినపులిపాకలో 24, బొడ్డపాడులో 52, రొయ్యూరులో 22 అర్జీలు వచ్చాయని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం రేపు

పామర్రు : విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అకిరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ నెల 20వతేదీ ఉదయం 10 గంటల నుంచి సీనియర్ సిటిజన్స్ కార్యాలయం వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘాధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

జనరల్ స్టడీస్ - బయాలజీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రోస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) పళ్లు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫీ' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియా బి) యూరియా
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప
21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియా బి) మలేరియా
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియా
సి) ఫైలేరియా డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కువ బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'పెరికాన్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేదస్సు ఎ. మైటోకాండ్రియా
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. 'హెర్పిస్' అనే వ్యాధిని కలుగజేసేది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సీ : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్



46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ
47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. ఐటన్, మిల్సి, పాడిస్గా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - మెరైన్ ఇంజనీర్స్ పోస్టుల భర్తీకి ఉద్దేశించిన 'జిఎంఇ(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్సు ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

రైతు బజారులో ఫామ్ టు హోమ్ ప్రారంభం

గుడివాడ టౌన్ : వినియోగదారులు ఆర్డర్ ఇచ్చిన వెంటనే పలు రకాల కూరగాయలు గ్రేడింగ్ చేసి సంబంధిత చిరునామాకు పంపే కార్యక్రమం 'ఫామ్ టు హోమ్' ప్రవేశపెట్టినట్టు రైతుబజారు ఈవో పార్ధసారథి శుక్రవారం తెలిపారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు రాంబాబు సూచనలతో గుడివాడ రైతు బజారులో ఫామ్ టు హోమ్ ప్రారంభించామన్నారు. అన్ని రకాల కూరగాయలు కనీసం ఐదు కేజీలు ఉండే విధంగా వినియోగదారులు ఆర్డర్ ఇస్తే గ్రేడింగ్ చేసి వినియోగదారుని చిరునామాకు పంపిస్తామన్నారు. రైతు బజారు బోర్డు రేటు కంటే కిలో రూ. 5 నుంచి రూ. 6 ఎక్కువగా ఉంటుందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఇ- రైతు బజారు కృష్ణా ఫామ్‌టుహోం యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తే కూరగాయల ధరల పట్టిక కూడా తెలుస్తుందన్నారు. ఒక్కసారి ఆర్డర్ బుక్ చేస్తే క్యాన్సిల్ చేయడం కుదరదన్నారు.



మల్లాయిపాలెంలో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో విక్టర్

కాచి, చల్లార్చిన నీటిని తాగాలి

గుడివాడ రూరల్ : మండలంలోని ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని డీఎల్‌పీవో విక్టర్ సూచించారు. జ్వరాలబారిన పడిన మల్లాయిపాలెం గ్రామాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్రామస్థులు కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, నిల్వ నీరు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు పాటించి ప్రజలు ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఈవోపీఆర్డీ శైలజ, మండల వైద్యాధికారి దుర్గాప్రసాదరావు, వైద్య సిబ్బంది, కార్యదర్శి రామ్మోహన్‌రావు, సర్పంచ్ సాబెరుల్లాబేగ్ పాల్గొన్నారు.



అధికారులు మారినా బోర్డులో మారని పేర్లు

అధికారులు మారారు...బోర్డు మారలేదు

గుడ్లవల్లేరు : అధికారులు మారినా ప్రజలకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన బోర్డులో పేర్లు మార్చని సంఘటన గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో వద్ద వెలుగుచూసింది. పౌర సమాచార అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇద్దరూ మారిపోయి నెలలు గడుస్తున్నప్పటికీ వారి పేర్లే దర్శనమిస్తున్నాయి. పౌర సమాచార అధికారి వి. విజయ్‌కుమార్ పదవీ విరమణ జరిగి పది నెలలు గడిచింది. ఆ పోస్టులో మధుసూదనరావు చేరి దాదాపు ఆరు నెలలు గడిచినా పేరు మారలేదు. ఎంపీడీవో బదిలీపై వెళ్ళి మూడు నెలలు గడిచింది. కొత్త ఎంపీడీవో ఎ.వి.రమణ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు గడిచినా వారి వివరాలు తెలిపే బోర్డు మారకపోవడం శోచనీయం.

పశువులను రోడ్లపైకి వదిలితే జరిమానా

గుడివాడ టౌన్ : పశువులను రోడ్లమీదకు వదిలితే యజమానులకు జరిమానా విధిస్తామని మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు. కమిషనర్ చాంబర్‌లో పోలీస్, ట్రాఫిక్, వెటర్నరీ అధికారులు, పశువుల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పశువులు రోడ్ల మీదకు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, డివైడర్లపై ఏర్పాటు చేసిన మొక్కలు తినడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. పశువులను రోడ్లమీదకు వదిలితే వాటిని బందెల దొడ్డికి తరలించి పశువుల యజమానులకు భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. వన్‌టౌన్ సీఐ ఎం.వి.దుర్గారావు పశువుల తరలింపులో సహకారం అందిస్తామని చెప్పారు. వెటర్నరీ అధికారి ప్రసాద రావు, టూటౌన్ ఎస్సైలు చంటిబాబు, శ్రీహరిబాబు, ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు 23న

గుడివాడ టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి, కాపు, క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు 23వ తేదీన కమ్మవారి సత్రంలో హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత సర్టిఫికెట్‌లు, రేషన్, ఆధార్, కుల, నివాస ధ్రువీరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు.



గంగాధరపురం, మల్లాయిపాలెం, బిళ్లపాడులలో పేరుకుపోయిన చెత్తగుట్టలు, మురుగు

మంచాన పడిన మేజర్ పంచాయతీలు

● పారిశుధ్యం అధ్వానం ● ప్రతి ఇంట్లో జ్వరపీడితులు

గుడివాడ రూరల్ : రూరల్ మండలంలో పలు మేజర్ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. విష జ్వరాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. 21 గ్రామ పంచాయతీలలోని ప్రజలు గుడివాడని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మేజర్ పంచాయతీలలో వార్డుకు ఐదారుగురు జ్వరాల బారిన పడినవారిలో ఉన్నారు. మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో 25 మందికిపైగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఒక్కో గృహంలో ఇద్దరు, ముగ్గురు వైరల్ ఫీవర్ సోకిన వారు ఉన్నారు. మండలంలో గత 20 రోజులుగా ప్రజలు వైరల్ ఫీవర్‌లతో ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామాల్లో చాలా మంది మంచానపడ్డప్పటికీ ప్రజలను పట్టిం చుకునే అధికారులు కరువయ్యారు. పారిశుధ్యం లోపించడం వల్ల వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నట్లు చెపుతున్నారు రోడ్లపై మురుగు, డ్రైనేజీలను రోజుల తరబడి శుభ్రం చేయకపోవడం, చెత్తా చెదారం పారి శుధ్యం అధ్వానంగా తయారైంది. సిబ్బంది సక్ర మంగా పనిచేయకపోవడం, కార్యదర్శులకు రెండు, మూడు పంచాయతీలు ఉండడం వల్ల ఈ ఏ పంచాయతీకి న్యాయం చేయలేని పరిస్థితి నెల కొంది. వర్షాకాలం వచ్చినప్పటికీ కొన్ని పంచాయ తీలలో బ్లీచింగ్ పౌడర్ నిల్వ లేని దుస్థితి నెలకొంది. 70 శాతం పంచాయతీలలో బ్లీచింగ్, దోమల నివారణ బాల్స్ వేసిన దాఖలాలు లేవు. రికార్డుల్లో మాత్రం పారిశుధ్య పనులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చూపుతున్నారు. పాతకాలం నాటి తుప్పుపట్టిన పైపుల లీకేజి కారణంగా తాగునీరు కలుషితమై అంటువ్యాదులు ప్రబలుతున్నాయి. ట్యాంక్ వాచర్‌లపై అజమాయిషీ లేకపోవడం వల్ల తాగు నీటి శుద్ధిలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. మేజర్ పంచాయతీలైన మల్లాయిపాలెం, బిళ్ళపాడు, మోటూరు, బొమ్ములూరు, దొండపాడు తదితర గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో కామెర్లు, టైఫాయిడ్ ఉన్నట్లు తెలియవచ్చింది. గత రెండు రోజులుగా మల్లాయిపాలెంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పర్చి, వైద్య సిబ్బంది ప్రతినిత్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

యుద్ధప్రాతిపదికన చర్యలు

కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతి పదికన పారిశుధ్యం పనులు చేయిస్తాం. డ్రైనేజీ వ్యవస్థను ప్రతిరోజు క్లీనింగ్ చేయిస్తాం. వ్యాధుల నివారణ చర్యలు చేపడతాం.

- శైలజ, ఈవోపీఆర్డీ

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం

తాగునీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. పైపులకు పంచాయతీ పాలకవర్గాలు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించుకోవాలి. కార్యదర్శుల పర్యవేక్షణ గట్టిగా ఉండాలి. మల్లాయి పాలెంలో రక్షిత తాగునీటి ట్యాంక్‌లను క్లీనింగ్ చేయించాం.

-అట్లూరి వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

యలవర్తికి బీజేపీ నాయకుల సత్కారం

గుడివాడ టౌన్ : పట్టణాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, పేద ప్రజలకు 11 వేల ఇళ్ళు మంజూరుచేయించిన మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అభినందనీయులని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సూరే లక్ష్మీనారాయణ(గాంధీ) అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో యలవర్తిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. మహిళా మోర్చ రాష్ట్ర నేత గుళ్ళపల్లి పద్మిని మహేష్, బీజేపీ నేతలు రాజశేఖర్, గుంజా సతీష్, యోగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

గుడ్లవల్లేరు : దళితుల మనోభావాలు రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడడాన్ని మండల మాలమహానాడు నాయకులు ఖండించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మువ్వల అవినాష్, దారం నిరంజన్‌రావు, గురజ సాంబశివరావు, దేవ తదితరులు పాల్గొన్నారు.

మల్లాయపాలెంలో పరిస్థితి మెరుగుకు చర్యలు



అధికారులకు వివరాలు తెలుపుతున్న డాక్టర్ దుర్గాప్రసాదరావు

గుడివాడ రూరల్ : మల్లాయిపాలెంలో పరిస్థితి మెరుగుకు చర్యలు తీసుకున్నట్టు ఈవోపీఆర్డీ శైలజ చెప్పారు. మల్లాయిపాలెం గ్రామాన్ని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావుతో కలిసి ఆమె సందర్శించారు. వైద్యశిబిరాన్ని పరిశీలించారు. పారిశుధ్య పనులు త్వరగా పూర్తిచేసి వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాగునీటి ట్యాంకర్ల ద్వారా మల్లాయి పాలెం గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. తాగునీటి ట్యాంక్‌లను, ఫిల్టర్‌బెడ్‌లను శుభ్రం చేయిస్తున్నామన్నారు. మండల వైద్యాధికారి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ మల్లా యిపాలెంలో రక్త నమూనాలు సేకరించామన్నారు. ప్రస్తుతం మాత్రం వైరల్ జ్వరాలుగానే భా విస్తు న్నామన్నారు. ప్రతిక్షణం తమ వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తున్నారన్నారు. సర్పంచ్ సాబెరు ల్లాబేగ్, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోటా	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	20	క్యారెట్	56	దోస	12	బీన్స్	56
దొండ	15	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	46
కాకర	12	ఉల్లిపాయలు	20	చేమదుంప	25		
మిర్చి	18	గోరుచిక్కుడు	18	క్యాబేజి	18		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,150 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,738 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

బండిపాలెంలో రెవెన్యూ గ్రామసభ



భూములకు సంబంధించిన తప్పు ఒప్పులు, మార్పులు చేర్పులకు సంబంధించిన వివరాలను అందజేసి రికార్డులను సవరించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ కొండలరావు సూచించారు. శుక్రవారం బండిపాలెంలో 'మీ ఇంటికి మీ భూమి' రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. అండగల్, పాస్‌పుస్తకాలు, మార్పులు, చేర్పుల కోసం 90 అర్జీలు అందినట్లు వీఆర్వో తెలిపారు. కార్యక్రమంలో పెంట్యాల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. **– జగ్గయ్యపేటరూరల్**

ముస్లింలకు రిజ్వరేషన్ కల్పించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

జగ్గయ్యపేటరూరల్: ముస్లింలకు రిజ్వరేషన్ కల్పించాలని జగ్గయ్యపేట మండల ముస్లిం నాయకులు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు చిల్లకల్లులో వినతిపత్రాన్ని అందజేశారు. ముస్లింలలో ఇంటిపేరులో షేక్, పఠాన్, సయ్యద్‌లు ఉండటంతో అలా ఇంటి పేరులేని ముస్లింలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సయ్యద్ బాలసైదా, బుడే, సత్తార్, బుజ్జి పాల్గొన్నారు.

'చలో కృష్ణా యూనివర్సిటీ' నేడు



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

జగ్గయ్యపేట: కృష్ణా యూనివర్సిటీ నిర్వహణకు రూ.100కోట్లు కేటాయించాలని, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి, సకాలంలో ఫలితాలు విడుదల చేయాలని, విజయవాడలో యూనివర్సిటీ సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు 19న చలో కృష్ణా యూనివర్సిటీ ఆందోళన నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ నేత బి.రాము తెలిపారు. ఆందోళనలో విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు.

వస్త్ర, అన్నదానం

ప్రముఖ వస్త్రవ్యాపారి కొంకిమళ్ల నాగేశ్వరరావు సతీమణి సత్యవతి 12వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంద సాయి ఆలయం వద్ద పేదలకు అన్నదానం, ఇంటివద్ద పేదలకు వస్త్ర దానం నిర్వహించారు. కోటేశ్వరరావు, కాశీవిశ్వనాథం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

- జగ్గయ్యపేట



తటాకాలను తలపిస్తున్న పాఠశాలలు





వర్షపునీటితో చిల్లకల్లు జడ్పీపాఠశాల, తొర్రగుంటపాడు జిల్లా పరిషత్ పాఠశాల

జగ్గయ్యపేటరూరల్ : అల్పపీడన ద్రోణితో కురుస్తున్న వర్షాలకు వివిధ గ్రామాల్లోని పాఠశాలల ప్రాంగణాలు వర్షపునీటితో తటాకాలను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ పనుల ద్వారానైనా పాఠశాల గ్రౌండ్స్‌ను మెరక చేయాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు. మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు ప్రత్యేక గదులు లేకపోవడంతో తాటాకు పాకలలోనే కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్నారు. జోరున వర్షం కురుస్తుండటంతో ఏజెన్సీ నిర్వాహకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆయా పాఠశాలలో వంట షెడ్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



తాటాకుల పాకలో మధ్యాహ్న భోజనం తయారీ

లక్ష గాజులతో రజిత శ్రీమహాలక్ష్మికి పూజలు



గాజులతో పూజలు అందుకున్న మహాలక్ష్మి

జగ్గయ్యపేట: పట్టణంలో అద్దాల బజార్‌లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి లక్ష గాజులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని, అష్టైశ్వర్య ప్రదాయిని అయిన మహాలక్ష్మికి సువాసిని స్త్రీలు కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు స్వయంగా సమర్పించిన గాజులను తోరణాలుగా మార్చి మహిళా భక్తులు విశేషంగా అలంకరించారు. దేవస్థానం ప్రైవేట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణ శుక్రవారం సందర్బంగా పట్టణంలో నకాసి బజార్‌లోని కనకదుర్గ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలు నిర్వహించారు. అమ్మవారికి గాజులతో అలంకరణ చేశారు. తొలుత అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.

వైభవలక్ష్మికి సామూహిక కుంకుమపూజలు

శ్రావణమాసం సందర్భంగా స్థానిక ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవస్థానంలోని శ్రీవైభవలక్ష్మీ సహిత అష్టలక్ష్మి అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు భరద్వాజశర్మ ఆధ్వర్యంలో సువాసినిలు పూజలు నిర్వహించారు.

అన్నాభిషేకాలు, రుద్రహోమాలు

పట్టణంలో పలు శివాలయాల్లో శ్రావణ మాస మాసశివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రభూమిలో ఉన్న కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం (మఠం)లో ప్రత్యేకంగా అన్నాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. పెద్ద శివాలయం, మార్కండేయస్వామి, నాగలింగేశ్వరస్వామి, భవాని ముక్తేశ్వరస్వామి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీ పార్వతీ సహిత ఓంకారేశ్వరస్వామి ఆలయాల్లో మాసశివరాత్రి సందర్భంగా అన్నాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు.



రుద్రహోమ పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

ఆనందసాయి ఆలయంలో...


స్థానిక శ్రీఆనందసాయి ఆలయం వద్ద శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సువాసిని స్త్రీలు పెద్దసంఖ్యలో పాల్గొని అర్చనలు చేశారు. దేవస్థానం అర్చకులు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

లోక కల్యాణార్థం ప్రత్యేక హోమాలు

శ్రీముత్యాలమ్మ దేవస్థానంలో లోక కల్యాణార్థం శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. వర్షాలు బాగా కురవాలని వరుణహోమం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రుద్రహోమం, సకల సౌభాగ్యాలు కలిగించాలని చండీహోమం నిర్వహించారు. దేవస్థానం ప్రైవేట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పన మణికుమార్, పిచ్చయ్య ఇతర కుటుంబసభ్యులు హోమంలో పాల్గొన్నారు. కమిటీ ప్రతినిధులు కొత్తా రమేష్, యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్‌ల భక్తులకు ఏర్పాట్లు చేశారు.



ముత్యాలమ్మ దేవస్థానంలో చండీహోమం



విశేషాలంకరణలో ఆనందసాయి



ఆనందసాయి ఆలయంలో వరలక్ష్మి



సామూహిక కుంకుమార్చనలు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	13.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	14.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	15.8.17 వరకు	08654 - 225666	9848824365

పొంగి పొర్లుతున్న వాగులు


ముచ్చింతాల- తాళ్లూరు గ్రామాల మధ్య నడివాగు వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు


ముచ్చింతాల క్రైస్తవ శ్మశానవాటిక చుట్టూ వర్షపు వరదనీరు


అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న దూళ్లవాడు వాగు

పెనుగంచిప్రోలు: మండలంలో శుక్రవారం భారీ వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. మండలంలోని ముచ్చింతాల, తాళ్లూరు గ్రామాల మధ్య ఉన్న నడివాగు పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు గ్రామాల మధ్య ఉన్న దూళ్లవాగుతోపాటు పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్ని పొలాల్లో నీళ్లు నిలబడ్డాయి. మొత్తం మీద ఈ వర్షం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగింది.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు


అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన మహిళలు


అమ్మవారికి బోనాలు చెల్లిస్తున్న భక్తులు

పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ దేవస్థానంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహించారు. అమ్మవారి నిత్య కల్యాణ మండపం వద్ద వరలక్ష్మీ అమ్మవారిని ప్రత్యేక వేదికపై అలంకరించి చైర్మన్ కర్ల వెంకటనారాయణ, ఈవో రఘునాథ్ దంపతులు, ధర్మకర్తలు ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మొత్తం సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్న మహిళల కోసం దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు మర్రెబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాల పూజలు నిర్వహించారు. దేవస్థాన పురోహితుడు శివరాంబొట్ల ఆంజనేయ శర్మ వరలక్ష్మి వ్రతం పూజా విధానాన్ని మహిళలకు వివరించి శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానంవారి సౌజన్యంతో ఈ వ్రతానికి సంబంధించిన అన్ని పూజా ద్రవ్యాలను ఏర్పాటు చేశారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ సుమారు రెండు వేలమందికి పైగా మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవో, చైర్మన్‌లతో పాటు ధర్మకర్తలు మాదల వనజ, కోడే వెంకటేశ్వర్లు, బొల్లం లింగయ్య, తునికిపాటి రామాచారి, ఏఈవో మేడా గోపాలరావు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 24, వంగ (గుండ్రం)24, బెండ 19, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 22, కాకర 15, బీర 12, క్యాబేజి --, క్యారెట్ 47, దొండ 17, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 19, దోస 11, సొర 6/5, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 25, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 22, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 56, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 120, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ 24, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

మూడో రోజుకు గ్రామీణ డాక్‌సేవక్ సమ్మె

పెనుగంచిప్రోలు: ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. పెనుగంచిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలోని 13 గ్రామాల ప్రజలు మూడురోజులుగా పోస్టల్ సేవల అందకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కమలేష్ చంద్ర కమిటీని అమలు చేయాలని సంఘ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, సీహెచ్ ఏడు కొండలు తదితరులు కోరారు.

ఈ-పోస్ లేకుండా ఎరువులు విక్రయిస్తే లైసెన్సు రద్దు


డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సీసీ శివప్రసాద్

జగ్గయ్యపేట: ఈ-పోస్ విధానంలో ఎరువులు విక్రయించని వ్యాపారుల లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ కమాండ్ కంట్రోల్ ఏవో కె.శివప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం జగ్గయ్యపేట వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లు, ఎరువుల వ్యాపారం నిర్వహించే సొసైటీల ప్రతినిధులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఈ-పోస్ యంత్రాల పనితీరు, సాఫ్ట్‌వేర్ సమస్యలపై డీలర్లు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. నందిగామ ఏడీఏ కల్యాణ్‌కుమార్, ఏవో ఖాసీంలు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ-పోస్ లేకుండా విక్రయించితే కఠినచర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ట్రాఫిక్‌ను నియంత్రించండి

వత్సవాయి: ఆరు రోడ్ల కూడలిగా ఉన్న మక్కపేట చౌరస్తా వద్ద వాహనాలను క్రమబద్ధీకరించేందుకు ప్రతిరోజు ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానానికి మక్కపేట నుంచి వాహనాలు వెళ్లవలసి ఉంది. శుక్ర, ఆదివారాల్లో వాహనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ వాహనాలే కాకుండా సిమెంట్ లారీలు, విద్యార్థులు, బస్సులు, ఆటోలతో ట్రాఫిక్ నిచిచిపోతుంది. ఈ రహదారి మీదుగనే మక్కపేట నుంచి రాజమండ్రి, భద్రాచలం, ఖమ్మం, తెలంగాణ ప్రాంతం నుంచి విజయవాడకు వెళ్లే వాహనాలు ఈ రహదారి మీదుగానే వెళ్తుంటాయి. ఇంత రద్దీగా ఉండటం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విజయవాడ సింగిల్ డ్యూటీపై ఎన్ఎంయూ ధర్నా

జగ్గయ్యపేట: విజయవాడ డబుల్ డ్యూటీని సింగిల్ డ్యూటీగా మార్చటాన్ని నిరసిస్తు ఎన్ఎంయూ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా చేశారు. ఓ వైపు వర్షం కురుస్తున్నా కార్మికులు ఆందోళన చేశారు. సీనియారిటీ ప్రకారం కండక్టర్ చార్టులను ఖాళీ చేయాలని నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు చిలకా నాగేశ్వరరావు, గంటా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల ప్రచారంలో తాతయ్య

జగ్గయ్యపేట: కర్నూల్ జిల్లా నంద్యాల ఉప ఎన్నికలో శుక్రవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రచారం నిర్వహించారు. మంత్రి సిద్ధా రాఘవరావుతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి, బహిరంగ సభల్లో ప్రసంగించారు.

మెగా రక్తదాన శిబిరం రేపు

జగ్గయ్యపేట: చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 20న స్థానిక జేఆర్సీ కళాశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు సయ్యద్ మౌలాలీ, షేక్ మోసిన్ అహ్మద్‌లు తెలిపారు. కార్యక్రమంలో మెగా అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డెవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రోస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సింద్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సింద్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్క్యులర్ డిస్ట్రోఫీ' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

ఆంధ్రజ్యోతి
17
నందిగామ
కృష్ణా ● శనివారం 19 ఆగస్టు 2017

మూడో రోజుకు జీడీఎస్‌ల సమ్మె

కంచికచర్ల: తమ డిమాండ్ల సాధనకు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పోస్టల్ ఉద్యోగులు (జీడీఎస్) చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరింది. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో మొత్తం 90 గ్రామీణ పోస్టాఫీసులు మూతబడ్డాయి. నగదు లావాదేవీలు నిలిచిపోవటంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌డీలు కూడా తీసుకోవడంలేదు. ఉత్తరాల బట్వాడా పూర్తిగా నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన కోర్కెలను ఆమోదించాల్సిందిగా ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, సి.హెచ్.ఏడుకొండలు కోరారు.

రైతుబజార్లలో తక్కువ ధరకు ఉల్లి

విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల

నందిగామ: ప్రజల అవసరాల నిమిత్తం ఉల్లిపాయల ధరలు తగ్గించి విక్రయించేందుకు ప్రభుత్వం రైతుబజార్ల ద్వారా సరఫరా చేస్తుందని నందిగామ ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. రైతుబజార్‌లో శుక్రవారం ఉల్లిపాయల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రవాణా చార్జీలు ప్రభుత్వం భరించి ఉల్లి పండుతున్న ప్రాంతాల నుంచి నేరుగా రైతుబజార్లకు సరఫరా చేస్తుందన్నారు. దీనివల్ల అటు రైతుకు గిట్టుబాటు ధర ఇస్తూనే ఇటు వినియోగదారుడికి తక్కువ ధరకు ఉల్లి అందిస్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి ధర నలభై రూపాయల వరకూ ఉందని, రైతుబజార్‌లో కేవలం 23 రూపాయలకే అందజేస్తున్నట్లు తెలిపారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగినా ప్రభుత్వం స్పందించి రైతులను, వినియోగదారులను


రైతుబజార్‌లో ఉల్లిపాయలు అందజేస్తున్న శ్రీనివాసరావు

ఆదుకుంటుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ రావెల అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఈ పోస్ విధానంలో ఎరువులు విక్రయించాలి

ఎరువుల విక్రయాలను డీలర్లు పూర్తిగా ఈ పోస్ విధానంలో నిర్వహించాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు సూచించారు. నందిగామ డివిజన్ ఎరువుల డీలర్ల సమావేశం శుక్రవారం మార్కెట్ యార్డులో జరిగింది. చిరుమామిళ్ల మాట్లాడుతూ భూసారానికి అనుగుణంగా ఎరువులు వినియోగం జరపాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఈపోస్ విధానం ప్రారంభించిందని, రైతులకు దీనిపై పూర్తి అవగాహన వచ్చే వరకూ డీలర్లు సహకరించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం పెద్దయెత్తున భూసార పరీక్షలు చేయించిందని, వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎరువుల వినియోగం జరగాల్సి ఉందన్నారు. ఇబ్బడిముబ్బడిగా ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతినడంతోపాటు రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని, అవసరాల మేరకు ఎరువుల వినియోగం జరిపేలా డీలర్లు కూడా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్ కమాండ్ కంట్రోల్ అధికారి జి.శివప్రసాద్, ఏడీఏ డి.రమణమూర్తి, ఏవోలు సాయిసింధు, భానుప్రకాష్, సురేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మిల్లులో ఆయిల్ శ్యాంపిల్స్ సేకరిస్తున్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి పూర్ణచంద్రరావు

ఆయిల్ మిల్‌లో తనిఖీలు

● 2500 లీటర్ల కల్తీ పామాయిల్‌ను సీజ్ చేసిన అధికారులు

నందిగామ: పాత బైపాస్ రోడ్డులోని శ్రీనివాసడాల్ అండ్ గ్రౌండ్ నట్ అయిల్ మిల్‌లో శుక్రవారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారులు అకస్మింగా దాడి చేశారు. మిల్లులోని రికార్డులు పరిశీలన చేసి 150 డబ్బాల్లో 2500 లీటర్ల కల్తీ ఫామాయిల్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కంట్రోల్ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మిల్లుయజమాని నిబంధనలను పాటించడం లేదన్నారు. ఆయిల్‌ను ల్యాబ్‌కు పంపి కల్తీ నిర్ధారణ చేసిన తరువాత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో నందిగామ పౌరసరఫరాల అధికారి ధరియా, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ డీలక్స్ గ్యాస్‌స్టౌవ్ సెంటర్‌లో తనిఖీలు

పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో లక్ష్మీ డీలక్స్ గ్యాస్‌స్టౌవ్ సెంటర్‌ను శుక్రవారం రాత్రి తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ అకస్మికంగా తనిఖీ చేశారు. రెండు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు. నాలుగు కిలోల ఎనిమిది సిలిండర్‌లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న షాపు యజమానిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చెరువులో పడి రైతు మృతి



కంచికచర్ల: కంచికచర్ల మండలం గండేపల్లిలో శుక్రవారం ఒక రైతు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. గ్రామానికి చెందిన రైతు మందా భాస్కరరావు భార్య పేరుతో కొద్ది సంవత్సరాల క్రితం ప్రభుత్వం చెరువు అలుగు సమీపంలో 30 సెంట్ల భూమి ఇచ్చింది. దానిని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నీటితో నిండింది. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన ఆయన చీకటి పడినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు పొలం వద్దకు వెళ్లి గాలించగా చెరువు వద్ద భోజనం క్యారేజీ కనిపించింది. చెరువులో గాలించగా భాస్కరరావు శవమై కన్పించాడు. మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతిచెంది ఉంటాడని గ్రామస్థులు భావిస్తున్నారు. భాస్కరరావుకు భార్య, ఒక కుమార్డు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సంఘటనతో గండేపల్లిలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఉచిత వైద్య శిబిరం రేపు

నందిగామరూరల్: మునగచర్ల పర్వతనేని సుభాష్ చంద్రబోష్ డ్రైవింగ్ స్కూల్ ఆవరణలో ఆదివారం ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ నకరికంటి విశ్వేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికండ సీతారామయ్య శుక్రవారం తెలిపారు. లయన్స్‌క్లబ్, వాణిజ్య మండలి, వాసవీ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో విజయవాడ ప్రవీణ్ కార్డియాలజి వైద్యులు మద్దిరాల ప్రవీణ్‌కుమార్ పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి ఈసీజీ, ఏకో, షుగర్ పరీక్షలను ఉచితంగా చేయడంతోపాటు మందులు అందజేస్తామని వారు తెలిపారు.

ఆధ్యాత్మికం....

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



నందిగామ: శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని శుకశ్యామలాంబ, మరిడీ మహలక్ష్మి, వాసవీ అమ్మవార్లకు శుక్రవారం ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు వాసవీ మాతకు ధాన్యలక్ష్మి అలంకారం చేశారు. భక్తులు పెద్దయెత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

దేవీ ఆలయాల్లో జగన్మాత నామస్మరణ



నందిగామరూరల్: మండలంలోని పలు దేవీ ఆలయాలు జగన్మాతనామస్మరణతో మార్మోగాయి. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా నాలుగో శుక్రవారం కావడంతో ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. గోళ్లమూడి శంభులింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రాజోలు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో పార్వతీదేవిని బ్రమరాంబదేవిగా అలంకరించి కుంకుమార్చనలు, శ్రీచక్ర నవవర్ణార్చన పూజలు నిర్వహించారు. పల్లగిరి గట్టుపై వేంచేసియున్న కనకదుర్గ, కనకమహాలక్ష్మి, జ్ఞానసరస్వతి త్రిమాతల ఆలయంలో అర్చకుడు సతీష్‌శర్మ అమ్మవార్లకు విశేష అలంకరణలు పుష్పార్చన, కుంకుమ పూజలు నిర్వహించారు. కూడలి సంగమేశ్వరస్వామి ఆలయంలో గంగా పార్వతీదేవిలకు అర్చకులు శ్రీనివాసశర్మ కుంకుమ పూజలు చేశారు.

సామూహిక లక్ష్మీ కుంకుమార్చనలు



నందిగామరూరల్ : హనుమంతుపాలెంలోని దాసాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సమరసత ఫౌండేషన్ టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వాయు నందనునికి పూజల అనంతరం సామూహిక లక్ష్మీ కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధార్మిక సలహా మండలి సభ్యులు కె.శ్రీనివాసరావు, ఎస్.హుస్సేన్‌రావులు మహిళలకు, పసుపు, కుంకుమ కంకణాలను అందజేశారు.

భక్తులతో ఆలయాలు కిటకిట



కంచికచర్లరూరల్ : శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా మహలక్ష్మి, శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే దర్శనానికి బారులు తీరారు. పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, జాకెట్ సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. గొట్టుముక్కలలో అంకమ్మ తల్లిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అర్చకుడు రంగనాథాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు పూజలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
నందిగామ
4
కృష్ణా ● శనివారం 19 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

మూడో రోజుకు జీడీఎస్‌ల సమ్మె

కంచికచర్ల: తమ డిమాండ్ల సాధనకు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న పోస్టల్ ఉద్యోగులు (జీడీఎస్) చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరింది. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో మొత్తం 90 గ్రామీణ పోస్టాఫీసులు మూతబడ్డాయి. నగదు లావాదేవీలు నిలిచిపోవటంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌డీలు కూడా తీసుకోవడంలేదు. ఉత్తరాల బట్వాడా పూర్తిగా నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన కోర్కెలను ఆమోదించాల్సిందిగా ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, సి.హెచ్.ఏడుకొండలు కోరారు.

రైతుబజార్లలో తక్కువ ధరకు ఉల్లి

విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల

నందిగామ: ప్రజల అవసరాల నిమిత్తం ఉల్లిపాయల ధరలు తగ్గించి విక్రయించేందుకు ప్రభుత్వం రైతుబజార్ల ద్వారా సరఫరా చేస్తుందని నందిగామ ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. రైతుబజార్‌లో శుక్రవారం ఉల్లిపాయల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రవాణా చార్జీలు ప్రభుత్వం భరించి ఉల్లి పండుతున్న ప్రాంతాల నుంచి నేరుగా రైతుబజార్లకు సరఫరా చేస్తుందన్నారు. దీనివల్ల అటు రైతుకు గిట్టుబాటు ధర ఇస్తూనే ఇటు వినియోగదారుడికి తక్కువ ధరకు ఉల్లి అందిస్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి ధర నలభై రూపాయల వరకూ ఉందని, రైతుబజార్‌లో కేవలం 23 రూపాయలకే అందజేస్తున్నట్లు తెలిపారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగినా ప్రభుత్వం స్పందించి రైతులను, వినియోగదారులను ఆదుకుంటుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ రావెల అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రైతుబజార్‌లో ఉల్లిపాయలు అందజేస్తున్న శ్రీనివాసరావు

ఈ పోస్ విధానంలో ఎరువులు విక్రయించాలి

ఎరువుల విక్రయాలను డీలర్లు పూర్తిగా ఈ పోస్ విధానంలో నిర్వహించాలని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు సూచించారు. నందిగామ డివిజన్ ఎరువుల డీలర్ల సమావేశం శుక్రవారం మార్కెట్ యార్డులో జరిగింది. చిరుమామిళ్ల మాట్లాడుతూ భూసారానికి అనుగుణంగా ఎరువులు వినియోగం జరపాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఈపోస్ విధానం ప్రారంభించిందని, రైతులకు దీనిపై పూర్తి అవగాహన వచ్చే వరకూ డీలర్లు సహకరించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం పెద్దయెత్తున భూసార పరీక్షలు చేయించిందని, వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎరువుల వినియోగం జరగాల్సి ఉందన్నారు. ఇబ్బడిముబ్బడిగా ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతినడంతోపాటు రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని, అవసరాల మేరకు ఎరువుల వినియోగం జరిపేలా డీలర్లు కూడా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్ కమాండ్ కంట్రోల్ అధికారి జి.శివప్రసాద్, ఏడీఏ డి.రమణమూర్తి, ఏవోలు సాయిసింధు, భానుప్రకాష్, సురేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మిల్లులో ఆయిల్ శ్యాంపిల్స్ సేకరిస్తున్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి పూర్ణచంద్రరావు

ఆయిల్ మిల్‌లో తనిఖీలు

● 2500 లీటర్ల కల్తీ పామాయిల్‌ను సీజ్ చేసిన అధికారులు

నందిగామ: పాత బైపాస్ రోడ్డులోని శ్రీనివాసదాల్ అండ్ గ్రౌండ్ నట్ ఆయిల్ మిల్‌లో శుక్రవారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. మిల్లులోని రికార్డులు పరిశీలన చేసి 150 డబ్బాల్లో 2500 లీటర్ల కల్తీ పామాయిల్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కంట్రోల్ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మిల్లుయజమాని నిబంధనలను పాటించడం లేదన్నారు. ఆయిల్‌ను ల్యాబ్‌కు పంపి కల్తీ నిర్ధారణ చేసిన తరువాత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో నందిగామ పౌరసరఫరాల అధికారి ధరియా, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ డీలక్స్ గ్యాస్‌స్టౌవ్ సెంటర్‌లో తనిఖీలు

పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో లక్ష్మీ డీలక్స్ గ్యాస్‌స్టౌవ్ సెంటర్‌ను శుక్రవారం రాత్రి తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు, నాలుగు కిలోల ఎనిమిది సిలిండర్‌లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న షాపు యజమానిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చెరువులో పడి రైతు మృతి



కంచికచర్ల: కంచికచర్ల మండలం గండేపల్లిలో శుక్రవారం ఒక రైతు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. గ్రామానికి చెందిన రైతు మందా భాస్కరరావు భార్య పేరుతో కొద్ది సంవత్సరాల క్రితం ప్రభుత్వం చెరువు అలుగు సమీపంలో 30 సెంట్ల భూమి ఇచ్చింది. దానిని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నీటితో నిండింది. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన ఆయన చీకటి పడినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు పొలం వద్దకు వెళ్లి గాలించగా చెరువు వద్ద భోజనం క్యారేజీ కనిపించింది. చెరువులో గాలించగా భాస్కరరావు శవమై కన్పించాడు. మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతిచెంది ఉంటాడని గ్రామస్థులు భావిస్తున్నారు. భాస్కరరావుకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సంఘటనతో గండేపల్లిలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఉచిత వైద్య శిబిరం రేపు

నందిగామరూరల్: మునగచర్ల పర్వతనేని సుభాష్ చంద్రబోస్ డ్రైవింగ్ స్కూల్ ఆవరణలో ఆదివారం ఉచిత గుండె వ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ నకరికంటి విశ్వేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య శుక్రవారం తెలిపారు. లయన్స్‌క్లబ్, వాణిజ్య మండలి, వాసవీ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో విజయవాడ ప్రవీణ్ కార్డియాలజీ వైద్యులు మద్దిరాల ప్రవీణ్‌కుమార్ పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి ఈసీజీ, ఏకో, షుగర్ పరీక్షలను ఉచితంగా చేయడంతోపాటు మందులు అందజేస్తామని వారు తెలిపారు.

ఆధ్యాత్మికం....

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



నందిగామ: శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని శుకశ్యామలాంబ, మరిడీ మహాలక్ష్మి, వాసవీ అమ్మవార్లకు శుక్రవారం ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు వాసవీ మాతకు ధాన్యలక్ష్మి అలంకారం చేశారు. భక్తులు పెద్దయెత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

దేవీ ఆలయాల్లో జగన్మాత నామస్మరణ



నందిగామరూరల్: మండలంలోని పలు దేవీ ఆలయాలు జగన్మాతనామస్మరణతో మార్మోగాయి. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా నాలుగో శుక్రవారం కావడంతో ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. గోళ్లమూడి శంభులింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రాజోలు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో పార్వతీదేవిని భ్రమరాంబదేవిగా అలంకరించి కుంకుమార్చనలు, శ్రీచక్ర నవవర్ణార్చన పూజలు నిర్వహించారు. పల్లగిరి గట్టుపై వెంచేసియున్న కనకదుర్గ, కనకమహాలక్ష్మి, జ్ఞానసరస్వతి త్రిమాతల ఆలయంలో అర్చకుడు సతీష్‌శర్మ అమ్మవార్లకు విశేష అలంకరణలు పుష్పార్చన, కుంకుమ పూజలు నిర్వహించారు. కూడలి సంగమేశ్వరస్వామి ఆలయంలో గంగా పార్వతీదేవిలకు అర్చకులు శ్రీనివాసశర్మ కుంకుమ పూజలు చేశారు.

సామూహిక లక్ష్మీ కుంకుమార్చనలు



నందిగామరూరల్ : హనుమంతుపాలెంలోని దాసాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సమరసత ఫౌండేషన్ టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వాయు నందనునికి పూజల అనంతరం సామూహిక లక్ష్మీ కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధార్మిక సలహా మండలి సభ్యులు కె.శ్రీనివాసరావు, ఎస్.హుస్సేన్‌రావులు మహిళలకు, పసుపు, కుంకుమ కంకణాలను అందజేశారు.

భక్తులతో ఆలయాలు కిటకిట



కంచికచర్లరూరల్ : శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి, శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే దర్శనానికి బారులు తీరారు. పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, జాకెట్ సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. గొట్టుముక్కలలో అంకమ్మ తల్లిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అర్చకుడు రంగనాథాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు పూజలు నిర్వహించారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ **స్క్రీన్ 1 :** నేనేరాజు నేనే మంత్రి **స్క్రీన్ 2 :** జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	17 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	17 వరకు	275238	9848824365



ఆర్అండ్‌బీ బంగ్లా రోడ్డు



పాత బస్టాండ్ వద్ద డ్రెయిన్

వర్షం.. పట్టణ రహదారులు జలమయం

నందిగామ: అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల పట్టణంలోని రహదారి బంగ్లా రోడ్డు బురదకయ్యగా మారింది. రోడ్డుపై గుంటలు పడడంతో నీరు నిలబడి పాదచారులకు ఇబ్బందిగా మారింది. రామన్నపేట బస్టాండ్ వద్ద రోడ్డుపై నీరు నిలబడ్డాయి. పాతబస్టాండ్, రథం బజార్, రైతుపేటల్లో ప్రధాన డ్రెయిన్లు పొంగి పొర్లుతున్నాయి.

ముసురుతో పెసరకు నష్టం

కంచికచర్ల: ముసురు వర్షం వల్ల పెసర పంటకు నష్టం వాటిల్లింది. గింజలు మొలకెత్తే పరిస్థితి నెలకొనటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నందిగామ డివిజన్‌లో పెసర కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎకరాకు సగటున నాలుగు క్వింటాళ్ల దిగుబడి వస్తుండడంతో ఎంతో సంతోషంగా ఉన్న రైతులను వర్షం నిలువునా కుంగదీసింది. శుక్రవారం ఉదయం నుంచి ముసురు పట్టినట్టుగా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. పెసర పంట దెబ్బతింటుంది. కోతకు వచ్చిన కాయలు తడవటం వల్ల గింజలు మొలకెత్తనున్నాయి. పండిన పంట చేతికి అందే సమయంలో వానపాలైదంటూ రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రెండు మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెపుతుండటంతో రైతులకు ఏమీ చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

ప్రవహిస్తున్న వాగులు..

కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలకు నీళ్లు చేరాయి. పలు వాగులు నిండుగా ప్రవహిస్తున్నాయి. కంచికచర్ల, పరిటాల చెరువులకు సగానికి పైగా నీళ్లు వచ్చాయి. జనజీవనం పూర్తిగా స్థంభించింది. గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురదకయ్యలుగా మారాయి.

రుణ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నేటి నుంచి

వీరులపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణ లబ్ధిదారులకు 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం నుంచి ఈనెల 23వ తేదీ వరకు బ్యాంకర్‌లతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.రామకృష్ణ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ శనివారం సప్తగిరి గ్రామీణ బ్యాంక్, 21వ తేదీ ఇండియన్, ఆంధ్రాబ్యాంక్‌లు, 23వ తేదీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేడీసీసీ బ్యాంక్, సిండికేట్ బ్యాంకుల పరిధిలో ఉన్న గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

113 మంది ఇంటర్వ్యూలకు హాజరు

కంచికచర్లరూరల్ : కంచికచర్ల మండల పరిషత్‌కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 113 మంది అభ్యర్థులు హజరయ్యారు. దరఖాస్తులను, ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, ఎంపీడీవో వై.పి.రెడ్డి, వివిధ బ్యాంకుల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కంచికచరలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు



దాములూరులో అర్జీలు తీసుకుంటున్న తహసీల్దార్ శ్రీరామకృష్ణ



గండేపల్లిలో పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రైతుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

నందిగామరూరల్:దాములూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన మీఇంటికి, మీభూమి గ్రామసభలో 18 అర్జీలను రైతులు అందజేశారు. తహసీల్దార్ శ్రీరామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొలకలూరి విజయలక్ష్మి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీనిని వినియోగించుకోవాలన్నారు. రైతుల సమస్యను త్వరితగతిన పరిష్కారం చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఆర్ఐ జె.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో..

కంచికచర్లరూరల్ : గండేపల్లిలో గ్రామసభ నిర్వహించారు. వెబ్ ల్యాండ్‌లో దొర్లిన తప్పులు సరిచేయాల్సిందిగా కోరుతూ పలువురు రైతులు ఆర్జీలు అందజేశారు. పలువురు రైతులకు కొత్తగా మంజూరైన పట్టాదారు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమార్, సర్పంచ్ కృష్ణ వెంకట నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణ శివపార్వతి పాల్గొన్నారు.

జుజ్జూరులో..

వీరులపాడు: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యమని డీసీ వైస్ చైర్మన్ కాపా రాంబాబు అన్నారు. జుజ్జూరులో శుక్రవారం గ్రామసభ జరిగింది. రాంబాబు మాట్లాడుతూ భూసమస్యలకు సంబంధించి అర్జీ అందజేయలన్నారు. తహసీల్దార్ రాజకుమారి, సర్పంచ్ బాణావత్ భిక్షాలి, గ్రేడ్ -1 పంచాయతీ అధికారి షేక్ ఇమామ్ సాహెబ్, వైస్ ఎంపీపీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని ప్రజలకు ఉపయోగపడాలి : ఏపీడీ

వీరులపాడు: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఏపీడీ మస్తాన్‌వలి అన్నారు. వీరులపాడు ఎన్ఆర్‌జీఎస్ భవన్‌లో శుక్రవారం ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ వర్మీకంపోస్టు, నీటికుంటల తోపాటు పలు పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జయపాల్, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో రమాదేవి పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

వీరులపాడు : గర్భిణులకు ప్రోత్సాహకాన్ని అందించడంతో ప్రభుత్వం కృషి చేస్తుందనిటీడీపీ నాయకుడు దొండపాటి పాపారావు అన్నారు. వి.అన్నవరంలో సీమంతాలు నిర్వహించారు. పాపారావు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు తామెప్పుడు అండగా ఉంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పర్నిచర్‌ను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మందా చిన్న పుల్లయ్య, తెలుగుయువత నాయకులు మల్లెల నరసింహారావు, గూడపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్స్‌లో చేరండి : అలీ

మచిలీపట్నం: దూర విద్య విధానంలో ఏపీ స్టేట్ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకోవాలని ఓపెన్ స్కూల్స్ కో ఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ అన్నారు. వాగ్దేవి కళాశాల దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అక్బర్ అలీ ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్రంలో ఇప్పటికి 7లక్షల మంది దూరవిద్య ద్వారా టెన్త్, ఇంటర్ చదువుకున్నారు. వీరిలో 5 లక్షలమంది విద్యావంతులయ్యారన్నారు. జిల్లాలో గత ఏడాది 3,900 మంది చదువుకున్నారు. ఈ ఏడాది 6 వేలమందిని చేర్చుకుంటామన్నారు. జిల్లా కోఆర్డినేటర్ ఎం.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ డ్రాప్ అవుట్ విద్యార్థులు టెన్త్, ఇంటర్ దూరవిద్యా కేంద్రాల ద్వారా చదువుకోవచ్చన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	39	39
వంగ	24	25
బెండ	18	18
పచ్చిమిర్చి	18	19
బజ్జీ మిర్చి	20	23
కాకర	12	13
బీర	12	12
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	18	18
క్యారెట్	47	47
దొండ	17	16
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	23	21
గోరు చిక్కుళ్లు	18	20
దోస	12	12
సొరకాయ	6	7
అరటికాయ	8	8
చామ దుంప	26	25
మునగకాయ	5	5
కంద	24	26
బీట్‌రూట్	22	22
కీరదోస	18	18
బీన్స్	58	58
కాప్సికం	47	44
చిలకడ దుంప	22	25

9,491 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

కంచికచర్ల: పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం 9,491 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. సర్వే ప్రకారం ఇంకా 204 మందికి వ్యాక్సిన్ అందించాల్సి ఉందన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి సుక్షితులైన ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు వ్యాక్సిన్ ఇచ్చినట్టు తెలిపారు. గురు, శుక్రవారాల్లో మండల పరిధిలోని దొనబండ రాతి క్వారీలకు కూడా వెళ్లి కార్మికుల పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం నేడు

నందిగామరూరల్: కంచెల రావిచెట్టు సెంటర్‌లో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు విషజ్వరాల నివారణకు ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కల్కి సేవా సమితి అధ్యక్షుడు వై.నరసింహారావు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లినా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) పలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫీ' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప
21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంకియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కువ బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేదస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. 'హెర్పిస్' అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంద్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - మెరైన్ ఇంజనీర్స్ పోస్టుల భర్తీకి ఉద్దేశించిన 'జీఎంఇ(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌'కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,150 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,738 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

బండిపాలెంలో రెవెన్యూ గ్రామసభ



భూములకు సంబంధించిన తప్పు ఒప్పులు, మార్పులు చేర్పులకు సంబంధించిన వివరాలను అందజేసి రికార్డులను సవరించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ కొండలరావు సూచించారు. శుక్రవారం బండిపాలెంలో 'మీ ఇంటికి మీ భూమి' రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. అడంగల్, పాస్‌పుస్తకాలు, మార్పులు, చేర్పుల కోసం 90 అర్జీలు అందినట్లు వీఆర్వో తెలిపారు. కార్యక్రమంలో పెంట్యాల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. - జగ్గయ్యపేటరూరల్

ముస్లింలకు రిజ్వరేషన్ కల్పించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

జగ్గయ్యపేటరూరల్: ముస్లింలకు రిజ్వరేషన్ కల్పించాలని జగ్గయ్యపేట మండల ముస్లిం నాయకులు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు చిల్లకల్లులో వినతిపత్రాన్ని అందజేశారు. ముస్లింలలో ఇంటిపేరులో షేక్, పఠాన్, సయ్యద్‌లు ఉండటంతో అలా ఇంటి పేరులేని ముస్లింలు ఇబ్బందులు పడుతున్నార్నారు. సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సయ్యద్ బాలసైదా, బుడే, సత్తార్, బుజ్జి పాల్గొన్నారు.

'చలో కృష్ణా యూనివర్సిటీ' నేడు



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

జగ్గయ్యపేట: కృష్ణా యూనివర్సిటీ నిర్వహణకు రూ.100కోట్లు కేటాయించాలని, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి, సకాలంలో ఫలితాలు విడుదల చేయాలని, విజయవాడలో యూనివర్సిటీ సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు 19న చలో కృష్ణా యూనివర్సిటీ ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నేత బి.రాము తెలిపారు. ఆందోళనలో విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు.

వస్త్ర, అన్నదానం

ప్రముఖ వస్త్రవ్యాపారి కొంకిమళ్ల నాగేశ్వరరావు సతీమణి సత్యవతి 12వ వర్థంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంద సాయి ఆలయం వద్ద పేదలకు అన్నదానం, ఇంటివద్ద పేదలకు వస్త్ర దానం నిర్వహించారు. కోటేశ్వరరావు, కాశీవిశ్వనాథం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. - జగ్గయ్యపేట



లక్ష గాజులతో రజిత శ్రీమహాలక్ష్మికి పూజలు



గాజులతో పూజలు అందుకున్న మహాలక్ష్మి

జగ్గయ్యపేట: పట్టణంలో అద్దాల బజార్‌లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి లక్ష గాజులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సౌభాగ్య ప్రదాయిని, అష్టైశ్వర్య ప్రదాయిని అయిన మహాలక్ష్మికి సువాసిని స్త్రీలు కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు స్వయంగా సమర్పించిన గాజులను తోరణాలుగా మార్చి మహిళా భక్తులు విశేషంగా అలంకరించారు. దేవస్థానం ప్రైవేట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణంలో నకాసి బజార్‌లోని కనకదుర్గ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలు నిర్వహించారు. అమ్మవారికి గాజులతో అలంకరణ చేశారు. తొలుత అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.

వైభవలక్ష్మికి సామూహిక కుంకుమపూజలు

శ్రావణమాసం సందర్భంగా స్థానిక ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవస్థానంలోని శ్రీవైభవలక్ష్మీ సహిత అష్టలక్ష్మి అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు భరద్వాజశర్మ ఆధ్వర్యంలో సువాసినిలు పూజలు నిర్వహించారు.

అన్నాభిషేకాలు, రుద్రహోమాలు

పట్టణంలో పలు శివాలయాల్లో శ్రావణ మాసశివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రభూమిలో ఉన్న కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం (మఠం)లో ప్రత్యేకంగా అన్నాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. పెద్ద శివాలయం, మార్కండేయస్వామి, నాగలింగేశ్వరస్వామి, భవాని ముక్తేశ్వరస్వామి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీ పార్వతీ సహిత ఓంకారేశ్వరస్వామి ఆలయాల్లో మాసశివరాత్రి సందర్భంగా అన్నాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు.



రుద్రహోమ పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

ఆనందసాయి ఆలయంలో...


స్థానిక శ్రీఆనందసాయి ఆలయం వద్ద శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. సువాసిని స్త్రీలు పెద్దసంఖ్యలో పాల్గొని అర్చనలు చేశారు. దేవస్థానం అర్చకులు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

లోక కల్యాణార్థం ప్రత్యేక హోమాలు

శ్రీముత్యాలమ్మ దేవస్థానంలో లోక కల్యాణార్థం శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. వర్షాలు బాగా కురవాలని వరుణహోమం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రుద్రహోమం, సకల సౌభాగ్యాలు కలిగించాలని చండీహోమం నిర్వహించారు. దేవస్థానం ప్రైవేట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అప్పన మణికుమార్, పిచ్చయ్య ఇతర కుటుంబసభ్యులు హోమంలో పాల్గొన్నారు. కమిటీ ప్రతినిధులు కొత్త రమేష్, యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్‌ల భక్తులకు ఏర్పాట్లు చేశారు.



ముత్యాలమ్మ దేవస్థానంలో చండీహోమం



విశేషాలంకరణలో ఆనందసాయి



ఆనందసాయి ఆలయంలో వరలక్ష్మి



సామూహిక కుంకుమార్చనలు

తటాకాలను తలపిస్తున్న పాఠశాలలు





వర్షపునీటితో చిల్లకల్లు జడ్పీపాఠశాల, తొర్రగుంటపాడు జిల్లా పరిషత్ పాఠశాల

జగ్గయ్యపేటరూరల్ : అల్పపీడన ద్రోణితో కురుస్తున్న వర్షాలకు వివిధ గ్రామాల్లోని పాఠశాలల ప్రాంగణాలు వర్షపునీటితో తటాకాలను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ పనుల ద్వారానైనా పాఠశాల గ్రౌండ్స్‌ను మెరక చేయాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు. మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు ప్రత్యేక గదులు లేకపోవడంతో తాటాకు పాకలలోనే కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్నారు. జోరున వర్షం కురుస్తుండటంతో ఏజెన్సీ నిర్వాహకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆయా పాఠశాలలో వంట షెడ్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



తాటాకుల పాకలో మధ్యాహ్న భోజనం తయారీ

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 18వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 18వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -ఆనందోబ్రహ్మ
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా



సమావేశంలో మాట్లాడుతున్న ముద్దరబోయిన

తీరు మారకపోతే జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

నూజివీడు: జగన్‌వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధిచెప్తారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అసహ్యించుకునేరీతిగా జగన్ మాట్లాడుతున్న తీరు ప్రతిపక్షనాయకుని హోదాకు తగదని ఈ సందర్భంగా ఆయన హితవుపలికారు. 3వ తేదీనుంచి చేపట్టనున్న ఇంటింటికి టీడీపీని పార్టీశ్రేణులు విజయవంతం చేసి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు లాయర్‌కుమార్, పొట్లూరి సత్యనారాయణ, ఆగిరిపల్లి టీడీపీ అధ్యక్షుడు కొండామంగయ్య, టి.సత్యం, ఇందుపల్లి సత్యప్రకాష్, దేవినేని ఢలరామ్, నోబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్నబీమా చెక్కును అందజేస్తున్న తహసీల్దార్ వనజాక్షి, నూతక్కివేణు

చంద్రన్నబీమా చెక్కు అందజేత

నూజివీడు రూరల్: వెంకటాయపాలెం గ్రామంలో మేనెల 21వ తేదీన రోడ్డుప్రమాదంలో చనిపోయిన నందిపాము రాజారాణికి చంద్రన్నబీమా ద్వారా రూ.5లక్షలు మంజూరుకాగా వారి కుటుంబసభ్యులైన నందిపాం ప్రసాదరావు, సురేష్, రవికుమార్, జ్యోతిలకు తహసీల్దార్ డి.వనజాక్షి, టీడీపీ నాయకుడు నూతక్కివేణులు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలోవెంకటాయపాలెం గ్రామసర్పంచ్ బాణావతుగోప్యా, కౌన్సిలర్ కందిపల్లి చెన్నారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం

నూజివీడు టౌన్: అగ్నిప్రమాద సంఘటనలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు అట్లూరిరమేష్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. 12వ వార్డుకు చెందిన పూదాటి తిరుపతమ్మ నివాసగృహం ప్రమాదవశాస్తూ దగ్ధమవ్వడంతో ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరిరమేష్ రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున ఎన్టీఆర్‌గృహకల్ప నివాస గృహాన్ని అందించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

నిరుపయోగంగా వర్మికంపోస్టు యూనిట్లు

- మూణ్నాళ్ల ముచ్చటగా మారిన ప్రతిష్ఠాత్మక పథకం
- చిత్తశుద్ధిలేని అధికార యంత్రాంగం
- లక్షల్లో ప్రజాధనం దుర్వినియోగం
- ముసునూరు మండలంలో 40యూనిట్ల నిర్మాణం
- ఎక్కడా కనిపించని సేంద్రియ ఎరువుల తయారీ
- వానపాములు వేయకుండానే బిల్లుల చెల్లింపు
- పథకం అమలుతీరుపై సర్వత్రా విమర్శలు

(ముసునూరు)

వర్మికంపోస్ట్ పథకం మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. ముసునూరు మండలంలో నిర్మించిన పలుయూనిట్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి లక్షలాదిరూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతులు సేంద్రియ ఎరువులద్వారా పంటలు పండించేందుకు తమ ఇళ్లవద్దే ఎరువులుతయారుచేసుకునే విధంగా ప్రభుత్వం వర్మికంపోస్ట్‌ల ఏర్పాటును ప్రోత్సహించింది. ముసునూరు మండలంలో 150 యూనిట్లు వర్మికంపోస్ట్, నాడెప్ ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి. అందులో 44 యూనిట్లను రైతులు నిర్మించారు. ఒక్కొక్క యూనిట్ కు రూ.20వేలు చొప్పున జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులనుంచి రైతులకు అందజేశారు. వీరిలో ఒక్కయూనిట్‌లో కూడా వానపాముల ఎరువుల తయారీ చేపట్టక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. మరికొందరు రైతులు బిల్లులు తీసుకున్నతరువాత యూనిట్లను తొలగించారు. సరైన ప్రణాళికలేకపోవడం, అధికారుల అజమాయిషీ కొరవడటం, రైతులు ఆసక్తికనబర్చకపోవడం తదితర కారణాల వల్ల ఈ పథకం అనుకున్నలక్ష్యాన్ని చేరుకోలేకపోయిందని పలువురు విమర్శిస్తున్నారు. యూనిట్లలో వానపాములు వేయకుండానే అధికారులు బిల్లులు చేయటం పలువిమర్శలకు తావిస్తోంది. చిత్తశుద్ధిలేని అధికార యంత్రాంగం కారణంగా ఎంత ఉన్నత లక్ష్యంతో పథకాలు ప్రవేశపెట్టినా ప్రజాధనం యథేచ్ఛగా లూటీ అవుతోందనే తీవ్ర విమర్శలు ఈ పథకం అమలు తీరుపై సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పథకం నిధులు దుర్వినియోగం అయిన తర్వాత ప్రతి సందర్భంలో అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో స్పందిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని, నిధులు రికవరీ చేస్తామని హెచ్చరికలు చేయడం కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే ననే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎన్‌ఆర్‌ఈజీఎస్ వ్యక్తిగత యూనిట్లు కాకుండా గ్రామాల్లో కామన్‌యూనిట్లను, పంచాయతీ ఆధ్వర్యంలో నెలకొల్పేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఒక్కొక్క పంచాయతీకి 40 యూనిట్లచొప్పున మండలంలో 16 గ్రామపంచాయతీల్లో కామన్‌యూనిట్ల నిర్మాణాలకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఘన, వ్యర్థపదార్థాల నిర్వహణకేంద్రం పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చాక, వానపాముల యూనిట్లను నెలకొల్పాల్సి ఉంటుందని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు అంటున్నారు. ఏదిఏమైనా ఈ పథకం అనుకున్నలక్ష్యాలను సాధించేవిధంగా అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.



చింతలవల్లిలో నిరుపయోగంగావున్న వర్మికంపోస్ట్ యూనిట్



ముసునూరులో బిల్లు తీసుకున్నాక తొలగించిన యూనిట్

నిధుల దుర్వినియోగంపై చర్యలు: ఏపీవో డి.సురేష్

ప్రభుత్వం అందజేసిన నిధులను దుర్వినియోగం చేసినవారిపై చర్యలు తీసుకుంటాం. పూర్తిస్థాయిలో లబ్ధిపొందిన వారి వర్మికంపోస్ట్‌కు సంబంధించిన తొట్టెలు కూల్చివేస్తే నోటీసులు జారీచేస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి కేసులుకూడా నమోదుచేయటంతో పాటు సబ్సిడీ నగదును రికవరీ చేస్తాం. అలాగే వానపాముల వరకే లబ్ధిపొందిన వారికి కూడా నోటీసులు జారీచేసి వానపాముల పెంపకానికి ఇచ్చిన రూ.2వేలు కూడా వసూలుచేస్తాం

పల్లెనిద్రలో సమస్యల వెల్లువ

నూజివీడు రూరల్: రాష్ట్రప్రభుత్వం గ్రామీణప్రాంతాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వ అధికారులచే తలపెట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజలనుంచి సమస్యలు వెల్లువలా అధికారులకు చేరాయి. గురువారం రాత్రి మండలంలోని పల్లెర్లమూడి గ్రామంలో ఎంపీడీవో పి.అనురాధ, ప్రత్యేకఅధికారి కె.వి.వి సత్యనారాయణ, తహసీల్దార్ డి.వనజాక్షిల ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీసీహాస్టల్‌ను అధికారులను సందర్శించగా వసతులు అన్ని బాగానే ఉన్నాయని, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామంటూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామంలో 500 ఎల్‌ఈడి బల్బులు ఏర్పాటుచేయాలని అధికారులను గ్రామస్థులు కోరారు. పోలవరం (పట్టిసీమ) కాలువనిర్మాణం పనుల్లో పల్లెర్లమూడి గ్రామంలోని ఆర్‌అండ్‌బీ రహదారితో పాటు మరో రెండు అంతర్గత రహదారులు దెబ్బతినడంతో వాటిని మరమ్మతులు చేయించాలని, జడ్పీ హైస్కూల్లో నాలుగుఅదనపు తరగతి గదులనిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో పోలవరం కాలువనిర్మాణం వల్ల సప్లైచానళ్ళు, వాగులు దెబ్బతిని చెరువుల్లోకి నీరు చేరకపోవడంతో సాగుకష్టంగా మారిందని రైతులకు డ్రిప్‌ఇరిగేషన్‌స్కీమ్ కల్పించాలని రైతులు కోరారు. పోలవరం కాలువకు ఎమ్ఎన్‌పాలెం గ్రామంవద్ద ఓటీలు నిర్మించి రైతులను ఆదుకోవాలన్నారు.

చిత్తపూరులో

చాట్రాయి: మండలంలోని చిత్తపూరు గ్రామంలో గురువారం రాత్రి పట్టుపరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శరత్‌బాబు, సిబ్బందితో కలిసి పల్లెనిద్ర చేశారు. గ్రామంలో పర్యటించి ప్రజలను కలుసుకుని సమస్యలు అడిగితెలుసుకున్నారు. శరత్‌బాబు మాట్లాడుతూ గ్రామసమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. ఆయన వెంట ఏవో ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో, అధికారులు

అడవినెక్కలంలో

ఆగిరిపల్లి: అడవినెక్కలం గ్రామంలో గురువారం రాత్రి మండలప్రత్యేకఅధికారి కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి ఆయన గ్రామంలో బసచేసి అభివృద్ధి పథకాల అమలుతీరును సమీక్షించి గ్రామసమస్యల పై గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గ్రామానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలని, ఆరోగ్య ఉపకేంద్రాన్ని పునర్‌నిర్మించాలని కోరారు. గ్రామస్థులు ప్రభుత్వధరకు భూమి ఇచ్చేందుకు ముందుకువస్తే వెంటనే శ్మశాన వాటికకు స్థలంకేటాయించేందుకు చర్యలు చేపడతా మన్నారు.ఆరోగ్యఉప కేంద్రం పునర్‌నిర్మాణానికి నిధులకోసం జిల్లాకలక్టర్‌కు వెంటనే ప్రతిపాదనలు పంపుతామన్నారు. తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం, ఈవోపిఆర్డి జి.వెంకటరత్నం, ఉపాధిహామీ ఏపివో రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఆటో డ్రైవర్ల లైసెన్సుల మేళా 23న

ఎం.వి.ఐ నాగేశ్వరరావు

(నూజివీడు టౌన్)



ప్రశ్న: ఆటోడ్రైవర్లకు డ్రైవింగ్‌లైసెన్స్ ఇచ్చేందుకు ప్రత్యేకమేళా నిర్వహిస్తున్నట్లు ఉన్నారు?

జ: ఈనెల 23వ తేదీ ఆటోడ్రైవర్లకు బ్యాచ్, ఎల్‌ఎల్‌ఆర్ ను అందించేందుకు మేళా నిర్వహిస్తున్నాం. ఇందుకు సంబంధించి 8వ తరగతి పాసైన సర్టిఫికెట్‌తో నూజివీడు ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

ప్రశ్న: ప్రాంతీయరవాణా కార్యాలయం సొంత భవనంలోకి ఎప్పుడు మారుస్తున్నారు?

జ: నూజివీడు అడవిఆంజనేయస్వామి దేవాలయం వెనుక సొంతభవనం ఏర్పాటవుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెలాఖరుకు సొంతభవనంలోకి కార్యాలయాన్ని మారుస్తాం.

ప్రశ్న: ఇటీవల ఫ్యాన్సీ నంబర్లు వేలం నిర్వహించారు? రవాణాశాఖకు ఎంత ఆదాయం వచ్చింది?

జ: ఫ్యాన్సీనంబర్లపై వాహనదారులు అంతగా ఆసక్తి కనబర్చలేదు.

ఒకటి, రెండునంబర్లకు మాత్రం రూ.60వేలు, రూ.40వేలు వరకు ఆదాయం లభించింది.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 19	పచ్చిమిర్చి - రూ.21	కంద - రూ.28
బెండ - రూ.17	బంగాళదుంప - రూ.17	క్యారెట్ - రూ.28
బీర - రూ.13	చామదుంప - రూ.29	దొండ - రూ.17
కాకర - రూ.13	ఉల్లిపాయలు - రూ.24	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.40	దోస - రూ.15	చిక్కుడు - రూ.24
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

అందుబాటులో ఉల్లిపాయలు

నూజివీడు టౌన్: నూజివీడు రైతుబజారులో ఉల్లిపాయలను అందుబాటులో ఉంచినట్లు ఎస్టేట్ ఆఫీసర్ కె.పుష్పవల్లి తెలిపారు. కిలో రూ.24లకు రైతుబజార్లో ఉల్లిపాయలు విక్రయిస్తున్నట్లు చెప్పారు.

చెరువులా గుడిపాడు పాఠశాల!



వర్షపునీటిలో పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు

- వర్షపు నీటితో విద్యార్థుల అవస్థలు ● ప్రతి ఏడాది ఇదే దృశ్యం
- స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు

ముసునూరు: మండలంలోని గుడిపాడు జిల్లాపరిషత్‌వున్నత పాఠశాల ప్రాంగణం వర్షపునీటితో చెరువును తలపిస్తోంది. దీంతో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం, శుక్రవారం కురిసినవర్షాలకు పాఠశాల ప్రాంగణంలో వర్షపునీరు చేరింది. దీంతో మోకాలులోతులోవున్న నీటిగుండా విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ పాఠశాలకు వెళుతున్నారు. పాఠశాలప్రాంగణంలో నీరు-చెట్టు పథకం క్రింద మెరకను కొంతవరకు మాత్రమే చేశారు. అయితే పాఠశాలకు వెళ్ళేదారిలో మాత్రం గ్రావెల్‌ను పోయకపోవడంతో ఆప్రదేశమంతా పల్లంఅవ్వడంతో నీరు చెరువును తలపించేవిధంగా ప్రతివర్షాకాలంలో నిలుస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ సమస్య పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థులు ప్రతివర్షాకాలంలో ఇలాంటి పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికైనా పాఠశాల ప్రాంగణంలో వర్షపునీరు నిల్వఉండకుండా గ్రావెల్‌తో అభివృద్ధిచేసి విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యుత్ శాఖ తీరుపై మంత్రికి ఫిర్యాదు



మంత్రి కళావెంకట్రావుకు వినతిపత్రం అందజేస్తున్న జంగంగూడెం రైతులు

నూజివీడు రూరల్: ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా విద్యుత్‌టవర్ల నిర్మాణానికి రైతుల భూముల్లోకి ప్రవేశించటం రైతులప్రయోజనాలను దెబ్బతీయటమేనని విద్యుత్‌టవర్లు, కారిడార్ బాధితుల సంఘం నాయకులు పొట్లూరిరవి, వేమూరి కృష్ణారావు తదితరులు టీడీపీ నాయకులు అట్లూరి రమేష్‌తో కలిసి విద్యుత్‌శాఖామంత్రి తుమ్మిడి కళావెంకట్రావుకు ఫిర్యాదు చేశారు. విజయవాడలో కళావెంకట్రావు, జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులను కలిసిన వీరు ట్రాన్స్‌కోఅధికారుల దౌర్జన్యపూరిత చర్యలను మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఇటీవల జంగంగూడెం గ్రామంలో విద్యుత్‌టవర్లు నిర్మించటానికి పోలీస్‌శాఖ అధికారులతో రైతులను భయభ్రాంతులను చేస్తూ ట్రాన్స్‌కోసిబ్బంది చర్యలు చేపట్టారని మంత్రికి వివరించారు. నష్టపరిహారం చెల్లించిన తరువాతే రైతుభూముల్లోకి ట్రాన్స్‌కో అధికారులు అడుగుపెట్టేలా చూస్తానని మంత్రి, రైతులకు హామీ ఇచ్చారు.

బెల్టుషాపుల నిర్మూలనకు సహకరించండి

నూజివీడు రూరల్: గ్రామాల్లోబెల్టుషాపుల ద్వారా అక్రమమద్యం విక్రయాలు చేసేవారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు లక్షరూపాయల వరకు జరిమానా విధిస్తామని ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ స్పష్టం చేశారు. వెంకటాయపాలెం గ్రామంలో గ్రామస్థాయి కమిటీతో సమావేశాన్ని ఆయన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్టుషాపుల నిర్మూలనకు కమిటీసభ్యులు సహకరించాలన్నారు. తహసీల్దార్ డి.వనజాక్షి, సర్పంచ్ గోప్యా, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళాచట్టాలపై అవగాహన

నూజివీడు రూరల్: గ్రామీణప్రాంతాల్లో మహిళలు చట్టాల పై అవగాహన కలిగిఉండటంతో పాటు హక్కుల పై విషయపరిజ్ఞానాన్ని కలిగిఉండాలని, నూజివీడు జూనియర్‌సివిల్‌జడ్జి సత్యాకాంత్‌కుమార్ అన్నారు. శుక్రవారం పాతరావిచర్ల గ్రామంలో మహిళాచట్టాలు, ప్రామిసరీనోట్లు, ఖాళీపేపర్లపై సంతకాలు వల్లజరిగే అనర్థాల పై ఆయన గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బి.రామకృష్ణ, గ్రామసర్పంచ్ తులిమెల్లి సంజీవరావు, రూరల్ పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హీల్‌ప్యారడైజ్‌ను సందర్శించిన ఆర్డీవో



ఆగిరిపల్లి: తోటపల్లి గ్రామంలోని హీల్‌ప్యారడైజ్ అనాథపిల్లల పాఠశాలను శుక్రవారం నూజివీడు ఆర్డీవో సి.హెచ్.రంగయ్య పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఆయన విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాలలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో కె.అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చలో కృష్ణాయూనివర్సిటీ పోస్టర్ ఆవిష్కరణ



విస్సన్నపేట: కృష్ణాయూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 19వ తేదీన చలో కృష్ణాయూనివర్సిటీ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, విస్సన్నపేట మండలశాఖ కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సుందరయ్యభవన్‌లో శుక్రవారం చలో కృష్ణాయూనివర్సిటీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు శివాజీ, ఉపాధ్యక్షుడు వర్ధన్, సహాయ కార్యదర్శి సొసంగోపి, మండలనాయకులు జమలయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలి

చాట్రాయి: దళితులపై అనుచితవ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పశ్చిమకృష్ణ ఏరియా కార్యదర్శి దుర్గంపుల్లారావు డిమాండ్ చేశారు. శుక్రవారం చాట్రాయిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు ఆయనలోని అహంకారాన్ని పెత్తందారీ తనానికి నిదర్శనమన్నారు. స్వాతంత్య్రంవచ్చి 70ఏళ్ళుఅవుతున్నా దళితవాడలు మౌలికవసతులకు దూరంగా అపరిశుభ్రంగా ఉండటానికి కారణం పాలకులవక్రబుద్ధి కాదా అని ప్రశ్నించారు. ఎస్సీఎస్టీలుగా పుట్టాలని ఎవరుకోరుకుంటారు అంటూ దళితులను అవమానపరిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించటం ఆపార్టీవైఖరికి అద్దంపడుతున్నదన్నారు.

చిన్నంపేటలో పిచ్చికుక్క స్వైరవిహారం

ఏడుగురికి గాయాలు

చాట్రాయి: మండలంలోని చిన్నంపేట గ్రామంలో శుక్రవారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఏడుగుర్ని గాయపరిచింది. యలమంచి కృష్ణయ్య అనే వృద్ధుడిపై పిచ్చికుక్కదాడిచేసి కాలు, చెయ్యి కండలుపీకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇంకా పిచ్చికుక్కదాడిలో చింతకాయల కనకమ్మ, బర్రెరాముడు, తీర్థాల శ్రీకాంత్, ఎడుళ్ళ గోపి, పరసా పెదబాబు గాయపడ్డారు. అనంతరం పిచ్చికుక్కను వెంటాడి గ్రామస్థులు చంపి వేశారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రులకు తరలించారు.

రావిచర్లలో మీఇంటికి మీభూమి

నూజివీడు రూరల్: వెంకటాయపాలెం, రావిచర్ల గ్రామాల్లో శుక్రవారం మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటాయపాలెంలో 12అర్జీలు, , రావిచర్లలో 35 అర్జీలు అందినట్లు తహసీల్దార్ డి.వనజాక్షి తెలిపారు.

బూరగ్గూడెంలో

చాట్రాయి: బూరగ్గూడెంలోశుక్రవారం మీఇంటికి మీభూమి గ్రామసభలో 40మంది రైతులు తమభూముల రికార్డుల్లోని తప్పులను సరిచేయాలని తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగంకు దరఖాస్తులు అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డిరాఘవరెడ్డి, మందపాటి బసవారెడ్డి, పాల్గొన్నారు.

చెక్కపల్లిలో

ముసునూరు: చెక్కపల్లిలో శుక్రవారం నిర్వహించిన మీఇంటికి మీభూమి గ్రామసభలోపట్టాదార్‌పాస్ పుస్తకాలకు నాలుగుఅర్జీలు, అడంగల్ సవరణకు 71 అర్జీలు, ఆధార్ అనుసంధానానికి నాలుగుఅర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.బీసీతారామ్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ జోలాలక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

నరసింగపాలెంలో

ఆగిరిపల్లి: నరసింగపాలెం గ్రామంలో ప్రజాసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మీఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించి, రైతులనుండి అర్జీలుస్వీకరించారు. వివిధ సమస్యలపై రైతులు అర్జీలు సమర్పించారు. ఈ గ్రామసభలో నూజివీడు ఎక్సైజ్ ఎస్సై బెల్టుషాపుల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో జోగిరాంబాబు, ఆర్ఐ పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు ఘన సన్మానం

ముసునూరు: ఉత్తమసేవ పతకాన్నిఅందుకున్న తహసీల్దార్ కె.బీసీతారామ్‌ను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందసంస్థల అధినేతలు, మండల రేషన్‌డీలర్లు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు దేవినేనిఢలరామ్, కొల్లిగంగారామ్, బొల్లినేనిబుజ్జి, సొసైటీ అధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు, సర్పంచ్ నందిగం శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు గుడివాడ వెంకటేశ్వరరావుతో పాటు మండలస్పెషల్‌ఆఫీసర్ వి.ఎస్ సత్యనారాయణ, ఎంపీడీవో కె.పార్థసారధి, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, తదితరులు దుశ్శాలువాలతో, పూలదండలతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

మందకొడిగా ఉపాధిహామీ పనులు

విస్సన్నపేట: విస్సన్నపేట మండలపరిషత్ సర్వసభ్యసమావేశం శుక్రవారం ఎంపీపీ బుక్యారాణి అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో రాణి,వైస్‌ఎంపీపీ ఓలేటిదుర్గారావు, ఎంఈవో వెంకటరత్నం, సర్పంచ్‌లు, హాజరు అయ్యారు. ఉపాధిహామీ పనులు మందకొడిగా నడుస్తున్నాయని పలువురు సభ్యులుప్రస్తావించగా నాట్లు, పత్తి పనులకు కూలీల కొరత ఉందని , వచ్చేవారం నుంచి ఉపాధిహామీ పనులు పెద్దఎత్తున జరిగేలాగా చర్యలు తీసుకుంటామని ఏపీవో ప్రమీళ తెలిపారు. ఏవో చాముండేశ్వరి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీళ, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ విద్యుత్‌శాఖ ఏఈ అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

పదోతరగతిలో 10పాయింట్లకు 10పాయింట్లు సాధించిన ఆరుగురువిద్యార్థులకు మండలపరిషత్ కార్యాలయంలో ఎంఈవో వెంకటరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లుట్యాబ్‌లు అందజేశారు.

అంగన్‌వాడీకేంద్రం తనిఖీ

ముసునూరు:ముసునూరు బీసీకాలనీలోవున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారంఈవోపీఆర్డీ పి.శంకర్‌రావుతో కలిసిఎంపీడీవో కె.పార్థసారధి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూరలు, పాలు, గుడ్లు తదితర వస్తువులు బాగానే ఉంటున్నాయని, బియ్యం నాసిరకంగా ఉండటం వల్ల ఆహారం బాగోవడం లేదని బాలింతలు వివరించారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

జనరల్ స్టడీస్ - బయాలజీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రోస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు

ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణా - ఆనందోబ్రహ్మ
వెంకట్రామా - జయ జానకి నాయక

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

- ఎప్పుడు కూలుతుందో తెలియక భీతిల్లుతున్న ప్రజలు
- మేజర్ పంచాయతీ కంభంపాడులో దుస్థితి
- మరో ట్యాంక్ అవసరమున్నా చర్యలు పూజ్యం
- ప్రజల విజ్ఞప్తులు బుట్టదాఖలు
- సమస్య తీవ్రతను గుర్తించని అధికారులు



శిథిలావస్థలో ఉన్న కంభంపాడు వాటర్‌ట్యాంక్

(ఎ.కొండూరు)

ప్రజల తాగునీటి అవసరాలకోసం నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా ట్యాంక్ కాలక్రమేణా శిథిలావస్థకుచేరి ఎప్పుడు కూలుతుందో తెలియక సమీప నివాసితులు భయాందోళనలు చెందుతున్నారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ అయిన కంభంపాడు గ్రామంలో గత 30 సంవత్సరాలక్రితం నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు శిథిలావస్థకు చేరింది. అప్పట్లో 40వేల లీటర్ల సామర్థ్యంగల ఈ ట్యాంకును నిర్మించారు. 30 సంవత్సరాలక్రితం ప్రారంభించిన ఈ ట్యాంకు అప్పట్లో గ్రామస్తుల తాగునీటి అవసరాలను తీర్చేది. కానీ నేడు శిథిలావస్థకుచేరి కూలడానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ తాగునీటిలో క్లోరినేషన్ చేయడానికికూడా సిబ్బంది పైకి ఎక్కాలంటే భయపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఉన్న ఈ ట్యాంకు ఎప్పుడు కూలుతుందో తెలియక స్థానికులు భయాందోళనలకు గురవు తున్నారు. ఈ విషయమై 5వేల జనాభా కలిగిన ఈ గ్రామానికి మరో ట్యాంకు నిర్మాణం అవసరమని అనేకసార్లు గ్రామస్థులు పిర్యాదు చేసినా ఆచరణ సాధ్యం కాలేదు. ఈ విషయమై కంభంపాడు సర్పంచి కోట పుల్లారావును ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా మరో ట్యాంకు నిర్మాణం కోసం తాను అనేకసార్లు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించామని, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖద్వారాకూడా అంచనాలు వేయించామని, ప్రభుత్వం నిధులు మంజూరుచేస్తే కొత్తది నిర్మిస్తామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్వామిదాసు

గ్రూపు రాజకీయాలు చేస్తే పార్టీ సహించదు

ఎ.కొండూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం అభివృద్ధిని కాంక్షిస్తూ పనిచేస్తుంటే కొందరు పార్టీలోనే గ్రూపు రాజకీయాలు చేస్తూ అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిపై పార్టీ కఠిన చర్యలు తీసుంటామని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. శుక్రవారం జరిగిన ఎ.కొండూరు మండల పార్టీ సర్వ సభ్య సమావేశంలో స్వామిదాసు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికోసం నిధులు ఖర్చుచేస్తుంటే సహకరించాల్సిన పార్టీ నాయకులు కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారన్నారు. వీరితీరు మారకపోతే పార్టీ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఇంటింటా తెలుగుదేశం పార్టీని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి, ఎంపీపీ వాసం మునియ్య, గడ్డి కృష్ణారెడ్డి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 9గంటల విద్యుత్ అందించాలి



కోకిలంపాడులో పల్లెనిద్ర గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

తిరువూరు: వ్యవసాయానికి నిరంతరాయంగా 9గంటలు విద్యుత్ అందించాలని రైతులు కోరారు. గురువారం రాత్రి మండలంలోని కోకిలంపాడులో అధికారులు పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా మండలం ప్రత్యేకాధికారి ప్రసాదు, తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదులు గ్రామంతో పాటు శివారు ప్రాంతాలు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంజీవపురంలో మండల పరిషత్ పాఠశాల స్థలం ఆక్రమణలకు గురైందని, స్థలం సర్వేచేయించి చుటూ ఫెన్సింగ్ వేయించాలని కోరారు. గ్రామంలో ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా కచ్చా డ్రెయిన్ తీయించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తకోకిలంపాడులో నివేశన స్థలాలు పంపిణీ చెయ్యాలని కోరారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతనంగా వాటర్‌ట్యాంక్ నిర్మించాలని కొందరు సూచించారు. రాత్రి ఆగ్రామంలో బసచేసిన అధికారులు శుక్రవారం ఉదయం కూడా గ్రామంలో పర్యటించి పారిశుధ్యం పనుల్ని పర్యవేక్షించారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు గంగాధర్‌కుమార్, ఏపీవో మాధవరెడ్డి, ఈసీ ప్రవీణ్‌రాజా, పాఠశాల హెచ్.ఎం. రామజోగేశ్వరశర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కూపన్లు మంజూరు చేయం



ఇసుకపై తహసీల్దార్‌తో చర్చిస్తున్న ఎంపీపీ

గంపలగూడెం: ఇసుక కూపన్ల మంజూ రు తమ పరిధిలో లేదని, తమ కార్యా లయం నుంచి కూపన్లు మంజూరు చేయమని తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి అన్నారు. శుక్ర వారం ఇసుక రవాణాపై మండలస్థాయి అధి కారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇసుక రవాణాపై ఆర్డీఓతో వివరణ తీసుకు న్నామని, ఎట్టిపరిస్థితుల్లో రెవెన్యూ కా ర్యాల యం నుంచి ఇసుక కూపన్లు ఇవ్వడానికి వీలులేదని తహసీల్దార్ అన్నారు. కట్టలేరు నుంచి అక్రమ ఇసుక తెలంగాణ రాష్ట్రానికి రవాణా అవుతుందని, పోలీసులు వాటిపై దాడులు చేసి కేసులు నమోదుచేసినా ఎటువంటి అభ్యంతరం లేదని, ముఖ్యమంత్రి కూడా ఇవే ఆదేశాలు జారీ చేశారని, దీనికి భిన్నంగా మండలంలో తిరుగుతున్న ఇసుక ట్రాక్టర్లపై పోలీసులు కేసులు నమోదుచేస్తున్నారని ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇసుక వినియోగదారులకు రెవెన్యూ అధికారులు ఇసుక కూపన్లు ఇస్తే తాము అభ్యంతరం పెట్టబోమని, హౌసింగ్ ఏఈ, డీఈలు ఇసుక కూపన్లు ఇస్తే వాటిని పరిగణలోకి తీసుకోబోమనిఎస్సై శివరామకృష్ణ తెలిపారు. పక్కాగృహాల లబ్ధిదారులకు మాత్రమే ఇసుక కూపన్లు ఇచ్చామని వాటిని అడ్డంపెట్టుకుని ఇసుకను తరలిస్తే బాధ్యులం కామని హౌసింగ్ ఏఈ కృష్ణారావు అధి కారులకు వివరిం చా రు.ఎంపీడీఓ కుర్రా ప్రభాకరరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షపాతం

తిరువూరు: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం నుంచి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. పట్టణంలోని పలు పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చెరువులు, వాగుల్లో వరదనీరు చేరింది. సాగుభూముల్లో వర్షపునీరు చేరుకుంది.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 23,24తేదీల్లో

తిరువూరు: స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో పట్టణ పరిధిలోని వివిధ బ్యాంక్‌ల మేనేజర్లు, స్క్రీనింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో వివిధ కార్పొరేషన్ల రుణాల మంజూరుకు ఈనెల 23,24 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ జి.రఘుకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ కార్పొరేషన్లు, 24న బీసీ. కాపు కార్పొరేషన్ల ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో ఉద యం గం10లకు జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు హాజరు కాలవల్సిందిగా కమిషనర్ కోరారు.

కొనసాగుతున్న డాక్‌సేవక్ ఆందోళన

తిరువూరు: తమ డిమాండ్ల సాధనకు స్థానిక పోస్టాఫీసు పరిధిలోని డాక్‌సేవక్‌లు తలపెట్టిన ఆందోళన మూ డోరోజు అయిన శుక్రవారం కూడా కొనసాగింది. తమ డి మాండ్లు పరిష్కరించేవరకు ఆందోళన విరమించమని డాక్‌సేవక్ యూనియన్ నాయకులు లక్ష్మణరావు అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తిరువూరు: కాకార్ల శివారు రామన్నపాలెంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన బి.ఆనందరావు కుటుంబానికి చంద్రన్నబీమా నగదు రూ.5వేలు శుక్రవారం కుటుంబసభ్యులకు అందించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇంటి స్లాబుపై పట్టాలు వేసేందుకు ఎక్కిన ఆనందరావు ఇంటిమీదుగా వెళుతున్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలి విద్యుదాఘాతానికి గురై గురువారం రాత్రి మృతి చెందాడు, మృతుని తల్లికి నగదును ఎమ్డివో వి.వి.ప్రసాదు, ఏపీవో మాధవరెడ్డిలు అందించారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతం



గంపలగూడెం: నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలోని యాగశాలలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ఆలయ పూజారి తిరునగరి గోపాలచార్యులు ఆధ్వర్యంలో 50 మంది మహిళా భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.



రైతులకు ఈపాస్‌పుస్తకం అందిస్తున్న ఎంపీపీ,తహసీల్దార్

రైతుల సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

తిరువూరు: రైతుల సాగుభూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్ సమస్యల పరిష్కారంకోసం మీఇంటికి మీభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, రైతులు ఈ సభల్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ముష్టికుంట్ల గ్రామంలో రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు రైతులకు ఈపాస్‌పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ దొబ్బల వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాజవరంలో



గంపలగూడెం: రాజవ రం పంచాయతీ కార్యాలయం లో శుక్ర వారం మీ ఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు అధికారులకు 22 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మీ, డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎ.కొండూరులో: రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత దగ్గర చేసేందుకే మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. ఎ.కొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు రెవెన్యూ సేవలు మరింత దగ్గర చేసేందుకే ఈ గ్రామసభలు జరుగుతున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలమూరి నాగపద్మ, ఎంపీటీసీ సభ్యురాలుశ్రీలక్ష్మి పాల్గొన్నారు.